ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 15.05.2026 | సంపుటి : 12 సంచిక : 295 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



ఇకపై ఇంటర్ ఫస్టియర్‌లోనూ

## ప్రాక్టికల్స్

తెలంగాణ ప్రభుత్వం కీలక మార్పులు

**హైదరాబాద్(జనంసాక్షి):** ఇంటర్మీడియట్ విద్యలో తెలంగాణ ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇకపై ఫస్టియర్‌లోనూ ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీకి ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ప్రాక్టికల్స్‌కు ఫస్టియర్‌లో 15 మార్కులు, సెకండియర్‌లో 15 మార్కులు కేటాయించనున్నారు. మ్యాథ్స్‌లోనూ యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను ఇంటర్ బోర్డు ప్రవేశపెట్టింది. మ్యాథ్స్‌లో 75కు బదులు 60 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు ఒక్కో ఏడాదికి 15 మార్కులు కేటాయించనున్నారు. హ్యూమానిటీస్‌లో యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌కు 20 మార్కులు కేటాయిస్తారు. ఫైనల్ పరీక్షలు 100 మార్కులకు బదులు 80 మార్కులకే నిర్వహించనున్నారు. భాషా విభాగాల్లోనూ 100 మార్కులకు బదులు 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు, 20 మార్కులు ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు కేటాయించనున్నట్లు బోర్డు వర్గాలు తెలిపాయి.

చెక్కెర ఎగుమతులపై

## కేంద్రం నిషేధం



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పంచదార ఎగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎగుమతులను తక్షణం నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దేశీయంగా చక్కెర ధరలు పెరగకుండా, సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కేంద్రం ఈ నిర్ణయం మిగతా 9లో..

# తెలంగాణలోనూ ఎస్ఐఆర్




### జూన్ నుంచి రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ



### 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మూడో దశ ప్రక్రియ ప్రారంభం

కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన

- వచ్చేనెల 15 నుంచి 24 వరకు సిబ్బందికి శిక్షణ..
- జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటి సర్వే
- జులై 31న ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటన
- సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రకటన

న్యూఢిల్లీ(జనంసాక్షి): మూడో దశ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసింది. ఏపీ, తెలంగాణతో పాటు 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ ప్రక్రియ నిర్వహించనుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, ఝార్ఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, ఒడిశా, పంజాబ్, సిక్కిం, ఉత్తరాఖండ్, త్రిపుర ఉన్నాయి. ఈ దశలో 3.94 లక్షల మందికిపైగా బూత్ స్థాయి అధికారులు.. 36.73 కోట్ల మంది ఓటర్ల వద్దకు వెళ్లనున్నారు. డిసెంబర్ 23న త్రిపురతో మూడో దశ ఎస్ఐఆర్ ప్రక్రియ ముగియనుంది. ఎస్ఐఆర్‌కు సహకరించాలని అన్ని రాజకీయ పార్టీలకు ఈసీ విజ్ఞప్తి చేసింది. ఏపీలో జూన్ 5 నుంచి 14 వరకు ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. అదే నెల 15 నుంచి జులై 14 వరకు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించనున్నారు. అనంతరం జులై 21న ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటిస్తారు. జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రకటిస్తారు. తెలంగాణలో జూన్ 15 నుంచి 24 వరకు సిబ్బందికి మిగతా 2లో..

నీట్ నిర్వహణలో మోదీ సర్కారు

# విఫలం

### ఎన్డీయే హయాంలోనే 93 పేపర్లు లీక్
### ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు
### కేంద్రం తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం



**హైదరాబాద్(జనంసాక్షి):** నీట్–యూజీ 2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష రద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గత పదేండ్లుగా ప్రధాని మోడీ హయాంలో 93 పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్రగ్భ్రాంతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర మిగతా 2లో..



## నల్లకోటుతో కోర్టుకు మమత

ఎన్నికల అనంతరం హింసపై విచారణ స్వయంగా వాదనలు వినిపించనున్న మాజీ ముఖ్యమంత్రి

**కోల్‌కతా(జనంసాక్షి):** పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నల్ల కోటు ధరించి.. కలకత్తా హైకోర్టుకు వచ్చారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో చోటు చేసుకున్న హింసాత్మక ఘర్షణలకు సంబంధించిన కేసుపై ఆమె స్వయంగా వాదనలు వినిపించనున్నారు. తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత, న్యాయవాది అయిన కల్యాణ్ బందోపాధ్యాయ్ మిగతా 2లో..

కేరళ ముఖ్యమంత్రిగా

# వీడీ సతీశన్

### ఉత్కంఠకు తెరదించిన కాంగ్రెస్ అధిష్టానం
### పదిరోజుల కసరత్తు అనంతరం ప్రకటన

**తిరువనంతపురం(జనంసాక్షి):** కేరళ సీఎం పోస్టుపై ఉత్కంఠ వీడింది. ఆ రాష్ట్రానికి తదుపరి సీఎంగా వీడీ సతీశన్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ పదవి కోసం కె.సి.వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల నుంచి గట్టి పోటీ ఎదురైంది. చివరకు సతీశన్‌నే ముఖ్యమంత్రి పదవి వరించింది. గత నెలలో జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం సాధించింది. మొత్తం 140 స్థానాల్లో మిగతా 2లో..




విలువలతో కూడిన రాజకీయ నేతకు

## సముచిత గుర్తింపు


కేరళ సీఎం అభ్యర్థి సతీషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు

నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం తదితర రంగాల్లో ఆ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడి

2లో..

యూపీలో గాలివాన

# కల్లోలం



### తీవ్ర గాలి దుమారం, భారీ వర్షం సృష్టించిన పెనుబీభత్సం
### ఒక్కరోజే 89 మంది మృతి

భారీ సంఖ్యలో మూగజీవాలు మృత్యువాత

పదుల సంఖ్యలో ఇళ్లు ధ్వంసం

**లక్నో(జనంసాక్షి):** మండువేసవిలో ఉత్తర్‌ప్రదేశ్ అకాల వర్షాలతో అతలాకుతలమైంది. తీవ్ర గాలి దుమారం, భారీ వర్షం సృష్టించిన పెనుబీభత్సం కారణంగా రాష్ట్రంలో నిన్న ఒక్కరోజే 89 మంది ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. క్యుములోనింబస్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వడగళ్ల వాన కురిసింది. "గాలి దుమారం, వడగళ్ల వాన, పిడుగుల కారణంగా మే 13న పలు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. దీంతో వేర్వేరు వర్ష సంబంధిత ఘటనల్లో 89 మంది మృతి చెందారు. మరో 53 మంది గాయపడ్డారు. 114 జంతువులు మరణించాయి. 87 ఇళ్లు ధ్వంసమయ్యాయి" అని యూపీ రిలీఫ్ కమిషనర్ కార్యాలయం వెల్లడించింది. ఈ



అకాల వర్షాల వల్ల జరిగిన ఆస్తి, ప్రాణ నష్టంపై రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆరాతీసినట్లు తెలిపింది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సీఎం సమీక్షిస్తున్నారని, వర్ష ప్రభావిత జిల్లాల్లో ముమ్మర సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించినట్లు పేర్కొంది. ప్రయాగ్‌రాజ్, భదోహి, సోన్‌భద్ర, ఫతేపూర్ తదితర జిల్లాల్లో బుధవారం గాలివాన బీభత్సం కొనసాగింది. మిగతా 2లో..

# ప్రతీ గింజా కొంటాం

### రైతులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా

ప్రాజెక్టులను కట్టి రైతుల సంక్షేమానికి శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ ప్రభుత్వం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**కనగల్లు, మార్చి 14 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో నేశ్రీశైలం, శ్రీరామ్ సాగర్, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను కట్టి రైతుల సంక్షేమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర మంత్రులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. గురువారం మండలంలో చెట్ల చెన్నారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌లు క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడి కొనుగోలు పరిస్థితులపై రైతులతో రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. రైతులు కొనుగోలుపై వారు పడుతున్న కష్టాలను ఆవేదనతో మంత్రులకు చెప్పుకున్నారు. రైతుల కష్టాలు విన్న మంత్రులు కేంద్రాలకు వచ్చిన ధాన్యం ఎంత, ఇప్పటివరకు మిల్లులకు పంపిన ధాన్యం ఎంత, ఎంత మంది రైతుల ఖాతాలలో ఎన్ని డబ్బులు జమ అయినాయి, డబ్బులు జమ అయ్యే సమయంలో సాంకేతిక సమస్యలు ఏమైనా తలెత్తినాయా అని అధికారులను ప్రశ్నిస్తూ సమాధానాన్ని రాబట్టారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతు పండించిన వరి పంట చివరికి గింజ వరకు కొనుగోలు చేసి సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్ణయాల మేరకు పది రోజులలో పూర్తిచేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం కేంద్రాలలో రోజుల తరబడి నిల్వ ఉండకుండా లారీలను ఎక్కువ సంఖ్యలు పెంచి మిల్లులకు ఎగుమతి అయ్యే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రమ్ ఏర్పడితే కరెంటు సమస్య తీవ్రమై తీగల మీదనే బట్టలు ఆరేసుకోవాలని ఎగతాళి చేసిన వాళ్లు 24 గంటల విద్యుత్ సరఫరాతో పాటు, పారుతున్న సాగునీరుతో పంటల ఉత్పత్తి పెరగడమే కాకుండా అందులో వరి పంట అద్భుతంగా పండి దేశంలో నే తెలంగాణ మిగతా 2లో..




## రెండు నెలల క్రితమే బీహార్ గ్యాంగ్ రెక్కీ

కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ నగల దోపిడీ కేసును చేధించిన పోలీసులు

- నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టిన సీపీ గౌస్ ఆలం
- అంతర్రాష్ట్ర ముఠా సభ్యులు ముగ్గురు అరెస్టు.. 10 మంది పరారీలో..
- సూత్రధారి బీహార్ జైలులో ఉన్న 'గోల్డెన్ థీఫ్' సుభోద్ సింగ్

**కరీంనగర్ బ్యూరో, మే 14 (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కరీంనగర్ "పీఎంజే జ్యువెలరీ షాపు"లో జరిగిన భారీ దోపిడీ కేసును కరీంనగర్ పోలీసులు ఛేదించారు. ఈ నేరానికి పాల్పడిన కరుడుగట్టిన అంతర్రాష్ట్ర దోపిడీ ముఠాకు చెందిన ముగ్గురు సభ్యులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి నగదు, మొబైల్ ఫోన్లు, నకిలీ ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ గౌస్ ఆలం వివరాలను వెల్లడించారు. కరీంనగర్ పట్టణంలోని పీఎంజే మిగతా 2లో..

## విచారణకు రండి

### ఫార్ములా-ఈ కారు రేస్ కేసులో కేటీఆర్, అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి తదితరులకు ఏసీబీ నోటీసులు

జూలై 31న విచారణకు రావాలని ఆదేశం







**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో సంచ లనం రేపిన ఫార్ములా–ఈ కారు రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసు కుంది. మాజీ మం త్రి, బీఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలు వురు కీలక అధికారులకు ఏసీబీ ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. జూలై 31వ తేదీన విచారణకు వ్యక్తిగ తంగా హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీ చేయడం తో రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి నోటీసులు జారీ చే సింది. ఫార్ములా ఈ–కార్ రేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆయనతో మిగతా 2లో..



ఎన్నికల కమిషనర్ల నియామకంలో

## ప్రజాస్వామ్యం ఎక్కడుంది?

- సీబీఐ డైరెక్టర్ నియామకంలో సీజేఐ సభ్యుడిగా ఉన్నప్పుడు సీఈసీ విషయంలో ఎందుకు చోటు కల్పించలేదు?
- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ (జనంసాక్షి):భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్, కమిషనర్ల నియామకంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నియామక ప్రక్రియలో ప్రజాస్వామ్యం మిగతా 2లో..

శబరిమల కేసులో విచారణ..

## తీర్పు రిజర్వ్

సుప్రీంకోర్టులో ముగిసిన వాదనలు

2లో..

## ఇంకా పరారీలోనే భగీరథ్

- ముందస్తు బెయిల్ పిటీషన్ వచ్చేవారానికి వాయిదా వేసిన హైకోర్టు
- మధ్యంతర బెయిల్ పిటీషన్‌పై నేడు తీర్పు
- బాధితురాలి బర్త్ సర్టిఫికెట్లు పరిశీలించాలని పోలీసులకు ధర్మాసనం ఆదేశాలు

2లో..

తైవాన్ విషయంలో తేడా వస్తే..

# అమెరికా-చైనా మధ్య ఘర్షణే

### ట్రంప్‌తో ద్వైపాక్షిక భేటిలో జిన్‌పింగ్ హెచ్చరిక



**బీజింగ్(జనంసాక్షి):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొమ్మిదేళ్ల తర్వాత చైనాలో పర్యటిస్తున్నారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ఆయన ద్వైపాక్షిక భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తైవాన్ విషయంపై అమెరికాకు జిన్‌పింగ్ కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. ఇరు దేశాల సంబంధాల్లో తైవాన్ అంశమే మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
15.05.2026

## కేరళ ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్

పోటీపడిన ఈ కూటమి 102 చోట్ల విజయం సాధించింది. అయితే ముఖ్యమంత్రి పదవికి పోటీ ఎక్కువగా ఉండటంతో సతీశన్ ఎంపికకు అధిష్ఠానం పది రోజుల సమయం తీసుకోవడం గమనార్హం. కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. మంచి వక్తగానూ గుర్తింపు వచ్చింది. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, ఎలాంటి గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావుర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. పాలనాపరంగా ఎలాంటి అనుభవం లేని సతీశన్‌ను ప్రతిపక్ష నేతగా నియమిస్తూ తీసుకున్న నిర్ణయంపై అప్పట్లో పలువురు అనుమానం వ్యక్తంచేశారు. కానీ ఎల్‌డీఎఫ్‌ను ఎదుర్కొనే నేతగా తనను తాను నిరూపించుకున్నారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పరాజయాలతో సతమతమవుతుంటే.. రాష్ట్రంలో మాత్రం హస్తం పార్టీ శ్రేణుల్లో ఆయన ఉత్సాహం నింపారని రాజకీయ విమర్శకులే అంగీకరించిన సందర్భాలున్నాయి. ఎన్నికల వేళ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించిన.. విజయన్ కు ప్రధాన పోటీదారుగా తనను తాను నిరూపించుకున్నారు. క్షేత్రస్థాయిలోకి బలంగా చొచ్చుకెళ్లారు. అందుకే సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఇదే విషయం వెల్లడైంది. పార్టీ ఎమ్మెల్యేల్లో అత్యధికులు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ నాయకత్వం వైపు మొగ్గు చూపగా, ప్రజల్లో మటుకు సతీశన్ పేరు ఎక్కువగా వినిపించింది. దాంతో ప్రజాభిప్రాయం వైపే మొగ్గు చూపిన అధిష్ఠానం చివరకు ఆయన్నే సీఎం పదవికి ఎంపిక చేయాల్సివచ్చింది.

## విలువలతో కూడిన రాజకీయ నేతకు సముచిత గుర్తింపు

హైదరాబాద్(జనంసాక్షి): కేరళం ముఖ్యమంత్రిగా ఎంపికైన వీడీ సతీశన్‌కు తెలంగాణ సీఎం ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేరళం ప్రజలకు దశాబ్దాలుగా సేవ చేస్తూ... విలువలతో కూడిన రాజకీయాలు చేసే సతీశన్‌కు ఈ పదవి రావడం సముచిత గుర్తింపు అని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం చేసిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని వ్యాఖ్యానించారు. విద్య, వైద్యం, అక్షరాస్యతలో కేరళం దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సతీశన్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం, పరస్పర సహకారం వంటి రంగాల్లో కేరళం ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. కేరళం మరింత ప్రగతి, సుసంపన్నత దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## యూపీలో గాలివాన కల్లోలం

ప్రయాగ్‌రాజ్‌లో 21 మంది, భదోహిలో 16, ఫతేపూర్‌లో 11, సంత్ రవిదాస్ నగర్‌లో 14, మీర్జాపూర్‌లో 10 మంది మృతి చెందినట్లు ఆయా జిల్లాల యంత్రాంగం వెల్లడించింది. ఈ జిల్లాల్లో అనేక చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి.

**పెనుగాలి.. పిడుగులు**

సాధారణంగా మే నెలలో ఉత్తర భారతంలోని అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. చాలాచోట్ల సగటు ఉష్ణోగ్రత 40 డిగ్రీల పైనే ఉంటుంది. ఆ సమయంలో భూఉపరితలంపై ఉండే గాలి విపరీతంగా వేడెక్కుతుంది. అది వేగంగా కదులుతూ ఇతర దిశల నుంచి తడిగాలిని లాగేసుకుంటుంది. ఈ రెండు కలిసి ఆకాశంలో చాలా ఎత్తుకు చేరినప్పుడు క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడతాయి. దట్టమైన నల్లటి మబ్బులు ఆకాశమంతా విస్తరిస్తాయి. ఆ తర్వాత తక్కువ సమయంలోనే భారీ వర్షం, వడగళ్లు, పిడుగులు పడుతాయి. ఇప్పుడు యూపీలో ఇలాంటి పరిస్థితే ఏర్పడిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

**గాలిలో ఎగిరిపడి..**

బరేలీ జిల్లాలో బలమైన ఈదురు గాలుల కారణంగా ఓ వ్యక్తి ఎగిరిపడ్డాడు. గాలిదుమారం రావడంతో సదరు వ్యక్తి ఓ షెడ్డును పట్టుకుని నిలబడ్డాడు. అయితే గాలి తీవ్రతకు షెడ్డుతో సహా ఎగిరిపడ్డాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ ఘటనలో గాయపడిన అతడికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

## ఇంకా పరారీలోనే బండి భగీరథ్

హైదరాబాద్(జనంసాక్షి):కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. తనపై నమోదైన పోక్సో కేసును కొట్టివేయాలని కోరుతూ భగీరథ్ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయం తెలిసిందే. మధ్యంతర బెయిల్‌పై తీర్పును శుక్రవారం వెలువరిస్తామని హైకోర్టు వెల్లడించింది. ముందస్తు బెయిల్‌పై వచ్చేవారం విచారిస్తామని తెలిపింది. పిటిషనర్ తరఫున న్యాయవాది నిరంజన్‌రెడ్డి, పోలీసుల తరఫున పీపీ నాగేశ్వరరావు వాదనలు వినిపించారు. భగీరథ్ తరఫు న్యాయవాది నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ బాధితురాలి వయసుపై పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల ఛార్జ్‌షీట్‌లో ఆమె వయసు 15 ఏళ్లుగా పేర్కొన్నారన్నారు. కానీ.. జీహెచ్ఎంసీ జారీ చేసిన జనన ధ్రువీకరణ పత్రం (బర్త్ సర్టిఫికెట్)లో 2008 ఉందని.. పాన్ కార్డులో 2010 ఉందని తెలిపారు. 2021లో డ్రైవింగ్‌కు అర్హత లేకుండా పట్టుబడినపుడు బాధితురాలి వయసు 15 ఏళ్లు ఉందని కోర్టు దృష్టికి నిరంజన్‌రెడ్డి తీసుకెళ్లారు. ఛార్జ్‌షీట్, పాన్‌కార్డులో పుట్టినతేదీలు ఒక్కోలా ఎందుకున్నాయని హైకోర్టు ప్రశ్నించింది. జనన ధ్రువపత్రాలు పరిశీలించాలని పోలీసులను ఆదేశించింది.బండి భగీరథ్‌ను క్రిమినల్ అని బాధితురాలి తరఫు న్యాయవాది సంబోధించగా.. పిటిషనర్ తరఫు న్యాయవాది తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇరువురి మధ్య వాగ్వాదంతో న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నేర నిరూపణ అయ్యేవరకు క్రిమినల్ అనకూడదని హైకోర్టు స్పష్టం చేసింది. న్యాయవాదులకు సంయమనం లేకపోతే పిటిషన్‌ను మరో బెంచ్‌కు మార్చుకోవచ్చని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. న్యాయవాదులు సంయమనంతో వ్యవహరించాలని సూచించారు.

## కేటీఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

**హైదరాబాద్(జనంసాక్షి):**మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు.పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు.

## నీట్ నిర్వహణలో మోదీ సర్కారు విఫలం

ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమ పిల్లలను నీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీ గల్లంతవడం బాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్? అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన "ది పేపర్ లీక్ డెకేడ్" శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలు జరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజి రద్దు అయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్ రద్దు నేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని భరోసా నిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

## తెలంగాణలోనూ ఎస్ఐఆర్

శిక్షణ ఇవ్వనున్నారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటి సర్వే చేపడతారు. అనంతరం జులై 31న ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటించి.. అదే రోజు నుంచి సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రకటించనున్నారు.

## విచారణకు రండి

పాటు ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3 హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 స్పోర్ట్స్ కన్‌స్టలెంట్ కిరణ్ మల్లేశ్వర్‌రావుకు సమన్లు జారీ అయ్యాయి. జులై 31న విచారణకు రావాలని కోర్టు ఆదేశించింది. 2023లో నిర్వహించిన ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు మళ్లించినట్లు ఏసీబీ అభియోగపత్రంలో పేర్కొంది. ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్, అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలతో సహా ఎఫ్ఈఓ సంస్థ ప్రతినిధులను ప్రశ్నించింది. ఫార్ములా-ఈ కారు రేసు నిర్వహణలో జరిగిన అక్రమాలపై ఏసీబీ ఇప్పటికే లోతైన దర్యాప్తు జరిపి అభియోగపత్రాన్ని దాఖలు చేసింది. ఈ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా మాజీ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ పేర్కొంది. వీరితో పాటు ఏ4గా స్పోర్ట్స్ కన్‌స్టలెంట్ కిరణ్ మల్లేశ్వర్ రావు, ఏ5గా ఎఫ్ఈఓ సంస్థపై కేసులు నమోదయ్యాయి. 2023లో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా-ఈ రేసు కోసం నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు నిధులు మళ్లించారన్నదే ప్రధాన అభియోగం. హెచ్ఎండీఏ ఖాతా నుంచి సుమారు 55 కోట్ల రూపాయలను ఎఫ్ఈఓ సంస్థకు బదిలీ చేసినట్లు ఏసీబీ ప్రాథమికంగా గుర్తించింది. ముందస్తు అనుమతులు లేకుండానే ఇంత భారీ మొత్తాన్ని విదేశీ సంస్థకు ఎలా చెల్లించారన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్, అరవింద్ కుమార్ సహా పలువురు ప్రతినిధులను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. తాజాగా ఏసీబీ కోర్టు ఈ కేసును విచారణకు స్వీకరించి సమన్లు జారీ చేయడంతో.. జూలై 31న కోర్టులో ఏం జరగబోతుందనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది.

## తైవాన్ విషయంలో తేడా వస్తే.. అమెరికా- చైనా మధ్య ఘర్షణే

అత్యంత కీలకమైనదని ద్వైపాక్షిక భేటీలో జిన్‌పింగ్ స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. ట్రంప్-జిన్‌పింగ్ సమావేశం అంతర్గతంగా జరిగినప్పటికీ.. ఆ భేటీ వివరాలను చైనా అధికారిక మీడియా ప్రచురించింది. తైవాన్ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే.. అమెరికా-చైనా మధ్య ఘర్షణ తలెత్తే ప్రమాదం ఉందని జిన్‌పింగ్ హెచ్చరించారు. తైవాన్ జలసంధిలో అంతటా శాంతి, స్థిరత్వాన్ని పరిరక్షించడమే ఇరు దేశాల మధ్య ఉన్న అతిపెద్ద విషయమన్నారు. ఇక, ప్రపంచమంతా తమ సమావేశాన్ని ఆసక్తిగా చూస్తోందన్నారు. అమెరికా- చైనాలు భాగస్వామ్య దేశాలుగా ఉండాలని.. ప్రత్యర్థులుగా కాదని అన్నారు. ఒకరికొకరు సహకరించుకుంటూ మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు ప్రపంచానికి మేలు చేస్తాయన్నారు. తమ మధ్య విభేదాల కంటే ఉమ్మడి ప్రయోజనాలే ఎక్కువగా ఉన్నాయని తాను నమ్ముతానన్నారు. ట్రంప్-జిన్‌పింగ్ మధ్య దాదాపు రెండు గంటల పాటు సమావేశం జరిగింది. తైవాన్‌తో పాటు ఇరు దేశాల మధ్య వాణిజ్యం, ఇతర ద్వైపాక్షిక అంశాల గురించి నేతలు చర్చించినట్లు సమాచారం. ఇక, ఈ సమావేశానికి ముందు ట్రంప్ మాట్లాడుతూ.. జిన్‌పింగ్‌తో తన భేటీని అతిపెద్ద శిఖరాగ్ర సమావేశంగా అభివర్ణించారు. చైనా అధ్యక్షుడితో తనకున్న వ్యక్తిగత బంధం గురించి కూడా ఆయన మాట్లాడారు. ఆయన గొప్ప లీడర్ అని కొనియాడారు. తాను అలా మాట్లాడటం కొందరికి నచ్చకపోయినా.. అదే వాస్తవమని ట్రంప్ పేర్కొన్నారు. జిన్‌పింగ్‌తో స్నేహం తనకు గర్వకారణమని తెలిపారు. ఈ పర్యటనతో ఇరుదేశాల మధ్య సంబంధాలు గణనీయంగా మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు.

## నల్లకోటుతో కోర్టుకు మమత

కుమారుడు శిర్షన్య ఈ పిటిషన్ దాఖలు చేశారు. మమత నల్ల కోటు ధరిస్తూ.. కోర్టుకు వస్తున్న దృశ్యాలను తృణమూల్ కాంగ్రెస్ ఎక్స్‌లో పోస్టు చేసింది. ఇది ఆమె నిబద్ధతకు నిదర్శనంగా అభివర్ణించింది. 'బెంగాల్ ప్రజలకు అవసరమైన సమయంలో ఎప్పుడూ మమత వారికి అండగా నిలుస్తారు. సత్యం, న్యాయం, రాజ్యాంగ విలువల కోసం తన పోరాటానికి కట్టుబడి ఉంటారు. ద్వేషపూరిత రాజకీయాలకు అతీతంగా నిలుస్తారు. కరుణ, ధైర్యం, దృఢ విశ్వాసాన్ని ఆమె ప్రదర్శిస్తున్నారు. అన్యాయమైన సర్‌తో పాటు భాజపా అనాగరిక ప్రవర్తను ఆమె బలంగా వ్యతిరేకిస్తారు' అని ఆ పోస్టులో రాసుకొచ్చింది. కాగా.. ఎన్నికలకు ముందు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్) విచారణలో భాగంగా దీదీ సుప్రీం కోర్టులో స్వయంగా వాదనలు వినిపించిన సంగతి తెలిసిందే.

## సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం

**తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు**

**మహిళా శక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆదేశంపై స్పందించిన సింగరేణి**

**హెవీ మోటార్ వెహికిల్ శిక్షణను పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు**

**హైదరాబాద్(జనంసాక్షి):**మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలో కూడా మహిళా శక్తికి తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని ఆదేశించడంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ దంపర్ల ఆపరేటర్లుగా కొందరు మహిళలకు కంపెనీ అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశంపై సింగరేణి యాజమాన్యం మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు, ఓవర్ బర్డెన్ ను గని క్వారీ నుండి ఉపరితలానికి రవాణా చేయడానికి యాజమాన్యం 60 నుంచి 100 టన్నుల భారీ దంపర్లను వినియోగిస్తుంది. సింగరేణిలో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటివరకు కేవలం మగ ఆపరేటర్లు మాత్రమే ఈ భారీ డంపర్ లను నడుపుతూ వస్తున్నారు. ఎందుకంటే ఈ డంపర్లను నడపడం కొంత కష్టంతో పాటు శారీరక దృఢత్వం, డ్రైవింగ్ నైపుణ్యం అవసరమై ఉంటాయి, పైగా మండే ఎండల్లోనూ, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితులను తట్టుకొని మూడు షిఫ్టుల్లో కూడా డంపర్లు నడపాల్సి ఉంటుంది. ఇంత కష్టతరమైన పనిని పురుష ఆపరేటర్లు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే సింగరేణి సంస్థలో ఇటీవల మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కూడా వినియోగించడానికి తగు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో డంపర్ ఆపరేటర్లుగా పని చేయడానికి ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులను కోరింది. మొదట దాదాపు 35 మంది వరకు ముందుకు వచ్చారు. అయితే భారీ డంపర్లను నడపడానికి వారికి అంతకుముందే సాధారణ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు భారీ వాహనాలను నడిపే లైసెన్స్ కూడా అవసరమై ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకున్న యాజమాన్యం సిరిసిల్లలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్)అనే సంస్థ ద్వారా ఆసక్తి గల మహిళలకు కంపెనీ ఖర్చులతో భారీ వాహనాలపై ఉచిత డ్రైవింగ్ శిక్షణను అందించింది.

## ఎన్నికల కమిషనర్ల నియామకంలో ప్రజాస్వామ్యం ఎక్కడుంది?

ఎక్కడుందని జస్టిస్ దీపాంకర్ దత్తా ప్రశ్నించారు. ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేత, క్యాబినెట్ మంత్రితో కూడిన ప్యానెల్ ప్రధాన ఎన్నికల కమిషనర్, కమిషనర్ల నియామకంపై నిర్ణయం తీసుకుంటోంది. నియామక ప్రక్రియపై దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ దత్తా కీలక పలు ప్రశ్నలు సంధించారు. సీబీఐ డైరెక్టర్ నియామక ప్యానెల్‌లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యుడిగా ఉన్నప్పుడు.. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు సజావుగా సాగేందుకు ఉద్దేశించిన ఎన్నికల సంఘం విషయంలో మాత్రం ఎందుకు ఉండకూడదు? అని ప్రశ్నించారు. ప్యానెల్‌లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉండాలని అనుకోవడం లేదని, అలాగని స్వతంత్ర సభ్యుడు ఎందుకు ఉండకూడదని ధర్మాసనం ప్రశ్నించింది. 'ప్రధానమంత్రి ఒక వ్యక్తిని నియమిస్తే.. లోక్‌సభలో ప్రతిపక్ష నేత మరొకరిని నియమిస్తారు. ఇలా ఏకాభిప్రాయం కుదరనప్పుడు మూడో వ్యక్తిగా ఉన్న క్యాబినెట్ మంత్రి ప్రతిపక్ష నేతకు మద్దతు తెలుపుతారా? అని దీపాంకర్ దత్తా అటార్నీ జనరల్‌ను ప్రశ్నించారు. ఆచరణలో అన్ని సందర్భాల్లో అలా జరగకపోవచ్చంటూ అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి సమాధానమిచ్చారు. ప్రధానమంత్రి నిర్ణయానికి క్యాబినెట్ మంత్రి వ్యతిరేకించే అవకాశం లేనందున 2:1 మెజారిటీతో నియామకం జరిగిపోతోందని జస్టిస్ దీపాంకర్ దత్తా అన్నారు. ప్రతిపక్ష నాయకుడి పాత్ర కేవలం 'అలంకారప్రాయం'గా మార్చేశారంటూ వ్యాఖ్యానించారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా పనిచేయడమే కాదు, అది స్వతంత్రంగా ఉన్నట్లు ప్రజలకు కనిపించాలి కూడా అని ఈ సందర్భంగా ధర్మాసనం పేర్కొంది. ఈ చట్టం రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణను కోర్టు వచ్చే వారానికి వాయిదా వేసింది.

## శబరిమల కేసులో విచారణ.. తీర్పు రిజర్వ్

న్యూఢిల్లీ(జనంసాక్షి):'శబరిమల ఆలయం సహా ప్రార్థనా స్థలాల్లో మహిళల పట్ల వివక్ష' కేసులో సుప్రీంకోర్టులో వాదనలు ముగిశాయి. దీంతో గురువారం సర్వోన్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మే 29 లోగా లిఖిత పూర్వక వాదనలు సమర్పించవచ్చని పేర్కొంది. మొత్తం 16 రోజుల పాటు విస్తృత ధర్మాసనం పిటిషనర్ల వాదనలు విన్నది.శబరిమలలో 10-50 ఏళ్ల మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ వయసు మహిళలకు ఆలయంలోకి ప్రవేశం నిరాకరణ.. అంటరానితనంగా, రాజ్యాంగ అధికరణం 17కు ఉల్లంఘనగా ఉందని నాడు అత్యున్నత న్యాయస్థానం అభివర్ణించింది. అయితే, ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. దీంతో ఈ అంశాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీ చేస్తూ 2019 నవంబరులో నాటి సీజేఐ జస్టిస్ రంజన్ గొగొయ్ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టులో విస్తృత రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది.




## ప్రతీ గింజా కొంటాం

రాష్ట్రం వరి పంట పండించడంలో పదమస్థానంలో నిలుస్తుందని తెలిపారు. ఇప్పటివరకు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామనివీటికి సంబంధించి రైతుల ఖాతాలలో 4600 కోట్ల రూపాయల ను జమ చేసినట్లు ,18.67 కోట్ల గన్ని బ్యాగులను పిపిసి కేంద్రాలలో అందుబాటులో ఉంచామని మంత్రి ఉత్తమ్ వెల్లడించా రు.ఇన్చార్జి మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రాలు ప్రారంభించిన మొదట్లో మిల్లర్ల సమస్య తీవ్రంగా ఉందని అట్టి సమస్యను పరిష్కరించడమే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎగుమతి దిగుమతి చేయడంలో హమాలీల కొరత, లారీల కొరత కారణంగా కొనుగోలు వేగం మందకొడిగా సాగిందని తెలుపుతూ ఇప్పుడు ఆ సమస్యను అధిగమించి త్వరలోనే పూర్తి ధాన్యాన్ని కొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమే రైతుల పక్షపాతిగా నిలుస్తుందని రైతుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు టిఆర్ఎస్, బిజెపి పార్టీలకు లేదని లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్, జాయింట్ కలెక్టర్ జె శ్రీనివాస్, ఎస్పీ శరత్చంద్ర పవర్, డిఆర్డిఏ పిడి వై శేఖర్ రెడ్డి జిల్లా, పౌరసరఫరాల అధికారి వెంకటేశం, మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, డీఎస్ఓ పత్యానాయక్, సివిల్ సప్లై డిఎం రామ్మతి నాయక్ తహసిల్దార్ బి పద్మ, ఎంపీడీవో ఏ వేద రక్షిత, ఏపీఎం మైసేశ్వరరావు, మార్కెట్ చైర్మన్ జూకు రి రమేష్, ఆర్టిఏ జిల్లా సభ్యుడు కే రాజిరెడ్డి, ఎక్స్ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు రావుల మల్లేష్, పోష మల్ల సురేష్, గోగు గోవర్ధన్ రెడ్డి, మలికంటి రాజు, బైరు నాగమణి, రాజేశ్వరి, పాశం సంపత్ రెడ్డి, గుమ్ముల మోహన్ రెడ్డి, గోలి జగాల్ రెడ్డి, బిక్షం యాదవ్, దేవి రెడ్డి వెంకట్ రెడ్డి, రమణారెడ్డి, బోగారి రాంబాబు, పోచమల్ల లింగయ్య, నరేందర్ రెడ్డి, వివిధ శాఖలఅధికారులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన**

రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.

## రెండు నెలల క్రితమే బిహార్ గ్యాంగ్ రెక్కీ

- కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ దోపిడీ నగల దోపిడీ కేసును చేధించిన పోలీసులు

జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపి.. నగలు దోపిడీకి పాల్పడింది సుభోద్ సింగ్ గ్యాంగ్ అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జగిరాసింగ్ అని చెప్పారు. గురువారం కరీంనగర్‌లో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ గౌస్ ఆలం విలేకర్లతో మాట్లాడుతూ ఈ దోపిడీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మొత్తం 161.4 తులాల బంగారు ఆభరణాలను ఈ గ్యాంగ్ దొంగతనం చేసిందని వివరించారు. మొత్తం వీటి విలువ రూ. 82 లక్షలు ఉంటుందన్నారు. బిహార్‌కు చెందిన సుభోద్ గ్యాంగ్‌కి.. గోల్డెన్ తీఫ్‌గా పేరుందని గుర్తు చేశారు. పీఎంజే జ్యువెలరీ షాపులో ముందుగా రెక్కీ నిర్వహించి.. అనంతరం ఈ దోపిడీని ఈ గ్యాంగ్ చేసిందన్నారు. జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లోని మెహతాబ్ వద్ద ఈ ముఠా సెల్ ఫోన్, సిమ్స్ కొనుగోలు చేసినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. ఖమ్మం, సిద్ధిపేట, పెద్దపల్లి, కరీంనగర్‌లలో బంగారు షాపులపై ఈ గ్యాంగ్ రెక్కీ నిర్వహించిందని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జాగీరా సింగ్ సహా ప్రద్యుమన్, మెహతాబ్ ఖాన్‌లను అరెస్ట్ చేశామని సీపీ తెలిపారు. వీరు నకిలీ ఆధార్, నకిలీ బైక్ నెంబర్లు, నకిలీ పేర్లతో తిరుగుతూ ఈ దోపిడీలకు పాల్పడతారని సీపీ గౌస్ ఆలం వివరించారు. రెండు నెలల ముందు ఈ గ్యాంగ్ తెలంగాణకు వచ్చిందని సీపీ గౌస్ ఆలం వివరించారు. ముగ్గురు నిందితులను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మీడియాకు చూపించారు. నిందితులను 12 రోజుల పాటు దోపిడీ దొంగల కేసులో పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు. బంగారం దోపిడీ కేసులో సుబోధ్ సింగ్ ప్రధాన నిందితుడు అని పోలీసులు తెలిపారు. దోపిడీ తర్వాత రైలు, బస్సు ద్వారా తప్పించుకునేందుకు ప్రయత్నించారు. దోపిడీకి రెండు నెలల క్రితమే రెక్కీ నిర్వహించారని పేర్కొన్నారు. ఈ గ్యాంగ్‌పై పలు రాష్ట్రాల్లో కేసులు ఉన్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ ఝార్ఖండ్ రాష్ట్రాల్లో సుబోధ్ సింగ్ ముఠా చోరీలకు పాల్పడిందన్నారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులను సీపీ అభినందించారు.

**జైలు నుంచే స్కెచ్..**

ప్రస్తుతం బీహార్ జైలులో ఉన్న అంతర్రాష్ట్ర గ్యాంగ్ హ్యాండ్లర్, "ది గోల్డెన్ థీఫ్"గా పేరొందిన సుభోద్ సింగ్ ఈ దోపిడీకి మాస్టర్ ప్లాన్ వేశాడు. అతని ఆదేశాల మేరకు రఘునాథ్ కర్మాకర్ బృందం రెండు నెలల క్రితమే తెలంగాణకు వచ్చి ఖమ్మం, సిద్ధిపేట, పెద్దపల్లి, కరీంనగర్‌లలో రెక్కీ నిర్వహించింది. పశ్చిమ బెంగాల్ సరిహద్దులో మెహతాబ్ ఖాన్ వద్ద నకిలీ సిమ్ కార్డులు కొనుగోలు చేసి, తప్పుడు పేర్లతో లాడ్జలలో బస చేశారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ సమీపంలో తుపాకులు సేకరించి దోపిడీకి పాల్పడ్డారు.సాంకేతిక నిఘా ఆధారంగా ప్రత్యేక బృందం వెలిచాల ఎక్స్ రోడ్డు వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జగీరా సింగ్, బీహార్‌కు చెందిన రావిష్ కుమార్ అలియాస్ ప్రద్యుమన్, సిమ్ కార్డులు సరఫరా చేసిన మెహతాబ్ ఖాన్ ఉన్నారు. జగీరా సింగ్ పై 7 కేసులు, రావిష్ కుమార్‌పై 15 కేసులు వివిధ రాష్ట్రాల్లో నమోదై ఉన్నాయి. ఈ కేసులో ఇంకా 10 మంది నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం ఐదు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.వ్యాపార సంస్థలు, బ్యాంకులు, జ్యువెలరీ షాపులు నాణ్యమైన సీసీటీవీ కెమెరాలు, పానిక్ బటన్లు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. లాడ్జ్ యజమానులు సరైన గుర్తింపు కార్డులు లేకుండా గదులు ఇవ్వకూడదని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న పోలీస్ అధికారులను, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# ఏసీబీకి చిక్కిన దుగ్గొండి ఆర్ఐ

- 10వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత
- దుగ్గొండి తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు..



**వరంగల్ ప్రతినిధి, మే 14 (జనం సాక్షి):** వారసత్వంగా వచ్చిన భూమిని తన పేరు మీద కేటాయించాలని వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం మధిర గ్రామానికి చెందిన లొల్లాటి రాజును లంచం కోసం వేధిస్తుండగా స్థానిక రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాంబాబు పదివేలు లంచం అడగడంతో గురువారం ఏసీబీ అధికారులు దాడులను నిర్వహించి ఆర్ఐ రాంబాబు ను అవినీతి నిరోధక శాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. దుగ్గొండి తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న రాంబాబు ను మధిర గ్రామానికి చెందిన లొల్లాటి రాజు కు సంబంధించిన వారసత్వ భూమి ఫైల్ పరిష్కారం కోసం రూ.10 వేల లంచం తీసుకుంటున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) ను ఏసీబీ అధికారులు పన్నిన వలలో చిక్కారు. సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే మండలంలోని మధిర గ్రామానికి చెందిన లొల్లాటి రాజు తన తండ్రి నర్సయ్య మరణంతో తన తండ్రి పేరు మీద ఉన్న 27 గుంటల వ్యవసాయ భూమి పట్టా చేసుకునేందుకు వారసత్వ భూమి నమోదు ప్రక్రియ కోసం దరఖాస్తు చేసు కున్నారు, సంబంధిత ఫైల్‌ను ముందుకు జరిపేందుకు ఆర్ఐ రూ.10 వేల లంచం డిమాండ్ చేశారు.. బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు పక్కా ప్రణాళికతో దాడి నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలోనే లంచం తీసుకుంటున్న సమయంలో అధికారులు ఆర్‌ఐను అదుపులోకి తీసుకుని, నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి, సంబంధిత పత్రాలను సీజ్ చేసినట్లు తెలిసింది. ఈ ఘటనతో తహసీల్దార్ కార్యాలయంలో ఒక్కసారిగా కలకలం రేగింది. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. అవినీతి నిధులకు నిరోధక శాఖ అధికారులు వల పన్ని పట్టుకోవడంతో మండలంలోని కార్యాలయాల్లో అధికారులు ఒక్కసారిగా ఆందోళన చెందుతున్నారు. మండలంలో ఏసీబీ అధికారులు సోదాలు చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది.

# అభివృద్ధి బాటలో కర్రెగుట్టలు

## వేగంగా పూర్తవుతున్న రహదారి పనులు

- రహదారుల నిర్మాణం ద్వారా స్థానిక గిరిజన ప్రజలకు రవాణా, వైద్య, విద్య, అత్యవసర సేవలు మరింత సులభం
- కర్రెగుట్టల రోడ్ పనులను పరిశీలించిన సిఆర్పిఎఫ్ అదనపు డైరెక్టర్ జనరల్ రవిదీప్ సింగ్
- ములుగు జిల్లా ఎస్పి కేకన్ సుధీర్ రామనాథ్ పర్యవేక్షణ
- శరవేగంగా పూర్తి అవుతున్న పనులు తడపాల కొండలను తాకిన రోడ్డు





**ములుగు బ్యూరో,మే14(జనం సాక్షి):** ములుగు జిల్లా ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలు ప్రాంతాన్ని గురువారం రోజున సిఆర్పిఎఫ్ దక్షిణ జోన్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవిదీప్ సింగ్ సాహి ములుగు జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ తో కలిసి సందర్శించి రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు.కర్రెగుట్టల వంటి కఠినమైన భూభాగంలో వేగంగా జరుగుతున్న రహదారి అభివృద్ధి పనులపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా తడపాల కొండల వరకు రహదారి పనులు దాదాపు పూర్తికావడం పట్ల అభినందనలు తెలిపారు. మోరుమూరు నుండి పామునూరు, పామునూరు నుండి జెల్లా, జెల్లా నుండి డోలి,డోలి నుండి తడపాల కొండల వరకు రహదారి నిర్మాణ పనులు పూర్తికావడం విశేషమని పేర్కొన్నారు.అత్యంత క్లిష్టమైన అటవీ ప్రాంతంలో సైతం వేగవంతంగా రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసిన సిబ్బందిని అధికారులు అభినందించారు. ఈ రహదారుల నిర్మాణం ద్వారా స్థానిక గిరిజన ప్రజలకు రవాణా,వైద్య,విద్య మరియు అత్యవసర సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అనంతరం అధికారులు పామునూరు సీఆర్పీఎఫ్ క్యాంపును సందర్శించి భద్రతా పరమైన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో భద్రతా బలగాల సమన్వయం,సరిహద్దు ప్రాంత భద్రత, మావోయిస్టు వ్యతిరేక చర్యలు మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలుపై చర్చించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రేంజ్ డీఐజీ అనిల్ మింజ్,81 బెటాలియన్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్,39 బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండ్ పంచం లాల్ మరియు జాంగ్‌షేర్ పాల్గొనగ స్థానిక పోలీస్ అధికారులైన వెంకటాపురం సీఐ ముత్యం రమేష్,వెంకటాపురం ఎస్సై తిరుపతి రావు తదితరులు రోడ్ పనులపై అధికారులకు వివరించారు.

# ట్రాక్టర్‌పై నుండి పడి యువకుడు మృతి



**నూగూర్ వెంకటాపురం మే 14(జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిది లోని బెస్త గూడెం గ్రామం లో ట్రాక్టర్ కింద పడి యువకుడు మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మధ్యాహ్నం సమయంలో బెస్త గూడెం గ్రామం లోని మంచెర్ల సంజీవరావు ఇంటి వద్ద బట్ట విద్యాసాగర్ (15),కులం బెస్త, బెస్త గూడెం గ్రామం,వెంకటాపురం మండలం, అనే వ్యక్తి ట్రాక్టర్ యొక్క ట్రాలీ నుండి ప్రమాద వాశాత్తు కింద పడగా విద్యాసాగర్ అనే వ్యక్తి కి ఛాతి పై బలమైన గాయాలు అవడం తో వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తున్న క్రమంలో మృతి చెందినట్లు తెలిపారు. ట్రాక్టర్ నడుపుతున్న వ్యక్తి తోకల మహేష్ ట్రాక్టర్ని మితి మీరిన వేగం తో నడపటం వలన విద్యాసాగర్ ట్రాక్టర్ ట్రాలీపై నుండి కింద పడి మృతి చెందినట్లు తెలిపారు.ఈ ప్రమాదం జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. తోకల మహేష్ పై మృతుని తల్లి బట్ట సావిత్రి పిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ రూరల్, మే14 (జనంసాక్షి) :** రానున్న పంట కాలానికి సంబంధించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు అన్ని పంటలకు నాణ్యమైన విత్తనాలు అందించాలని తెలిపారు. టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు విత్తన దుకాణాలు తనిఖీ చేస్తూ విత్తనాల నాణ్యత పరిశీలించాలన్నారు.నకిలీ విత్తనాలు అమ్మేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎట్టి పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. రానున్న పంట సాగు కాలానికి సంబంధించి సరిపడు యూరియా రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు యూరియా అందివ్వాలన్నారు. యూరియా అందివ్వ డంలో రైతులకు ఇబ్బం దులు కలగకుండా చూడాలన్నారు. వ్యవసా యేతర అవసరా లకు ఎరువులు మళ్లించ కుండా చూడాలన్నారు. సహజ ఎరువులు వాడేలా రైతులకు అవగాహన కల్పించడం ద్వారా అధికారులు వారిని ప్రోత్సహించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్,వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులకు పౌష్టిక ఆహారం ఎంతో అవసరం

- జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్



**నిర్మల్ రూరల్,మే14(జనం సాక్షి) :** హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధితో జీవిస్తున్న బాధితులకు పౌష్టిక ఆహారం ఎంతో అవసరమని నిర్మల్ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ తెలిపారు. గురువారం జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యాలయం ఆవరణలో ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరహరి (ఐఏఎస్)సూచనల మేరకు నెట్వర్క్ ఆఫ్ హెల్పింగ్ పూర్, షూర్, లింక్ వర్కర్,వై.ఆర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థ ల ఆధ్వర్యంలో హెచ్ఐవి,ఎయిడ్స్ బాధితులకు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్ మాట్లాడుతూ హెచ్ఐవి బాధితులకు ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌష్టిక ఆహారాన్ని అందచేయడం హర్షించదగ్గ విషయమని ఆయన తెలిపారు.హెచ్ఐవి బాధితులకు ప్రతి ఒక్కరు అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.మానవతా దృక్పథంతో ఐఏఎస్ అధికారి నరహరి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమని ఆయన తెలిపారు.నిర్మల్ జిల్లాను హెచ్ఐవి,ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ప్రోగ్రాం అధికారి డాక్టర్ పవన్ మాట్లాడుతూ హెచ్ఐవి బాధితులకు పౌష్టిక ఆహారాన్ని అందజేయడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డాప్యూ సిపిఎం నాగరాజు మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులకు పౌష్టిక ఆహారాన్ని అందజేయడం మంచి పరిణామం అని,వారికి ఆసరాగా నిలవడం సంతోషకర మని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బారే రవీందర్,డిఐఎస్ అనిల్ కుమార్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రతినిధులు సతీష్,రాజశేఖర్,ఐ సి టి సి కౌన్సిలర్లు సుదర్శన్,విలాస్,శ్రీనివాస్, రామచందర్, సతీష్,షూర్ పీఎం మల్లికార్జున్, భాగ్యలక్ష్మి, శశిమాల, భోజన్న, రోజా పాల్గొన్నారు.

# భద్రాద్రిని దర్శించుకున్న తుమ్మల

- ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ



**భద్రాద్రి కొత్తగూడెం, మే 14 (జనంసాక్షి) :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దర్శించుకున్నారు. గురువారం ఉదయం ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ప్రత్యేక స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా తొలిసారి ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ప్రమాణ స్వీకారం చేసి నేటికి నలభై ఏళ్ళు పూర్తి అయ్యాయి. 1986 మే 14 తేదీన తుమ్మల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దర్శనానంతరం తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. శ్రీరాముడు అంటే భద్రాచలం అనేలా భక్త రామదాసు రామాలయం పునఃనిర్మాణం చేశారన్నారు. పూజ్యులు ఎన్టీఆర్ పాలనలో భద్రాచలం రామాలయం అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందని తెలిపారు. రూ.351 కోట్లతో రామాలయం పునరాభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారన్నారు. నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో భద్రాద్రి రాముని ఆశీస్సులు ఎప్పుడూ ఉన్నాయన్నారు. భద్రాచలం ప్రాంతం నుంచి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# సదాశివపేట మున్సిపల్ సర్వసభ్య సమావేశం రసాభాస

- నిధుల మంజూరు పై కాంగ్రెస్, బిఆర్ఎస్ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం
- మున్సిపల్ ఆదాయం తగ్గించడంపై కౌన్సిలర్ల మండిపాటు






**సదాశివపేట మే 14 (జనం సాక్షి) :** సదాశివపేట మున్సిపల్ సర్వసభ సమావేశం రసాభాసగా జరిగింది. గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో టియుఎఫ్ఐడిసి నిధుల మంజూరు అంశంపై అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సమావేశం ప్రారంభంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మాట్లాడుతూ టియుఎఫ్ఐడిసి నిధులను ఏ ప్రభుత్వం మంజూరు చేసిందో స్పష్టత ఇవ్వాలని అధికారులను కోరారు. అధికారులు స్పందిస్తూ గత ప్రభుత్వ హయాంలో టియుఎఫ్ఐడిసి ద్వారా రూ.55 కోట్ల నిధులకు జీవో విడుదల కావడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం హయాంలో పనులు చేపడుతోందని తెలిపారు.ఈ సందర్భంగా 25 వ వార్డు కౌన్సిలర్ కోవూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ పట్టణంలో లైసెన్స్ ఫీజులు, ఇంటి పన్నులు నిర్దేశించడంలో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గైడ్లైన్స్ కు విరుద్ధంగా కొంతమందికి ఇంటి పన్నులు తగ్గిస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. అధికారుల చేతివాటంతో మున్సిపల్ ఖజానాకు నష్టం జరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో సిబ్బంది సకాలంలో స్పందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పట్టణంలో నీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై అధికారులను కౌన్సిలర్ లు నిలదీశారు. పారిశుద్ధ్య విభాగం పనితీరుపై కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పట్టణంలో పరిశుభ్రత పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సమస్యలు పెరుగుతు న్నాయని ఆరోపించారు.9వ వార్డ్ కౌన్సిలర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న శుభ్రం చేయడంలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. వెంటనే మోరీల పైన ఉన్న డబ్బాలను తొలగించి మోరీలను శుభ్రం చేయాలని తెలిపారు.4వ వార్డ్ కౌన్సిలర్ నసీరుద్దీన్ మాట్లాడుతూ పట్టణంలో కొత్తగా వేస్తున్న బోర్ల విషయంలో నాణ్యత పాటించడం లేదని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి నాణ్యతతో కూడిన బోర్లు వేయించాలని సూచించారు.అనంతరం చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనా రాయణ మాట్లాడుతూ ఆయా విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు సరిగా పనిచేయడం లేదని, అధికారులు కౌన్సిలర్లతో సమన్వయం చేసుకుంటూ పట్టణ అభివృద్ధికి సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. శివాజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, మున్సిపల్ ఇంజనీర్ రాజేష్, కౌన్సిల్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యా విధానంలో మార్పులు

- ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్ పరీక్షలు
- మార్పులకు సిద్ధం అవుతున్న బోర్డు



**హైదరాబాద్, మే14 (జనంసాక్షి) :** ఇంటర్ విద్యా విధానంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి కీలక మార్పులు చేపట్టేందుకు సిద్ధమైంది. 2026–27 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, కాన్సెప్ట్ ఆధారిత అభ్యాసం పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు చేసింది. కొత్త విధానంలో సైన్స్, మ్యాథ్స్, భాషా విభాగాల్లో పరీక్షల సరళి, మార్కుల విధానం, ప్రాక్టికల్స్ నిర్వహణలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటి వరకు ఇంటర్ సెకండియర్‌లో మాత్రమే ప్రాక్టికల్స్ నిర్వహించగా, కొత్త విధానంలో ఇంటర్ ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్స్ ప్రవేశపెట్టనున్నారు. ప్రత్యేకంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ విభాగాల్లో ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. కొత్త విధానం ప్రకారం.. ఇంటర్ ఫస్టియర్‌లో, సెకండియర్‌లో 15 మార్కుల చొప్పున ప్రాక్టికల్స్ నిర్వహించనుంది. దీంతో విద్యార్థులు కేవలం థియరీకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. మ్యాథమేటిక్స్ బోధనలోనూ కీలక మార్పులు తీసుకురానుంది. సంప్రదాయ పద్ధతికి బదులుగా యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను అమలు చేయనుంది. దీంతో విద్యార్థులు సూత్రాలను అర్థం చేసుకోవడం, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించుకోవడం, కాన్సెప్ట్ ఆధారిత విద్యనభ్యసించడం వంటి ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం మ్యాథ్స్‌లో 75 మార్కులకు ఫైనల్ పరీక్ష నిర్వహిస్తుండగా, కొత్త విధానంలో దాన్ని 60 మార్కులకు తగ్గించనుంది. అదేవిధంగా యాక్టివిటీలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు ప్రాధాన్యం పెంచే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఇంటర్ పరీక్షలు 100 మార్కులకు నిర్వహించగా, ఇకపై వాటిని 80 మార్కులకు నిర్వహించనున్నట్లు సమాచారం. మిగిలిన మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రాక్టికల్స్, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ద్వారా కేటాయించే అవకాశం ఉంది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ వంటి భాషా విభాగాల్లో 20 మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు కేటాయించనుంది. ఇందులో ప్రాజెక్టులు సెమినార్లు, అసైన్‌మెంట్లు, క్లాస్‌రూమ్ పనితీరు ఆధారంగా మార్కులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త విధానంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంతమేర తగ్గే అవకాశం ఉందని విద్యా నిపుణులు భావిస్తున్నారు. ఒక్క ఫైనల్ పరీక్ష ఆధారంగా కాకుండా, ఏడాది పొడవునా విద్యార్థుల పనితీరును అంచనా వేసే విధానం అమల్లోకి రానుంది. ఈ సంస్కరణలు జాతీయ విద్యా విధానంకు అనుగుణంగా తీసుకువస్తున్నట్లు సమాచారం. విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా విద్యా నిపుణులు పేర్కొంటున్నారు. ఇంటర్ విద్యా విధానంలో వస్తున్న ఈ మార్పులు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.



# మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి

- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్న రైతు

**శాయంపేట, మే 14 ( జనం సాక్షి) :** శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన కన్నెబోయిన సాంబయ్య 20 గుంటల మొక్కజొన్న పంట వేయగా, పంట అంటుకొని అగ్నికి ఆహుతి అయింది. పంట కాలిపోవడంతో రైతు కన్నీరు మున్నీరవుతున్నాడు. ఆరు గాలం కష్టపడి పండించిన పంట చేతి కాడికి వచ్చినట్టే వచ్చి నోటి దాకా రాక, పంటకు తీసుకొచ్చిన పెట్టుబడి ఏ విధంగా తీర్చాలని ఆవేదన చెందుతున్నాడు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంటున్నాడు.

# విద్యారంగ అభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**



**నిర్మల్ బ్యూరో, మే14(జనంసాక్షి) :** నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు అన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ రూరల్ మండలం అనంతపేట్ గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో రూ. 54.50 లక్షలతో పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి, పలు అభివృద్ధి పనులకు మహేశ్వర్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని, అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మండల నాయకులు జమాల్, గ్రామ సర్పంచ్ సునీత రాజేశ్వర్, డీఈఓ భోజన్న, డీఈ గంగాధర్, ఏఈ ఆంజనేయులు, నాయకులు లవ గౌడ్, సాయిరెడ్డి, పట్టణ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేరు మార్పు ప్రకటన

నేను మల్గిరెడ్డి పుష్ప(పాతపేరు) తండ్రి పేరు మల్గిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (పాత పేరు)నివాసం. గ్రామం హన్మయ్యగూడెం, మండలం పాలకీడు, జిల్లా. సూర్యాపేట 508218.తెలంగాణ. నా పాత పేరు మల్గిరెడ్డి పుష్ప తండ్రి మల్గిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ను ఇకపై మల్గిరెడ్డి పుష్పలత తండ్రి శ్రీనివాసరెడ్డిగా మార్చుకున్నాను. ఇకపై నా అన్ని రికార్డులలో నన్ను మల్గిరెడ్డి పుష్పలత తండ్రి శ్రీనివాసరెడ్డిగా పరిగణిస్తూ నన్ను భవిష్యత్తులో మల్గిరెడ్డి పుష్పలతగా పిలవవలసిందిగా కోరుచున్నాను. నా పాత పేరు మరియు కొత్తపేరు రెండు ఒకే వ్యక్తికి చెందినవి. ఈ మార్పు తేదీ 30 ఏప్రిల్ 2026 నాడు ఎన్.శంకర్ రెడ్డి బి ఎ,ఎల్ ఎల్ బి. నోటరీ మిర్యాలగూడ వద్ద చేసిన అఫిడవిట్ ద్వారా జరిగింది.

**(మల్గిరెడ్డి పుష్పలత)**

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
15 మే 2026

# ఓటరు శుద్ధి పేరిట అశుద్ధి

**భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం కలిగిన దేశం. ఆ రాజ్యాంగం ప్రతి పౌరుడికీ కులమేదైనా, మతమేదైనా, వర్గమేదైనా సమాన ఓటు హక్కును ప్రసాదించింది. కానీ నేడు, ఆ పవిత్రమైన హక్కే ప్రశ్నార్థకమవుతోంది. ఓటరు జాబితాల సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరిట జరుగుతున్న ప్రక్రియ దేశవ్యాప్తంగా తీవ్రమైన వివాదానికి దారితీస్తోంది.**

సంపాదకీయం

కేంద్ర ఎన్నికల సంఘం మూడో దశ ఓటరు జాబితా సమగ్ర సవరణను 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహించనుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, జార్ఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, ఒడిశా, పంజాబ్, సిక్కిం, ఉత్తరాఖండ్, త్రిపుర రాష్ట్రాలు ఇందులో భాగంగా ఉన్నాయి. 3.94 లక్షల మంది బూత్ స్థాయి అధికారులు 36.73 కోట్ల మంది ఓటర్ల వద్దకు వెళ్ళనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 5 నుండి 14 వరకు సిబ్బందికి శిక్షణ, జూలై 21న ముసాయిదా జాబితా ప్రకటన, సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నారు. పైకి చూస్తే ఇదంతా రొటీన్ పరిపాలనా ప్రక్రియగా కనిపిస్తుంది. కానీ లోతుగా పరిశీలిస్తే అసలు ప్రశ్న మొదలవుతుంది.

విపక్షాల నుండి వస్తున్న ఆరోపణలు సామాన్యమైనవి కావు. బీజేపీకి పోలు కాని మైనారిటీ, ఎస్సీ ఓటర్లనే లక్ష్యంగా చేసుకొని వారి పేర్లు జాబితా నుండి తొలగిస్తున్నారని విపక్షాలు బాహాటంగా ఆరోపిస్తున్నాయి. బెంగాల్‌లో 90 లక్షల ఓట్ల తొలగింపు అత్యంత వివాదాస్పదంగా మారింది. ఒక్క రాష్ట్రంలో 90 లక్షల మంది ఓటర్ల పేర్లు తుడిచిపెట్టుకుపోవడం అంటే అది కేవలం పరిపాలనా పొరపాటు కాదు. అది ప్రజాస్వామ్య హత్య. అత్యంత ఆందోళనకరమైన అంశమేమిటంటే ఈ తొలగింపులకు రాజ్యాంగబద్ధమైన సంస్థలనే వాడుకుంటున్నారన్న ఆరోపణ. ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగ సంస్థ నిష్పక్షపాతంగా, నిర్భీతిగా పని చేయాల్సిన స్థానంలో అది రాజకీయ ప్రయోజనాలకు పనిముట్టు అవుతోందని విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సావర్కర్, గోల్వాల్కర్ సిద్ధాంతాల ప్రకారం ముస్లింలకు ఓటు హక్కు నిరాకరించడం, వారిని ద్వితీయ శ్రేణి పౌరులుగా ఉంచడం ఇది మన రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం. భారత రాజ్యాంగం మతం ఆధారంగా వివక్షను నిషేధించింది. ఆర్టికల్ 326 స్పష్టంగా చెప్పింది ప్రతి పౌరుడికీ ఓటు హక్కు ఉంటుందని. బెంగాల్‌లో ఓటర్ల తొలగింపు జరిగిన వెంటనే బీజేపీ నేత సువేందో అధికారి “హిందూ ఓటర్లు, ముస్లిం ఓటర్లు” అంటూ విభజన రేఖ గీయడం యాదృచ్ఛికం కాదు. ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన ప్రమాదకర ప్రకటన. భారత పౌరులను మత ప్రాతిపదికన విభజించడం రాజ్యాంగ విరుద్ధం, నైతిక విరుద్ధం, మానవత్వ విరుద్ధం.

పద్దెనిమిదవ శతాబ్దంలో మహా తత్వవేత్త జాన్–జాక్ రూసో చాలా స్పష్టంగా చెప్పారు. పాలనలో మెజారిటీ, మైనారిటీగా ప్రజలను విభజించకూడదు. సమిష్టి సంకల్పం ఆధారంగా పాలన సాగాలి. ప్రతి పౌరుడి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాజ్యం పని చేయాలి. మెజారిటీ సంఖ్యాబలం ఉంటే మైనారిటీ హక్కులను హరించవచ్చు అనే భావన నిజమైన ప్రజాస్వామ్యానికి శత్రువు. శతాబ్దాల క్రితం చెప్పిన ఆ మాటలు నేటి భారతదేశానికి అద్దం పడుతున్నాయి. పాలన అనేది కేవలం 51 శాతం మందికి మాత్రమే కాదు 100 శాతం పౌరులకూ న్యాయం చేయాలి. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే మొదటి ప్రక్రియ ప్రజలు ఓటింగ్‌లో పాల్గొనడం. ఆ హక్కును ఏ పౌరుడికైనా కులం, మతం, వర్గం పేరిట నిరాకరించడం రాజ్యాంగ ద్రోహం. ఓటరు జాబితా శుద్ధి అవసరమే. కానీ ఆ శుద్ధి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలి. తొలగించిన ప్రతి ఓటుకూ కారణం చెప్పాలి. ప్రభావిత పౌరుడికి న్యాయమైన అభ్యంతరాల అవకాశం ఉండాలి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ గర్వపడటానికి అర్హత ఉంది. కానీ ఆ గర్వం నిలవాలంటే ప్రతి పౌరుడి ఓటు సురక్షితంగా ఉండాలి. ఎన్నికల సంఘం రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా నిలవాలి. పాలకులు రాజ్యాంగ విలువలను గౌరవించాలి. హిందూ ఓటు, ముస్లిం ఓటు అని కాదు భారతీయుడి ఓటు. అది కొల్లగొట్టబడటం సహించే సమాజం ప్రజాస్వామ్యానికి అర్హత కోల్పోతుంది. నేడు మైనారిటీ ఓటు అయినా, రేపు మీ ఓటు కావచ్చు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం అందరి బాధ్యత ఇది కేవలం ఒక పార్టీ పోరాటం కాదు, ఇది భారత భవిష్యత్తు పోరాటం.

# ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఆకాంక్ష

**1956 ఫిబ్రవరిలో జరిగిన పెద్దమనుషుల ఒప్పందం పదేళ్లు గడవకముందే తుత్తునియలైంది. తెలంగాణకు ఇచ్చిన హామీలు నీటి మూటలని తేలిపోవడంతో, ఆ ప్రాంతపు నిరుద్యోగులు, ఉద్యోగులు మరియు విద్యార్థుల్లో అసంతృప్తి సెగలు పుట్టాయి. ఆ సెగ 1969లో ఒక మహా ఉద్యమంగా మారి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను దేశవ్యాప్తం చేసింది. ఇది కేవలం ఒక ఆందోళన కాదు, వలస పాలనపై తెలంగాణ సమాజం ప్రకటించిన యుద్ధం. ఆ ఒప్పందానికి రాజ్యాంగ బద్ధత లేదు. ఒప్పందం ఎలా వుండాలి ఎలా రాజ్యాంగంలో చేర్చాలి అని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను సంప్రదించ లేదు.**



### ఉద్యమ మూలాలు - ఉల్లంఘనల పరంపర

తెలంగాణ ప్రాంత మిగులు నిధులను ఆంధ్ర ప్రాంత ప్రాజెక్టులకు మళ్లించడం, ముల్కీ నిబంధనలను తుంగలో తొక్కి వేలాది మంది సీమాంధ్రులను తెలంగాణ ఉద్యోగాలలో నియమించడం ఈ ఉద్యమానికి ప్రధాన కారణాలు. 1969 జనవరిలో ఖమ్మం జిల్లాలో అన్నబత్తుల రవీంద్రనాథ్ అనే విద్యార్థి చేపట్టిన నిరాహార దీక్షతో ఉద్యమ జ్వాల మొదలైంది. “తెలంగాణ రక్షణలు అమలు కావాలి” అనే డిమాండ్ నుండి “ప్రత్యేక తెలంగాణే శరణ్యం” అనే నినాదం వైపు ఉద్యమం మళ్లింది.

ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రిగా నీలం సంజీవ రెడ్డి హైదరాబాద్ రాష్ట్ర లో ఉర్దూ మీడియంలో చదివిన వారిని ఐదవ తరగతి తెలుగు పరీక్ష పెట్టి అది ఫేలయ్యారని వేలాది మందిని ఉద్యోగాల నుండి తొలిగించా సీమాంధ్ర ప్రాంతం వారిని తీసుకున్నారు. తెలంగాణలో జీతాలు ఎక్కువన్నాయని తగ్గించారు. సీమాంధ్రులను నియమించారు. తగ్గించి జీతాలపై దశాబ్దాలు కోర్టులో కేసులు నడిచాయి.

విద్యార్థుల త్యాగం - 369 మంది బలిదానాలు

1969 ఉద్యమం ప్రధానంగా విద్యార్థి లోకం భుజస్కంధాలపై సాగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈ ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారింది. అప్పటి కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వం ఉద్యమాన్ని అణచివేయడానికి పోలీసు బలగాలను ప్రయోగించింది. పోలీసు కాల్పుల్లో సుమారు 369 మంది విద్యార్థులు, యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ బలిదానాలు తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేశాయి. అమరుల స్మృత్యర్థం హైదరాబాద్‌లోని గన్ పార్క్ వద్ద నిర్మించిన ‘అమరవీరుల స్తూపం’ నేటికీ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచింది.

### రాజకీయ పరిణామాలు - తెలంగాణ ప్రజా సమితి

తెలంగాణ రాష్ట్రం కోసం కొండలా లక్ష్మణ్ బాపూజీ మంత్రి పదవికి రాజీనామా చేశారు. జె ఈశ్వరీ బాయి, టిఎన్ సదాలక్ష్మి శాసన సభ్యత్వాకి రాజీనామా చేశారు. కాంగ్రెస్‌లో వుంటూనే ఉద్యమించారు.

వీరికి సమాంతరంగా ‘తెలంగాణ ప్రజా సమితి’ ఏర్పడింది. మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో ఈ సంస్థ రాజకీయ పోరాటాన్ని ఉధృతం చేసింది. ఆ గాలిని ఎదుర్కొని 1971 లోక్‌సభ ఎన్నికల్లో TPS అత్యధిక స్థానాలను గెలుచుకోవడం ద్వారా తెలంగాణ ప్రజల తీర్పు ఏమిటో స్పష్టం చేసింది. అయితే, తదనంతర రాజకీయ పరిణామాల్లో ఈ ఉద్యమం నీరుగారి పోయింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘అష్ట సూత్రాల పథకం’, ‘పంచ సూత్రాల పథకం’ మరియు ‘ఆరు సూత్రాల పథకం’ తెలంగాణకు పూర్తి న్యాయం చేయడంలో విఫలమయ్యాయి.

### విమర్శనాత్మక విశ్లేషణ: ఒక అసంపూర్ణ విప్లవం

1969 ఉద్యమం తెలంగాణ ప్రజల ఐక్యతను చాటిచెప్పినప్పటికీ, రాజకీయ నాయకత్వ లోపం వల్ల లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. ఢిల్లీ పాలకుల వ్యూహాలకు, సీమాంధ్ర పాలకుల ప్రలోభాలకు లోనై ఉద్యమ నాయకత్వం రాజీ పడటం తెలంగాణ సమాజానికి పెద్ద దెబ్బ. కానీ, ఈ ఉద్యమమే తెలంగాణ ప్రజల్లో “మనం విడిగా ఉంటేనే మనకు మనుగడ” అనే బలమైన రాజకీయ చైతన్యాన్ని నాటింది.

నేటి తరం యువత 1969 ఉద్యమాన్ని ఒక పాఠంగా చదవాలి. ఒక గొప్ప ప్రజా ఉద్యమం రాజకీయ స్వార్థం వల్ల ఎలా దారి తప్పుతుందో, అదే సమయంలో ఆ ఉద్యమం నాటిన విత్తనాలే భవిష్యత్తులో మలిదశ ఉద్యమానికి ఎలా పునాదులయ్యాయో అర్థం చేసుకోవాలి. 369 మంది అమరుల ఆశయం 2014లో నెరవేరినా, ఆ పోరా ట స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉంది. 1969 ఉద్యమం అణచివేయబడినప్పటికీ, అది తెలంగాణ అస్తిత్వ కాంక్షను చంపలేకపో యింది. ఆ తర్వాత వచ్చిన జీవో 610 ఉల్లంఘనలు, నీటి పంపిణీలో అన్యాయాలు మళ్లీ తెలంగాణను పోరాట పథం వైపు నడిపించాయి.



- బి ఎస్ రాములు
సామాజిక తత్వ వేత్త
ఫో: 8331966987

# డ్రాగన్ డీల్

## ట్రంప్ పర్యటనతో మారనున్న ప్రపంచ వాణిజ్య సమీకరణలు




ప్రపంచ రాజకీయ యవనికపై మరో ఉత్కంఠభరిత ఘట్టం ఆవిష్కృతమైంది. అగ్రరాజ్యం అమెరికా, ఎదుగుతున్న శక్తి చైనా ఈ రెండింటి మధ్య గత కొంతకాలంగా సాగుతున్న శీతల యుద్ధం ఒక్కసారిగా బీజింగ్ వేదికగా వేడెక్కింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా పర్యటన కేవలం ఒక దౌత్యపరమైన విందు వినోదం కాదు.ఇది రెండు ఆర్థిక వ్యవస్థల భవిష్యత్తును నిర్ణయించే ఒక భారీ జూదం. సుంకాల పోరుతో అతలాకుతలమైన అంతర్జాతీయ విపణిలో, ఈ పర్యటన కొత్త ఆశలు చిగురింపజేసిందా లేక మరో వినాశకర వ్యూహానికి తెరలేపిందా? అనే కోణంలో లోతైన విశ్లేషణ ఇది.ట్రంప్ తన మార్కు దూకుడుతో చైనాపై ఏకంగా 145 శాతం దిగుమతి సుంకాలు విధించి డ్రాగన్‌ను ఉక్కిరిబిక్కిరి చేశారు. ప్రతిగా చైనా కూడా 125 శాతం సుంకాలతో అమెరికాను సవాల్ చేసింది. కానీ, బీజింగ్ గడ్డపై అడుగుపెట్టిన ట్రంప్ శైలిలో మార్పు కనిపించింది. ఇది కేవలం దౌత్యం కాదు, ఒక పక్కా వ్యాపారవేత్త మాదిరిగా తన దేశ ప్రయోజనాల కోసం ఆయన సాగించిన మాస్టర్ క్లాస్ బేరసారాలు .అమెరికాకు ఈ పర్యటన ఒక రకంగా రాజకీయ సంజీవని. ట్రంప్ సర్కారు ఈ పర్యటన ద్వారా తన ఓటు బ్యాంకుకు స్పష్టమైన సంకేతాలు పంపింది.రైతులకు, వ్యాపారులకు ఊరట సోయాబీన్, గోధుమలు, ఆటోమొబైల్ మరియు బోయింగ్ విమానాల ఎగుమతులపై చైనా విధిస్తున్న ఆంక్షలను సడలించేలా ఒప్పందం కుదుర్చుకోవడం అమెరికా ఆర్థిక రంగానికి పెద్ద ఊరట.ఇది ఎన్నికల స్టంట్ 2026 మధ్యంతర ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో, చైనాను చర్చల మేజా వద్దకు రప్పించాను అని చెప్పుకోవడానికి ట్రంప్‌కు ఇది ఒక బలమైన అస్త్రం. ఫెంటనైల్ మాదకద్రవ్యాల సరఫరా నియంత్రణపై చైనా నుండి హామీ రాబట్టడం, అమెరికా మేధో సంపత్తి చౌర్యాన్ని అరికట్టడం వంటి అంశాల్లో మొక్కుబడి హామీలైనా లభించడం అమెరికా గెలుపుగానే భావించాలి.చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఈ పర్యటనను తనదైన శైలిలో మలుచుకున్నారు. ప్రపంచ దేశాల ముందు చైనా ఒక బలహీన దేశం కాదని, ట్రంప్ వంటి కరుడుగట్టిన నేత కూడా తమ వద్దకే వచ్చి చర్చలు జరపాల్సి వచ్చిందని చాటిచెప్పారు. సుంకాల దెబ్బకు చైనాలోని తయారీ రంగాలు కుదేలయ్యాయి. కర్మాగారాల్లో లే–ఆఫ్‌లు పెరిగాయి. ఇప్పుడు సుంకాల తగ్గింపు ప్రతిపాదన వల్ల చైనా ఆర్థిక వ్యవస్థ మళ్ళీ ఊపిరి పీల్చుకునే అవకాశం కలిగింది.ఆగ్నేయాసియా, ఆఫ్రికా దేశాల దృష్టిలో చైనా పరపతి పెరిగింది. అగ్రరాజ్యంతో సమానంగా తాము చర్చలు జరపగలమని నిరూపించుకున్నారు. ఈ చర్చల ద్వారా వివిధ దేశాలకు చేకూరిన ప్రయోజనాల శాతం ఇలా ఉంది.ట్రంప్ చైనా పర్యటన వల్ల వివిధ దేశాలకు మరియు ప్రాంతాలకు లభించిన ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ దౌత్య పోరాటంలో అమెరికా 72% ప్రయోజనంతో అగ్రస్థానంలో నిలిచింది.ముఖ్యంగా భారీగా విధించిన సుంకాల తగ్గింపు ద్వారా తమ దేశ ఎగుమతిదారులకు ఊరటనివ్వడంతో పాటు, ట్రంప్ తన రాజకీయ పలుకుబడిని (మైలేజ్) పెంచుకోవడంలో విజయవంతమయ్యారు. మరోవైపు, చైనా 65% ప్రయోజనాన్ని పొందింది, అమెరికా విధిస్తున్న ఆర్థిక ఆంక్షల నుండి కొంత ఉపశమనం పొందడం ద్వారా తన దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరపరుచుకోవడమే కాకుండా, అంతర్జాతీయ వేదికపై తన ప్రతిష్టను నిలబెట్టుకోగలిగింది. భారతదేశం విషయానికి వస్తే 55% ప్రయోజనం చేకూరినట్లు కనిపిస్తోంది, ఎందుకంటే అగ్రరాజ్యాల మధ్య మారుతున్న వాణిజ్య సమీకరణల వల్ల ప్రపంచ సరఫరా గొలుసులో (రాబజూజూశ్రీఎ జష్ఘుఆఅ) భారత్‌కు కొత్త అవకాశాలు వచ్చే సూచనలు ఉన్నాయి. ఇక మొత్తం ప్రపంచం 48% మేర ప్రయోజనం పొందింది.దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గడం వల్ల అంతర్జాతీయ మార్కెట్ అస్థిరత నుండి స్వల్ప ఉపశమనం లభించిందని చెప్పవచ్చు. అమెరికా తన సుంకాలను 145% నుండి 30%కి తగ్గించే ప్రతిపాదన చేయగా, చైనా 125% నుండి 10%కి తగ్గించడానికి అంగీకరించింది. వాణిజ్య యుద్ధానికి 90 రోజుల పాటు విరామం ప్రకటించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) అభివృద్ధిలో పరస్పర సహకారంపై ప్రాథమిక చర్చలు జరిగాయి.పర్యటన ముగిసినా కొన్ని చిక్కుముడులు అలాగే ఉన్నాయి. తైవాన్ అంశంపై చైనా వెనక్కి తగ్గలేదు, అమెరికా కూడా తన పట్టు వదలలేదు. టెక్నాలజీ ఎగుమతులపై ఆంక్షలు కొనసాగుతుండటం, చైనా మిలటరీ విస్తరణ వేగవంతం కావడం భవిష్యత్తులో మళ్ళీ ఉద్రిక్తతలకు దారితీయవచ్చు. 90 రోజుల తర్వాత పరిస్థితి మళ్ళీ మొదటికి వస్తుందా అన్న భయం ప్రపంచ దేశాల్లో నెలకొంది.అమెరికా చైనా మధ్య రాజీ కుదిరితే అది భారత్‌కు ఒక రకంగా ఇబ్బందికరమే. ‘జష్ట్రఅఋ ్రాశ్రీబం ాఅవ’ వ్యూహంతో భారత్‌కు రావాల్సిన పెట్టుబడులు మళ్ళీ చైనా వైపు మళ్ళే ప్రమాదం ఉంది. చైనా వస్తువులు చౌకగా అమెరికా మార్కెట్లో కి వస్తే భారతీయ తయారీ రంగానికి గట్టి పోటీ ఎదురవుతుంది.ఈ పర్యటన ఒక అద్భుతమైన రాజకీయ ప్రదర్శన. ఇద్దరు నేతలూ తమ దేశాల్లో మేమే గెలిచాం అని డబ్బా కొట్టుకుంటున్నారు. ట్రంప్ తన దేశంలో హీరోగా నిలవాలనుకుంటే, షీ తన దేశ పరువును కాపాడుకున్నారు. కానీ నిజమైన విజేత ఎవరు?ఈ ఒప్పందం ఒక శాశ్వత శాంతి కాదు, కేవలం ఒక వ్యూహాత్మక విరామం మాత్రమే. అమెరికా తన ఆర్థిక ఆధిపత్యాన్ని కాపాడుకోవాలని చూస్తుంటే, చైనా తన ఉనికిని చాటుకోవాలని తాపత్రయపడుతోంది. ఏది ఏమైనా, సామాన్య వినియోగదారుడికి వస్తువుల ధరలు తగ్గడం, ప్రపంచ మార్కెట్లు కొంచెం స్థిరపడటం అనేవి ఈ పర్యటన వల్ల కలిగిన తక్షణ శుభపరిణామాలు. అయితే, ఈ 90 రోజుల విరామం తర్వాత జరిగే అసలైన గేమ్ కోసం ప్రపంచం సిద్ధంగా ఉండాలి. ట్రంప్ చైనా పర్యటన ఇద్దరు బలమైన వ్యక్తుల మధ్య జరిగిన బల ప్రదర్శన. ఇందులో గెలుపు ఓటముల కంటే, ప్రపంచ గమనాన్ని మార్చగల శక్తివంతమైన నిర్ణయాలే కీలకం!

డా. సూర్యదేవర రామకృష్ణ,
9490754169

# ఉపాధి పెరిగినా... వేతనాలు, నాణ్యత పెరగాలి

నిన్నటి సంచిక తరువాయి

పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2025 మరో ముఖ్యమైన విషయాన్ని కూడా సూచిస్తోంది. ఉపాధి పెరుగుతున్నప్పటికీ, వేతనాల నాణ్యతపై స్పష్టమైన మెరుగుదల కనిపించడం లేదు. అనేక మంది తక్కువ వేతనాలతో అసంఘటిత రంగాల్లోనే కొనసాగుతున్నారు. క్రమబద్ధ జీతభత్యాల ఉద్యోగాల్లో చేరుతున్న వారి శాతం పరిమితంగానే ఉంది. గ్రామీణ మహిళల్లో కేవలం 9.3% మందికే క్రమబద్ధ ఉద్యోగాలు ఉండటం దీనికి ఉదాహరణ.

భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆ లక్ష్యాన్ని సాధించాలంటే యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించడం అత్యవసరం. కేవలం ఉద్యోగాల సంఖ్య పెరగడం సరిపోదు; స్థిరమైన ఆదాయం, సామాజిక భద్రత, నైపుణ్య అభివృద్ధి అవకాశాలు కలిగిన ఉద్యోగాలు అవసరం. మహిళల కార్మిక భాగస్వామ్యం పెరగకుండా దేశ ఆర్థిక సామర్థ్యం పూర్తిస్థాయిలో వినియోగించబడదు.

భవిష్యత్తులో భారత కార్మిక మార్కెట్‌ను బలోపేతం చేయాలంటే విద్యా వ్యవస్థను ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మార్చాలి. పరిశ్రమల అవసరాలకు సరిపడే నైపుణ్య శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ సామర్థ్యాల అభివృద్ధి కీలకం. అదే సమయంలో మహిళలకు భద్రతాయుత ఉద్యోగ వాతావరణం, సమాన వేతనాలు, ప్రసూతి సౌకర్యాలు, పని–కుటుంబ సమతుల్యతకు అనుకూల విధానాలు అవసరం.

పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2025 గణాంకాలు భారతదేశంలో ఉపాధి రంగం ముందుకు సాగుతున్నప్పటికీ, ఇంకా అనేక నిర్మాణాత్మక సమస్యలు కొనసాగుతున్నాయని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా పట్టణ మహిళలు, చదువుకున్న యువత, అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లు దేశ భవిష్యత్తు ఆర్థిక దిశను నిర్ణయించే అంశాలుగా మారనున్నాయి.

భారతదేశ ఆర్థికాభివృద్ధి కథలో ఉపాధి రంగం అత్యంత కీలకమైన అధ్యాయంగా నిలుస్తోంది. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2025 నివేదిక వెల్లడించిన గణాంకాలు ఒకవైపు ఉపాధి అవకాశాల పెరుగుదలను చూపిస్తుండగా, మరోవైపు ఆ ఉపాధి నాణ్యత, స్థిరత్వం, సమానత్వంపై తీవ్రమైన ప్రశ్నలను కూడా ముందుకు తెస్తున్నాయి. దేశం ప్రపంచంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా గుర్తింపు పొందుతున్న సమయంలో, ఉద్యోగ రంగంలోని అసమానతలు భవిష్యత్తు అభివృద్ధిపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది.

భారతదేశంలో యువ జనాభా ప్రపంచంలోనే అత్యధికంగా ఉంది. ఈ యువశక్తి సరైన దిశలో ఉపయోగించబడితే దేశ ఆర్థిక వ్యవస్థకు అపారమైన బలం లభిస్తుంది. కానీ అదే యువత నిరుద్యోగితతో బాధపడితే అది ఆర్థిక వ్యవస్థకు భారంగా మారుతుంది. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే గణాంకాల్లో కనిపిస్తున్న 15--29 సంవత్సరాల



యువత నిరుద్యోగిత రేటు 9.9% దేశానికి ఒక హెచ్చరిక సంకేతం. ముఖ్యంగా పట్టణ యువ మహిళల్లో 18.9% నిరుద్యోగిత ఉండటం భారత సమాజంలో ఇంకా కొనసాగుతున్న లింగ అసమానతలను స్పష్టంగా చూపిస్తోంది.

పట్టణ భారతదేశం అభివృద్ధి, సాంకేతికత, డిజిటలీకరణ, ఆధునిక జీవన విధానాలకు ప్రతీకగా నిలుస్తున్నప్పటికీ, మహిళలకు సమాన ఉపాధి అవకాశాల విషయంలో మాత్రం వెనుకబడి ఉంది. అనేక విద్యావంతులైన మహిళలు కుటుంబ బాధ్యతలు, భద్రతా సమస్యలు, ఉద్యోగ ప్రదేశాల్లో వివక్ష కారణంగా ఉద్యోగ రంగం నుంచి దూరమవుతున్నారు. మహిళల భాగస్వామ్యం పెరగకుండా భారత ఆర్థిక వ్యవస్థ పూర్తి సామర్థ్యాన్ని అందుకోలేదు. ఎందుకంటే మహిళల ఆర్థిక భాగస్వామ్యం పెరిగితే కుటుంబ ఆదాయం పెరుగుతుంది, పిల్లల విద్యా స్థాయి మెరుగుపడుతుంది, ఆరోగ్య పరిస్థితులు మెరుగవుతాయి, సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది.

గ్రామీణ భారతదేశంలో మహిళల ఉపాధి పెరుగుదల ఒక సానుకూల సంకేతంగా కనిపించినప్పటికీ, ఆ ఉపాధి ప్రధానంగా తక్కువ ఆదాయం కలిగిన అసంఘటిత రంగాల్లోనే కేంద్రీకృతమై ఉంది. వ్యవసాయం, పశుపోషణ, కుటుంబ ఆధారిత పనులు, చిన్న స్థాయి ఉత్పత్తి కార్యకలాపాలు మహిళల ఉపాధికి ఆధారంగా ఉన్నాయి. ఈ రంగాల్లో పనిచేసే మహిళలకు సామాజిక భద్రత, పింఛన్, ఆరోగ్య బీమా, స్థిరమైన ఆదాయం వంటి ప్రయోజనాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఫలితంగా మహిళల ఆర్థిక స్వావలంబన పరిమితంగానే ఉంటుంది.

విద్యావంతుల నిరుద్యోగిత మరో పెద్ద సవాలుగా మారింది. దేశంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న యువత సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఇంజినీరింగ్, నిర్వహణ విద్య, పట్టభద్ర విద్య, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విద్య రంగాల్లో లక్షలాది మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం బయటకు వస్తున్నారు. కానీ పరిశ్రమలు అందరికీ తగిన ఉద్యోగాలు కల్పించలేకపోతున్నాయి. విద్యా వ్యవస్థలో బోధిస్తున్న నైపుణ్యాలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల మధ్య అంతరం పెరుగుతోంది. దీనివల్ల చదువుకున్న యువత ఉద్యోగాల కోసం సంవత్సరాల పాటు ప్రయత్నించాల్సి వస్తోంది.

భారతదేశంలో ఉపాధి నిర్మాణం అసంఘటిత రంగం ఆధిపత్యంలో కొనసాగుతోంది. చిన్న వ్యాపారాలు, ఒప్పంద పనులు, దినసరి కూలి, డిజిటల్ వేదికల ఆధారిత ఉద్యోగాలు పెరుగుతున్నాయి. డిజిటల్ వేదికల ద్వారా ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తున్నప్పటికీ, ఆ ఉద్యోగాల్లో స్థిరత్వం తక్కువగా ఉంది. ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ వేతనాలు, ఆరోగ్య భద్రతా ప్రయోజనాల లేమి కార్మికుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెడుతున్నాయి.

దేశ ఆర్థిక విధానాల్లో తయారీ రంగానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. చైనా, దక్షిణ కొరియా, వియత్నాం వంటి దేశాలు భారీ స్థాయిలో తయారీ పరిశ్రమలను అభివృద్ధి చేసి లక్షలాది ఉద్యోగాలు సృష్టించాయి. భారతదేశం కూడా “మేక్ ఇన్ ఇండియా”, “ఆత్మనిర్భర్ భారత్”, “డిజిటల్ ఇండియా” వంటి కార్యక్రమాల ద్వారా పరిశ్రమల విస్తరణకు ప్రయత్నిస్తోంది. అయితే ఆ ప్రయత్నాల ఫలితాలు గ్రామీణ యువత, మహిళలు, మధ్యతరగతి చదువుకున్న నిరుద్యోగులకు చేరే విధంగా విధానాలు రూపుదిద్దుకోవాలి.

నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు కూడా మరింత సమర్థవంతంగా అమలు కావాలి. కేవలం ధ్రువపత్రాలు ఇవ్వడం సరిపోదు. పరిశ్రమలకు అవసరమైన ప్రాయోగిక శిక్షణ, డిజిటల్ పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సు, గణాంక విశ్లేషణ, స్వయంచాలకీకరణ, యాంత్రిక మానవ సాంకేతికత వంటి ఆధునిక రంగాల్లో యువతను తీర్చిదిద్దాలి. గ్రామీణ ప్రాంతాల్లోనూ డిజిటల్ మౌలిక వసతులు పెంచి యువతకు ఆన్‌లైన్ ఉపాధి అవకాశాలు అందించాలి.

భవిష్యత్తులో భారత ఉపాధి రంగాన్ని ప్రభావితం చేసే ప్రధాన అంశాలలో సాంకేతిక మార్పులు ఒకటి. స్వయంచాలకీకరణ పెరుగుతున్న కొద్దీ సంప్రదాయ ఉద్యోగాలు తగ్గే అవకాశం ఉంది. బ్యాంకింగ్, చిల్లర వ్యాపారం, తయారీ రంగాల్లో యంత్రాల వినియోగం పెరుగుతోంది. దీనివల్ల తక్కువ నైపుణ్యం కలిగిన ఉద్యోగాలు తగ్గవచ్చు. అదే సమయంలో కొత్త రకాల సాంకేతిక ఉద్యోగాలు కూడా వస్తాయి. కాబట్టి విద్యా

మిగితా తరువాయి సంచికలో..



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# ‘సంక్షోభమా లేక అవకాశమా?’

## అనిశ్చితి నడుమ భారత ఆర్థిక భవిష్యత్తు

2026 ప్రారంభంలో భారత ఆర్థిక వృద్ధి అంచనాలు 6.8–7.2 శాతం మధ్య ఉన్నాయి. కానీ ఇరాన్‌పై దాడి తర్వాత పరిస్థితి పూర్తిగా మారింది. ముడి చమురు ధరలు పెరిగి, రూపాయి విలువ 85 నుంచి 96కు పడిపోయింది. మూడీస్ వంటి సంస్థలు 2026 వృద్ధి రేటును 6 శాతానికి తగ్గించాయి. అయినా 2025–26లో వాస్తవ జీడీపీ వృద్ధి 7.6 శాతంగా నమోదైంది. ఇంధన ధరలు, ప్రపంచ వాణిజ్య అనిశ్చితులు 2026–27లో సవాళ్లు సృష్టించనున్నాయి. ఇది సంక్షోభమా? లేక అవకాశమా? ప్రభుత్వం ముందున్న దారి ఇక్కడే ఉంది.

### రూపాయి బలహీనతను అవకాశంగా మార్చుకోవాలి.

డాలర్‌తో రూపాయి విలువ తగ్గడం ఎగుమతులకు ప్రయోజనకరం. భారతీయ ఉత్పత్తులు పోటీతత్వం పొందాయి. ఎగుమతి రంగాన్ని ప్రోత్సహించడం, విదేశీ కంపెనీలకు తయారీ యూనిట్లు ఆకర్షించడం ద్వారా ‘చైనా+1’ వ్యూహాన్ని బలోపేతం. ఉత్పాదకత, నైపుణ్యాలు, లాజిస్టిక్స్‌లో సుధారణలు అవసరం.

### ఇంధన ఆధారపడటం తగ్గించాలి.

దిగుమతి చమురు, గ్యాస్ బిల్లు భారత ఆర్థిక వ్యవస్థపై భారం. సౌర పంపులు, ఎలక్ట్రిక్ వాహనాలు, జీవ ఇంధనాలను త్వరగా ప్రోత్సహించాలి. రష్యా నుంచి రూపాయల్లో దీర్ఘకాలిక చమురు ఒప్పందాలు చేసుకోవాలి. చమురు, బంగారం, ఎరువులు, వంటనూనె, ఎలక్ట్రానిక్స్ – ఈ ఐదు వస్తువుల దిగుమతులే మొత్తం దిగుమతుల్లో సగం కంటే ఎక్కువ. వీటిని తగ్గించడం ద్వారా విదేశీ మారకపు నిల్వలను రక్షించవచ్చు. ద్రవ్యోల్బణం నియంత్రణ కీలకం. దిగువ మధ్య తరగతి, పేదల వినియోగ సామర్థ్యం కాపాడటానికి నగదు బదిలీలు, సబ్సిడీలు కొనసాగించాలి. ప్రీమియం వినియోగం, బలమైన స్టాక్ మార్కెట్లు సంపన్ను ల వినియోగాన్ని పెంచుతున్నాయి. చిన్న చిన్న విధాన మార్పులు కూడా డిమాండ్‌ను ఉత్తేజపరచగలవు.

### నిరుద్యోగం - అతి పెద్ద సవాల్.

2026లో యువత నిరుద్యోగిత 15%, గ్రాడ్యుయేట్లలో 33 శాతం, మొత్తం గ్రాడ్యుయేట్లలో 40 శాతం ఉపాధి లేకుండా ఉన్నారు. 15–29 సంవత్సరాల మధ్య 367 మిలియన్ యువకులు ఉన్న భారత్‌కు ఇది భారీ జనాభా డివిడెండ్. కానీ విద్యా–నైపుణ్యాలు, ఉద్యోగాల మధ్య అంతరం పెరుగు తోంది. ప్రతి సంవత్సరం 50 లక్షల గ్రాడ్యుయేట్లు మార్కెట్‌లోకి వస్తున్నారు. 2030 నాటికి ఈ అవకా శం కోల్పోతే తిరిగి రాదు. నైపుణ్య అభివృద్ధి, మీవీజులు, స్టార్టప్‌లు, మాన్యుఫాక్చరింగ్‌పై ప్రత్యేక దృష్టి అవసరం.

### వాతావరణ మార్పు - తీవ్ర సవాల్.

ప్రపంచంలో అత్యంత వేడి 100 నగరాల్లో 98 భారత్‌లోనే. విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో పెరిగి గ్రిడ్‌పై ఒత్తిడి పెరిగింది. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయం దెబ్బతింటోంది. 2025లో తీవ్ర వాతావరణ ఘటనలు వేలాది ప్రాణాలు బలి తీసుకున్నాయి. ఆకుపచ్చ ఇంధనాలు, స్థిరమైన వ్యవసాయం, నీటి నిర్వహణపై పెట్టుబడులు పెంచాలి. తెలంగాణ నగరీకరణలో (50.08%) దేశ సగటును (36.01%) దాటింది. ాా× వంటి సాంకేతికతలు నిర్మాణ అనుమతులను వేగవంతం చేస్తున్నాయి. అమెజాన్ వంటి ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో తెలుగు రాష్ట్రాల విక్రేతలు 75 వేలకు పైగా ఉన్నారు. అయినా నిరుద్యోగం, విదేశాల వలసలు కొనసాగుతున్నాయి. స్థానిక ఉపాధి అవకాశాలు సృష్టించడం అత్యవసరం. ప్రపంచీకరణ అనిశ్చితులు, యుద్ధాలు, వాతావరణ మార్పులు మధ్య భారత్ కీలక మలుపులో ఉంది. 6 శాతం సురక్షిత వృద్ధితో సరిపెట్టుకోవాలా? లేక బోల్డ్ నిర్ణయాలతో 7 శాతం లక్ష్యంగా పయనించాలా? సరైన విధానాలు, దీర్ఘకాలిక దృక్పథం ఉంటే ఈ సంక్షోభాన్ని బంగారు అవకాశంగా మార్చవచ్చు. నేటి నిర్ణయాలు రేపటి భారత భవిష్యత్తును నిర్ణయిస్తాయి. సంక్షోభాన్ని అవకాశంగా మలచుకోవడమే ఏకైక మార్గం.

-డాక్టర్: కోలాహలం రామ్ కిశోర్

## గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**ఉర్కొండ, మే 14 (జనం సాక్షి) :** గ్రామాల అభివృద్ధి పై ప్రజా ప్రభుత్వం దృష్టి సారించిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి, రేవల్లి, గుడిగానిపల్లి గ్రామాలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, విద్యుత్ సరఫరా, మిషన్ భగీరథ తాగునీటి సదుపాయాలు, అంతర్గత రహదారులు, పారిశుధ్యం తదితర అంశాలను ఎమ్మెల్యే మరియు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. అలాగే గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పనులపై స్థానిక ప్రజలు, గ్రామ పెద్దల అభిప్రాయాలను సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల అవసరాలను గుర్తించి ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాలు

**గద్వాల నడిగడ్డ, మే 14 (జనం సాక్షి) :** ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం కేటీ దొడ్డి మండల కేంద్రంతోపాటు కొండాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రానికి ముందుగా తీసుకొచ్చిన రైతుల ధాన్యానికి నిబంధనల ప్రకారం తేమ వస్తే వెంటనే తూకం చేసి మిల్లులకు తరలించాలన్నారు. ముందు వచ్చిన రైతులకు కాకుండా వెనుక వచ్చిన వారి ధాన్యం కొనుగోలు చేయడం సరికాదన్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తికాగానే ఓపిఎంఎస్ కాకుంటే రైతులకు సకాలంలో డబ్బులు అందక ఇబ్బందులు పడతారన్నారు. కేంద్రం నిర్వహకులు, సంబంధిత అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్యాడి క్లీనర్స్ తో ధాన్యంను శుభ్రం చేయకుండా మిల్లులకు పంపిస్తే మిల్లర్లు అభ్యంతరాలు వ్యక్తం చేస్తారన్నారు. దొడ్డు,సన్నరకం ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. లారీలు,హమాలీల సమస్య ఈ కేంద్రాల వద్ద లేకపోవడంతో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ధాన్యం కుప్పలను పరిశీలించి నిర్దేశిత తేమ శాతం రాగానే తూకం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. లారీలలో సంబంధిత మిల్లులకు ధాన్యం పంపే క్రమంలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. వివిధ రిజిస్టర్ లను పరిశీలించి, ట్రక్ షీట్ వివరాల్లో తప్పిదాలు ఉండడంతో సరిచేసి పంపాలని, నిబంధనలను అతిక్రమిస్తే షోకాజు నోటీసులు జారీ చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం నందిన్నె అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్ వద్ద చేస్తున్న వాహనాల తనిఖీ విధానం, రిజిస్టర్ నిర్వహణ, ఆయా వాహనాల పత్రాల పరిశీలన తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇతర రాష్ట్రాల మొక్కజొన్న, వరి ధాన్యం రాకుండా చూడాలన్నారు. ప్రతి వాహనం యొక్క నంబర్, సరకు రవాణాకు సంబంధించిన బిల్లు నంబర్లు, సంబంధిత పత్రాల వివరాలను నిర్దేశిత రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. కేవలం జిరాక్స్ ప్రతులు తీసుకోవడం సరిపోదని, సంబంధిత పత్రాలను పూర్తిగా పరిశీలించి, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అవసరమైతే వాహన పత్రాల ఫోటోలు కూడా భద్రపరచాలని సూచించారు. చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు తెలుసుకొని బాధ్యతాయుతంగా పని చేసి, ప్రతి వాహనానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే చెక్‌పోస్ట్ వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు కేటీ దొడ్డి మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం జంగిల్ క్లియరెన్స్, ల్యాండ్ లెవెల్ పూర్తయినందున మొదట అకాడమిక్



బ్లాక్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఒప్పందం ప్రకారం ఏడాదిన్నరలో నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉందని, అందుకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని గుత్తేదారును ఆదేశించారు. అన్ని జిల్లాల్లో పాఠశాల భవనం ప్లాన్ ఒకే విధంగా ఉండటంతో ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో విద్యుత్ లైన్ మార్చాల్సి ఉందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. ఈ పర్యటనలో పౌర సరఫరాల శాఖ మేనేజర్ విమల, డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాస్, కేటీ దొడ్డి తహసిల్దార్ కరుణాకర్, ఎంపీడీవో రమణారావు, విద్యాశాఖ ఇంజనీర్ మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి రాజవర్ధన్ రెడ్డి, ఏపీఎం చంద్రశేఖర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రాల అభివృద్ధికి ప్రాధాన్యత

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 14 (జనం సాక్షి) :** ఉమ్మడి జిల్లాలో పర్యాటక, మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లియెన్నం శ్రీనివాస్ రెడ్డిలి తెలిపారు. మహబూబ్ నగర్ నగరం లోని పిల్లల మర్రిలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించబడినట్లు వెల్లడించారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా సుమారు రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయగా, అందులో భాగంగా ఈరోజు రూ.2 .5 కోట్ల వ్యయంతో పలు పనులకు శంకుస్థాపన నిర్వహించినట్లు తెలిపారు. మయూరి పార్క్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా ట్రెక్కింగ్ ట్రైల్స్, వ్యూ పాయింట్లు, టూరిస్టుల కోసం తాత్కాలిక కాటేజీల ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. ఫారెస్ట్ ఏరియా పరిమితులను దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు జరుగుతాయని ఆయన తెలిపారు. అలాగే కురుమూర్తి, మన్నెంకొండ, పిల్లమర్రి వంటి ముఖ్య ఆధ్యాత్మిక కేంద్రాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రధాన లక్ష్యమని అన్నారు. వచ్చే సంవత్సరం నిర్వహించనున్న కృష్ణ పుష్కరాల దృష్ట్యా జిల్లాలోని పురాతన దేవాలయాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు



వెల్లడించారు. ఈ నేపథ్యంలో సుమారు 150 పనులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ముఖ్యమంత్రికి సమర్పించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కూడా వాటిని ఆమోదిస్తూ జిల్లాలోని ప్రధాన దేవాలయాలన్నింటినీ అభివృద్ధి చేయాలని సూచించినట్లు తెలిపారు. మహబూబ్ నగర్ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా కార్యరూపంలో పనిచేస్తోందని, గతంలో ఉన్న లోటుపాట్లను సరిదిద్దుతూ వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ శ్రీమతి ఖుష్బూ గుప్తాలి, మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, 1 వ డివిజన్ కార్పొరేటర్ దేవ్లీ మేఘ్యానాయక్, కార్పొరేటర్లు ప్రశాంత్, రమేష్ రెడ్డి, తిరుమల వెంకటేష్, నాయకులు వర్ధ రవి, అశ్వాక్, హకీం, కాటం రాజు, జిల్లా పర్యాటక అధికారి జె రాజశేఖర్ రెడ్డి,టి.ఎస్.టి.డి. సి డి.ఈ పర్షవేది, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- జడ్చర్ల పత్తి మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం తనిఖీ
- రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం

**జడ్చర్ల, మే 14 (జనంసాక్షి) :** జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఖుష్బూ గుప్తా జడ్చర్ల మండలంలోని పత్తి మార్కెట్ యార్డును సందర్శించి, అక్కడ జరుగుతున్న మొక్కజొన్న కొనుగోలు, లోడింగ్, అన్ లోడింగ్, నిల్వ సామర్థ్యాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ఎ.సి.ఎస్, మార్క్ ఫెడ్, సహకార శాఖ అధికారులతో పాటు రైతులతో నేరుగా మాట్లాడారు. ఇప్పటివరకు ఎన్ని బస్తాలు కొనుగోలు చేశారు, ఇంకా ఎంత మేర కొనుగోలు చేయాల్సి ఉందనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మార్కెట్ యార్డులో సుమారు 40 వేల బస్తాలు కొనుగోలు చేసి తాత్కాలికంగా నిల్వ చేశామని, ఇంకా 30 వేల బస్తాల వరకు కొనుగోలు చేయాల్సి ఉందని అధికారులు కలెక్టరుకు వివరించారు. ఇప్పటికే సీరియల్ నంబర్ ప్రకారం టోకెన్లు జారీ చేశామని, మరో రెండు రోజుల్లో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తామని వారు తెలిపారు. లోడింగ్ మరియు అన్ లోడింగ్ పనులు త్వరగా పూర్తి చేసేందుకు అదనపు హమాలీలను నియమించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మార్కెట్ యార్డులో ఎక్కువ కాలం ఉంచకుండా, మహబూబ్



నగర్ పట్టణంలో మార్క్ ఫెడ్ అధికారులు గుర్తించిన గోదాములకు వెంటనే తరలించాలని ఆదేశించారు. ఇందుకోసం తగిన సంఖ్యలో లారీలు, ట్రక్కులను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి, రవాణా బాధ్యతలను పర్యవేక్షించాలని కోరారు. ముఖ్యంగా రైతులకు చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలని, గన్నీ బ్యాగుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అకాల వర్షాల ముప్పు ఉన్నందున ధాన్యం తడవకుండా రక్షించేందుకు తగినన్ని టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అంతకుముందు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ కూడా యార్డును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, మార్క్ ఫెడ్ డి.ఎం తహమీన, మార్కెట్ కార్యదర్శి సిరాజుద్దీన్, పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, తహసీల్దార్ నర్సింగ్‌రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# వరి, మొక్కజొన్న కోనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి



**మహేశ్వరం, మే 14 (జనంసాక్షి) :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వరి,మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. గురువారం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం నేదునూరు మోడల్ స్కూల్లో నిర్వహించిన జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ...వరి,మొక్కజొన్న నిల్వలో ఎటువంటి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని భద్రపరిచేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులను టార్పాలీన్ లను అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందించే వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే అన్ని రంగాలలో రాణించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు సమస్యలను ఎదుర్కొనే శక్తి ఉంటుందన్నారు. సమస్యలను పరిష్కరించే అవగాహన కూడా కలుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వెరీ క్వాలిఫై టీచర్స్ బోధన చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం,రెండు జతల యూనిఫామ్ కూడా అందించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు కలిసి పనిచేయడం వల్లనే ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన అందించి విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చాలన్నారు. గ్రామ స్థాయి పాలకవర్గం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి,ప్రభుత్వ పాఠశాలలో చేరేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, తహశీల్దార్ గోపాల్,ఎంఈవో నర్సింహ,పలు శాఖల అధికారులు, పలు గ్రామాల సర్పంచుల తదితరులు పాల్గొన్నారు.

# వరి సేకరణను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీను



**మద్దూరు, మే 14 (జనం సాక్షి) :** అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను గురువారం పిఎసిఎస్ మద్దూరు, మద్దూరు మండలం, ఐకెపి ధమ్ఘన్‌పూర్, ఎఫ్‌పిఓ చెన్నారం, కోస్గి మండలం పిఎసిఎస్ కోస్గి, పిఎసిఎస్ గుండుమల్, గుండుమల్ మండలం పర్యటించి రైతులతో మాట్లాడి, సరిగ్గా శుభ్రం చేసిన వరిని పిపిసిలకు తీసుకురావాలని వారికి సూచించారు. అలాగే రికార్డులను సరిచూసి, వరి సేకరణను వేగవంతం చేయాలని, వరి నిల్వలను వెంటనే తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, రైతులకు సకాలంలో ఎంఎస్‌పి చెల్లింపులు జరిగేలా ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని కూడా ఆదేశించారు. అంతేకాకుండా, శ్రీ ఇండ్స్ జాదవరావుపల్లి మరియు వెంకట సాయి పిబిఆర్ఎం కోస్గిని సందర్శించి, మిల్లు వద్ద వరి అన్‌లోడింగ్ ప్రక్రియను సమీక్షించాను. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, వరి వాహనాల నుండి సరుకును వేగంగా దించేందుకు హమాలీల సంఖ్యను పెంచాలని యాజమాన్యానికి సూచించారు.

## నాణ్యమైన విద్య ప్రభుత్వ బడిలోనే సాధ్యం




**వీపనగండ్ల, మే 14 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాళ్ల గ్రామంలో 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బండారు రాముడు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు డి రాధాకృష్ణ, జితేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడిలోని నాణ్యమైన విద్య ఉంటుందని విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల తమ పిల్లలను చేర్పిస్తే నాణ్యమైన విద్య, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని అన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో పాఠశాలలో నాణ్యమైన బోధన అన్నారు. తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలో తమ పిల్లలను చదివిస్తూ ఆర్థిక భారమైన అప్పుల పాలవుతున్నారని ఇది సమాజ శ్రేయస్సుకు మంచిది కాదని అన్నారు. ఉపాధ్యాయుల భరోసాతో నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బండి సాయి భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

**యాలాల, మే 14 (జనంసాక్షి) :** సిఐటియు తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో టీఎస్ ఎంహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహాబ్ సిఐటియు వికారాబాద్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ17 ఏళ్ల మైనర్ బాలికకు మద్యం తాగించి అత్యాచారానికి పాల్పడి ఓ యువత జీవితంతో చెలగాటమాడిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానులే అనేవిదంగా రాజ్యాంగబద్ధంగా పోలీసులు వ్యవహరించాలని చెప్పారు. బండి సాయి భగీరథ తన తండ్రి కేంద్ర హోంశాఖ మంత్రిగా ఉన్నాడనే అండదండతో తాను చదువుకున్న విద్యాసంస్థలలో ర్యాగింగ్ కు భౌతిక దాడులకు పాల్పడటం,మద్యం మత్తులో సహా విద్యార్థులపై అరాచకాలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయడమే కాకుండా తమను హనీ ట్రాప్ చేశారని కేసులు తప్పుదోవ పట్టించడానికి కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని విమర్శించారు. ఓ17 ఏళ్ల యువతీ తన నిండు భవిష్యత్తును పాడు చేస్తున్నాడని మొయినాబాద్ ఫామ్ హౌస్ లో తనకు మద్యం తాగించి మద్యం మత్తులో తనను నానా రకాల ఇబ్బందులు పెట్టారని తన తల్లితో కలిసి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుకి వస్తే పోలీసులు గంటల తరబడి నిరీక్షింపజేసి ఫిర్యాదు స్వీకరించారని చెప్పారు. తక్షణమే మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన సాయి భగీరథ పై ఫోక్సో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బేటి బచావో బేటి పడావో వంటి అనేక నినాదాలు ఇస్తున్న బిజెపి సంస్కారం రేపిస్టులకు సత్కారాలు చేయటం అత్యాచారాలు చేయడంతో వారి మహిళల పట్ల చిత్తశుద్ధి చాటుకుంటున్నారని చెప్పారు. దేశం కోసం ధర్మం కోసం అంటూ దేశ ప్రజలను బుకాయిస్తున్నటువంటి మతోన్మాదులు మహిళల జీవితాలతో చలగాటమాడుతున్న స్థితిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు .కేంద్ర హోం మంత్రి రాష్ట్ర ప్రభుత్వ నేతలను పోలీసులను ప్రభావితం చేయడమే కాకుండా బాధిత యువతి కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఆ యువతికి ప్రాణహాని పొంచి ఉందని తక్షణమే సాయి భగీరథను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తుందన్నారు. సాయి భగీరథను అరెస్ట్ చేయకపోతే సామాజిక ప్రజాసంఘాలు విద్యార్థి సంఘాలు మహిళా సంఘాలను కలుపుకొని తెలంగాణ రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు .ప్రజా సంఘాలు కుల సంఘాలు



ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలు మహిళ సంఘాలు విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని తాండూర్ ఆర్డీవో ఆఫీస్ ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కే చంద్రయ్య ,తాండూర్ నియోజకవర్గ తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి ఇంచార్జ్ ఎండి సాదిక్, తాండూర్ తాలూకా అధ్యక్షులు సంయోద్దీన్ తాండూర్ మండల అధ్యక్షులు ఆర్ఎంపీ డాక్టర్ ఎండి మగ్దుమ్ సలీం భాయ్ కుదుబ్ సుల్తాన్ అబ్రార్ ప్రజా సంఘాల నాయకులు రఘుపతి శ్రీనివాస్ రాజు కేఎన్పిఎస్ నాయకులు గుమ్మడి రత్నం తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | శుక్రవారం 15 మే 2026

# సమాజంలో మార్పు రావాలంటే గ్రంథాలయాల అభివృద్ధి అత్యంత అవసరం

- మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి బ్యూరో, మే 14 (జనంసాక్షి) :** సమాజంలో మార్పు రావాలంటే గ్రంథాలయాల అభివృద్ధి అత్యంత అవసరమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయంలో కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై నూతన మొదటి అంతస్తును ప్రారంభించారు. కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తదితరులు పాల్గొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు గ్రంథాలయ నూతన మొదటి అంతస్తును ప్రారంభించిన అనంతరం సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం అతిథులతో కలిసి కొత్త అంతస్తును పరిశీలించి, గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. డిజిటల్ లైబ్రరీతో పాటు గ్రంథాలయ ఆవరణను సందర్శించి అక్కడ కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే గ్రంథాలయాల అభివృద్ధి అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఇల్లు ఒక లైబ్రరీగా మారాలని, కుటుంబ ఖర్చుల్లో కొంత భాగాన్ని పుస్తకాల కొనుగోలుకు వెచ్చిస్తే జ్ఞాన సమాజ నిర్మాణానికి దోహదం అవుతుందని పేర్కొన్నారు. శాలువాలు, బొకేలకు ఖర్చు చేసే సంస్కృతికి స్వస్తి చెప్పి, ఆ డబ్బుతో పుస్తకాలు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రూ.10 లక్షలతో విలువైన పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచుతామని, శాలువాలు బొకేలకు వెచ్చించే ఖర్చును పుస్తకాలపై పెట్టి వాటిని డొనేషన్ ద్వారా గ్రంథాలయాలకు అందించే కార్యక్రమాన్ని చేపడతామని చెప్పారు. సాంస్కృతిక శాఖ ద్వారా గ్రంథాలయ అభివృద్ధికి రూ.1 కోటి నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే పుస్తకాల కొనుగోలుకు రూ.10 లక్షలు కేటాయిస్తామని వెల్లడించారు. వనపర్తి విద్యకు నిలయంగా పేరొందిందని, ఇక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. విద్యా, క్రీడా రంగాలకు అధికంగా నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రంథాలయ మొదటి అంతస్తును ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. వనపర్తికి "చదువుల పర్తి"గా ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. గ్రంథాలయంలో అనేక ఆధునిక సౌకర్యాలు కల్పించామని, తెలంగాణలో తొలి డిజిటల్ లైబ్రరీని వనపర్తిలోనే ప్రారంభించామని పేర్కొన్నారు. వనపర్తిలో అన్ని రకాల ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయని, నవోదయ విద్యాలయాన్ని కూడా తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలు పెంచామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తిలోనే చదువుకున్నారని, విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తున్నారని అన్నారు. పర్యాటక, సాంస్కృతిక శాఖల నుంచి చెరో కోటి రూపాయల నిధులు కేటాయించాలని మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. అలాగే లైబ్రరీ వద్ద హైమాస్ట్ లైట్లు తదితర సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. వనపర్తి చరిత్రను ప్రస్ఫుటించే విధంగా లైబ్రరీలను అభివృద్ధి చేసుకుందామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ యువత అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖాళీ సమయంలో పుస్తకాలు చదివే అలవాటు పెంపొందించుకోవాలని, గ్రంథాలయంలో అవసరమైన సౌకర్యాల కల్పనకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఫర్నిచర్ ఏర్పాటుకు కూడా సహకారం అందిస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ వనపర్తి అంటేనే "విద్యపర్తి"గా ప్రసిద్ధి చెందిందన్నారు. ఉమ్మడి జిల్లాలోని అనేక మంది విద్యార్థులు వనపర్తికి వచ్చి చదువుకునేవారని గుర్తుచేశారు. ఇంత మంచి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. డబ్బును దోచుకోవచ్చు కానీ చదువును ఎవరూ దోచుకోలేరని అన్నారు. గ్రంథాలయానికి మంచి పుస్తకాలను తాను డొనేట్ చేస్తానని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వనపర్తిలో గ్రంథాలయ సంస్థ మొదటి అంతస్తు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. పబ్లిక్ రీడింగ్ రూమ్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో డైనింగ్ హాల్ సహా ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించాలని మంత్రిని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ లైబ్రరీకి రోజు 300 నుంచి 400 మంది విద్యార్థులు చదువుకోడానికి వస్తుంటారని వారికి సౌకర్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అదేవిధంగా కొత్త మండలాల్లో కూడా లైబ్రరీలో ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాద్, వనపర్తి మున్సిపల్ చైర్పర్సన్ మాధవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని జాతీయ స్థాయికి ఎదగాలి

- కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్
- కల్వకుర్తిలో బిఎస్ క్రికెట్ అకాడమీ ప్రారంభం...



**కల్వకుర్తి రూరల్, మే 14 (జనంసాక్షి) :** క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎదగాలని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు సూచించారు.కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని మిలీనియం ప్రైవేట్ పాఠశాల ఆవరణలో సీనియర్ క్రీడాకారుడు మబ్బు భానుప్రకాష్,సైదులు,ఏర్పాటు చేసిన బీఎస్ క్రికెట్ అకాడమీను గురువారం పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లతో పాటు హైదరాబాద్ సిటీ క్రికెట్ క్లబ్ ప్రధాన శిక్షకుడు అహ్మద్, హైదరాబాద్ జట్టు రంజీ క్రీడాకారుడు మొహమ్మద్ అలీ,అండర్ 19 క్రీడాకారుడు మొహమ్మద్ నుమాన్,లు ముఖ్యఅతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో సీనియర్ క్రీడాకారులు మబ్బు భానుప్రకాష్,సైదులు,క్రికెట్ అకాడమీ నెలకొల్పడం క్రీడాకారులకు శుభ పరిణామమని అన్నారు. గ్రామీణ,పట్టణ క్రికెట్ క్రీడాకారులు బిఎస్ క్రికెట్ అకాడమీను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర,జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు మబ్బు రామరాజు, నాజియా మక్బూల్,అస్మిత చంద్రకాంత్ రెడ్డి,మిలీనియం పాఠశాల కరస్పాండెంట్ గోకమల్ల కరుణాకర్,ప్రిన్సిపల్ దీపిక,సీనియర్ క్రీడాకారులు ఇంతియాజ్ ఖాన్,జహీర్, సాయి,లతో పాటు బిఎస్ క్రికెట్ అకాడమీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలే విద్యాభివృద్ధికి పునాది

- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- బండమీదిపల్లిలో నూతన పాఠశాల భవనం ప్రారంభం



**జడ్చర్ల, మే 14 (జనంసాక్షి) :** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే పటిష్టమైన పునాదులని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మండలం బండమీదిపల్లి గ్రామంలో విర్కో ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో, విర్కో కంపెనీ చైర్మన్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 85 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని గురువారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. విర్కో కంపెనీ ప్రతినిధులు ప్రణీత, ప్రతాప్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి పాఠశాలను విద్యార్థులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే గ్రామీణ విద్యాభివృద్ధికి అసలైన మార్గమని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను, ఆధునిక వసతులను అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. విద్యా రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు విర్కో ఫౌండేషన్ వంటి సంస్థల సామాజిక బాధ్యత తోడవ్వడం అభినందనీయమని, మౌలిక వసతులు మెరుగుపడటం వల్ల పేద విద్యార్థులకు నాణ్యమైన చదువు అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యమొల పాండు, ఉప సర్పంచ్ దొర్వి నాగలక్ష్మి మల్లేష్, ఎంఈఓ మంజుల దేవి, పంచాయితీ కార్యదర్శి పార్వతమ్మ, వార్డు సభ్యులు చీకురి ఉమాదేవి, దొర్వి రమేష్, పెద్దమోని శివకుమార్, కొత్తోల్ల చిన్న పెంటయ్య, కారుకొండ చంద్రకళ, చిట్యాల సురేష్, చిట్యాల మహేష్, నాయకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి పెద్దపీట

- ఏబిడి కంపెనీ ఆధ్వర్యంలో 46 లక్షలు
- ఎమ్మెల్యే, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, కలెక్టర్ ప్రశంసలు



**పెబ్బేరు, మే 14 (జనం సాక్షి) :** తెలంగాణను విద్యారంగంలో దేశంలో నెంబర్-1 రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు గురువారం పెబ్బేరు పట్టణంలో మోడల్ అంగన్వాడీ కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి లు ముఖ్య అతిథులుగా హాజరై మోడల్ అంగన్వాడీ కేంద్రాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పెబ్బేరు మండలంలో ఏబిడి లిక్కర్ ఫ్యాక్టరీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద రూ. 49 లక్షల నిధులతో మండల పరిధిలో 13 అంగన్వాడీ కేంద్రాలను ఆధునికరించి మోడల్ అంగన్వాడీ కేంద్రాలుగా తీర్చిదిద్దారు. గురువారం ప్రారంభించిన వాటిలో పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి మండల పరిషత్ పాఠశాల ఆవరణలో ఉన్న మోడల్ అంగన్వాడీ కేంద్రం, పెబ్బేరు లోని రెండో వార్డులో అంగన్వాడీ కేంద్రం, చెలిమిల్లలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని 2వ వార్డులో ఏర్పాటు చేసిన మోడల్ అంగన్‌వాడీ కేంద్రంలో ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో తెలంగాణను విద్యారంగంలో నెంబర్-1 రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహార పథకం త్వరలోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. సన్న బియ్యం, మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలు పెంపు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా పెట్టుబడులు పెడుతోందని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని కోరారు. అలాగే ఏబిడి కంపెనీ వారు సీఎస్ఆర్ నిధుల కింద రెండు శాతం నిధులను, పెబ్బేరు మండలంలో విద్యారంగం మరియు పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పాఠశాలలకు కాంపౌండ్ వాల్, రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే విధంగా వారు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏ బీడీ లిక్కర్ కంపెనీ ఆధ్వర్యంలో పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండల పరిధిలో 13 అంగన్వాడి కేంద్రాలను మోడల్ అంగన్వాడీ కేంద్రాలుగా తీర్చిదిద్దడం అభినందనీయమని తెలిపారు. ఈ సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర క్రీడాపాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను మోడల్ అంగన్వాడీలుగా తీర్చిదిద్దినందుకు ఏబీడీ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సౌకర్యాలను ప్రజలు సంరక్షించుకోవాలని బాగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎబిడి లిక్కర్ కంపెనీ డైరెక్టర్ రాజేష్, కంపెనీ ప్రతినిధులు ఉమాశంకర్, వెంకటేశ్వర్ రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ సుమిత్ర, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తారా ప్రభుత్వ కళాశాలలో విద్యా వారోత్సవాలు




**సంగారెడ్డి, మే 14 (జనం సాక్షి) :** ప్రజా పాలన - ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల నాలుగవ రోజు వివిధ అవగాహన, ఆరోగ్య మరియు విద్యా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. ప్రవీణ తెలిపారు.విద్యా వారోత్సవాల సందర్భంగా పేరెంట్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో పేరెంట్స్ - స్టూడెంట్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం. ప్రవీణ మాట్లాడుతూ... కళాశాలలో నాలుగు ఏఐడీపీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరితే డిగ్రీ పూర్తయ్యే లోపే మెరుగైన ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు కళాశాల తరఫున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విద్యా వారోత్సవాల సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఎమ్మెన్నార్ డెంటల్ కళాశాల మరియు ప్రశాంత్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో ఉచిత డెంటల్ మరియు వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ పి. వసంత్ మాట్లాడుతూ పొగాకు వినియోగం క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తుందని హెచ్చరించారు. పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకర జీవనశైలి అలవాటు చేసుకోవాలని, మద్యపానం, మత్తు పదార్థాలు మరియు ప్రమాదకర పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణ ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. గాయత్రి, డాక్టర్ పి. వసంత్ , ఎమ్మెన్నార్ వైద్య బృందం, వైస్ ప్రిన్సిపాల్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ ఉమామహేశ్వరి, డాక్టర్ జోష్ణ, డాక్టర్ వల్లి సౌభాగ్యం, పేరెంట్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ సుజాత, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి



**వీపనగండ్ల, మే 15 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని ఫుల్గర్ చర్ల గ్రామంలోని ఉపాధి హామీ పని కూలీలను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు, రైతు సంఘం మండల నాయకులు ఎం.రాములు కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కూలీలు తమ సమస్యలను వివరిస్తూ,గ్రామంలో 13 వారాలుగా ఉపాధి పనులు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు పే స్లిప్పులు ఇవ్వలేదని,గ్రామపంచాయతీ వారు కనీసం మంచినీటి సౌకర్యం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినా కూలి రేట్లు పెంచకపోవడం వల్ల ప్రస్తుతం ఇస్తున్న రూ.300 కూలి ఏమాత్రం సరిపోవడం లేదని తెలిపారు.ప్రతి కుటుంబానికి 100 రోజుల పని మాత్రమే కల్పించడం జీవనోపాధికి సరిపోవడం లేదని,పని ప్రదేశాలకు రావడానికి బీపీ,షుగర్, కాళ్ల నొప్పులతో బాధపడుతున్న కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఉపాధి కూలీలు తమ డిమాండ్లుగారోజుకు రూ.600 కూలి ఇవ్వాలి 200 రోజుల పని దినాలు కల్పించాలి పని ప్రదేశాలకు రాకపోకల కోసం ఆటో సౌకర్యం ఏర్పాటు చేయాలి అన్నారు.వెంటనే పే స్లిప్పులు ఇవ్వాలిపెండింగ్‌లో ఉన్న కూలి బకాయిలను విడుదల చేయాలిమహాత్మా గాంధీ పేరుతోనే ఉపాధి హామీ పనులు కొనసాగించాలి అన్నారు.విభజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలిసంవత్సరం పొడవునా ఉపాధి పనులు కల్పించాలి అన్నారు.వ్యవసాయ యంత్రాల వినియోగం పెరగడం, కలుపు నివారణ మందుల వాడకం ఎక్కువ కావడం వల్ల వ్యవసాయ కూలీలకు పని దినాలు తగ్గిపోతున్నాయని, అందువల్ల ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచడం తప్పనిసరి అని తెలిపారు.ఈ డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్తంగా మే 15న నిర్వహిస్తున్న ఉపాధి కూలీల పని బందును ఫుల్గర్ చర్ల గ్రామంలో విజయవంతం చేయాలని,గ్రామపంచాయతీ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో కూలీలందరూ పాల్గొనాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు, రైతు సంఘం మండల నాయకులు ఎం. రాములు కోరారు.


# ఫోక్సో నిందితుడు బండి సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలి




**మక్తల్, మే 14 (జనంసాక్షి) :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు ఫోక్సో నిందితుడు బండి సాయి భగీరత్ ను వెంటనే అరెస్ట్ చేయాలని టీ యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ లీలలు, అరాచకాలు ఎన్నో ఆధారాలతో బయటకు వచ్చాయి అన్నారు. బండి భగీరథ అరాచకాలు, లైంగిక ఆరోపణల అన్నింటిపై విచారించాలని అన్నారు. కొడుకు ను రక్షించే ప్రయత్నం చేస్తున్న బండి సంజయ్ రాజీనామా చేయాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం , పోలీస్ లు కేస్ ను ఏమార్చే వైఖరి మానాలన్నారు. సామాన్యులకు ఒక చట్టం ఉన్నవాళ్లకు ఒక చట్టంగా కనిపిస్తూ ఉన్నది. నిందితుడిని శిక్ష నుండి తప్పించే ప్రయత్నం బిజెపి చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీ యు సి ఐ జిల్లా కోశాధికారి కొలిమి రాములు, జిల్లా నాయకులు ఆంజనేయులు, ఏ ఐ యు కె ఎస్ జిల్లా నాయకులు వెంకటేష్, పి వై ఎల్ జిల్లా నాయకులు మల్లేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పని ప్రదేశంలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

- ఫోటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలి
- విబిజి రాంజీ 2025 ను రద్దు చేయాలి
- ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్యా



**నర్సాపూర్, మే 14 (జనంసాక్షి) :** ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నర్సాపూర్ మండల పరిధిలోని మాడాపూర్ , తుల్జారాంపేట్ గ్రామాల్లో పర్యటించి ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్యా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కదారి నాగరాజులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పర్యవేక్షణ బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనని ప్రభుత్వం నిర్ణయం చేసిందని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు పని ప్రదేశాలను సందర్శించాలని డిమాండ్ చేశారు. 7 రకాల రిజిస్టర్ లను పంచాయతీ కార్యదర్శులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం చేసిన మండలంలో ఎక్కడ అమలు కావడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుందన్నారు. 125 రోజుల పని దినాలను పెంచుతున్నామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం 60 రోజుల పని చేయకుండా నిషేధాన్ని విధిస్తుదన్నారు. ఫోటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మాడాపూర్, తుల్జారాంపేట్ గ్రామాంలోని పని ప్రదేశాల్లో టెంట్ మెడికల్ కిట్ లేదన్నారు. పని చేసినప్పటికీ వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు ప్రతివారం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. పనీ ప్రదేశాల్లో కూలీలకు ఓఆర్ఎస్ కీట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కఠినమైన విధానాల వలన పనికి హాజరయ్యే కూలీల సంఖ్య రోజురోజు తగ్గుతుందని, పని ప్రదేశాలను అధికారులు సందర్శించడం లేదని అన్నారు. ప్రతి ఒక్కరికి జాబ్ కార్డ్ జారీ చేసి పని కల్పించాలని, పని కల్పించుకుంటే నిరుద్యోగ భృతి ఇవ్వాలని చట్టంలో ఉంటే ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. గడ్డపార, గంపలు, పారలు, ఉచితంగా పంపిణీ చేయాల్సి ఉన్న ఎక్కడ కూడా పంపిణీ చేయడం లేదని అన్నారు. మే 15న నేడు నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని, కార్యక్రమానికి ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడాపూర్, తుల్జారాంపేట్, ఉపాధి హామీ కూలీలు విట్టల్, శంకర్ ,చందర్, కిష్టయ్య,నర్సింలు ,హసన్ ,రవీందర్, గోపాల్ , తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణన ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ ప్రతినిధి,మే 14(జనంసాక్షి):** జనగణన 2027లో భాగంగా సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకమని, జనాభా గణన, గృహ బాబితా కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం నర్మేట్ట లో క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటించి, హౌస్ లిస్టింగ్ (ఇంటింటి సర్వే) ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. ఎన్యుమరేటర్లకు ప్రజలు ఖచ్చితమైన వివరాలను అందించాలని సూచించారు. సేకరించిన వివరాలన్నీ గోప్యంగా ఉంటాయాని..ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అనుభవజ్ఞులైన సిబ్బందిని జనగణన సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లుగా నియమించి వారికి అవసరమైన శిక్షణ అందించడం జరిగిందన్నారు. జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, జనగణనలో భాగస్వామ్యులు అయ్యే బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉందన్నారు. ఈ నెల 11 నుండి జూన్ 9 వరకు జరిగే ఇండ్ల గణన సర్వేను పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎన్యూమరేటర్లకు కలెక్టర్ తెలిపారు.

## సింగరేణి ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించడంలో యాజమాన్యం విఫలం

- హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్



**రామకృష్ణాపూర్, మే 14 (జనంసాక్షి):** సింగరేణి ఆసుపత్రులలో కార్మికులకు మెరుగైన వైద్యం అందించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆరోపించారు. మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిని సందర్శించి కార్మికులు ఎదురుకొంటున్న సమస్యలను అయన తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్వహణ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులను కావాలని కమిషన్ల కొరకు కక్కుర్తి పడి హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫరల్ పేరిట దందా చేస్తున్న తీరుపై ధ్వజమెత్తారు. హైదరాబాదులో సింగరేణి ఆసుపత్రికి అనుమతులు వచ్చినప్పటికీ ప్రారంభించడంలో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. ఆస్పత్రి సూపర్డెంట్ వ్యవహార శైలిపై ఉద్యోగులు, రోగులు,వైద్యులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆస్పత్రికి వచ్చే కార్మికులకు మెరుగైన వైద్యం అందించకపోగా భయభ్రాంతులకు గురి చేస్తున్న తీరుపై ఏరియా జియం కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సూపరింటెండెంట్ వ్యవహార శైలిని వెంటనే మార్చుకోకపోతే హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఆయన వెంట మందమర్రి శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, సారయ్య ఆస్పత్రి ఉద్యోగులు ఉన్నారు.

## ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఏర్పాట్లకు చర్యలు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె హరిత




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 14(జనంసాక్షి ):** జిల్లాలో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కొరకు అవసరమైన ఏర్పాట్లను చేపడ్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె హరితా అన్నారు. గురువారం సమీకృత కల్లెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో న్యూ డిల్లి లోని చీఫ్ ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి ముఖ్య ఎన్నికల అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) మువరాజ్ మార్మాట్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి కలెక్టర్ హాజరైయ్యారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో చేపట్టే ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కొరకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూత్ స్థాయి అధికారులు సూపర్ వైజర్లను నియమించి శిక్షణ అందిచాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమావేశం ఏర్పాటు చేసి ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయలని, రాజకీయ పార్టీల నుండి భూత్ స్థాయి ఏజెంట్ల జాబితాను తీసుకోవాలన్నారు. నెలాఖరు వరకు ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. భూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటింటికి తిరిగి ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను చేపడ్తున్నరన్నారు. సవరణ ప్రక్రియ ప్రారంభమైనప్పుడు భూత్ స్థాయి అధికారులు ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందిస్తారని ప్రతి ఓటర్ అవసరమైన పత్రాలను జత పర్చి తిరిగి భుత్ స్థాయి అధికారులకు అందజేస్తారని భూత్ స్థాయి అధికారులు ఎన్యుమరేషన్ ఫారాలు సేకరిస్తారన్నారు. సవరణ పక్రియ కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమములో ఎన్నికల విభాగం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ పర్యాటక మొబైల్ మ్యూజియం ప్రారంభం



**హనుమకొండ, ప్రతినిధి మే 14 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పర్యాటక మొబైల్ మ్యూజియాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ గురువారం ప్రారంభించారు. హనుమకొండ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ మ్యూజియం మూడు రోజుల పాటు ప్రజలకు అందుబాటులో ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన ఛాయాచిత్రాలు, ప్రత్యేక ప్రదర్శనలు ఈ మ్యూజియంలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, పర్యాటక రంగాన్ని మరింతగా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ మొబైల్ మ్యూజియాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ అధికారి ఎ. శ్రీనివాస్ కుమార్, ఎన్ఐసీ అధికారి శ్రీధర్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. అయూబ్ అలీ, టీజీవో అధ్యక్షుడు జగన్ మోహన్, రాజేష్, ప్రవీణ్ కుమార్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, సందర్శకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట

- స్టేషన్ ఘన్పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, మే 14 (జనంసాక్షి) :** పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని, వైద్య ఖర్చులతో ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న పేదప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహా యం అందిస్తూ అండగా నిలుస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపా రు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహా య నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొత్తంగా 79మంది లబ్ధిదారులకు 26 లక్షల 90 వేల 500రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య , చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బెలి దే వెంకన్న, పిఏసీఎస్ చైర్మన్ కరుణాకర్ రావు, రాపోలు మధుసూదన్ రెడ్డి, ఇతర జిల్లా స్థాయి నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, మండ ల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా అంత్య పుష్కరాల ఏర్పాట్లు

- మే 21 నుండి జూన్ 1 వరకు అంత్య పుష్కరాలు
- పుష్కరాల్లో రోజుకో పీఠాధిపతి రాక





**కాళేశ్వరం, మే 15 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణ కాశిగా ప్రసిద్ధి గాంచిన కాళేశ్వరం క్షేత్రంలో ఈ నెల 21నుండి జూన్ 1 వరకు 12 రోజుల పాటు జరగనున్న సరస్వతి అంత్య పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.గత ఏడాది నిర్వహించిన సరస్వతి ఆది పుష్కరాల తరహాలో సరస్వతీ అంత్య పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని క్షేత్రంలో ఏర్పాట్ల పనులకు రూ.21.98 కోట్ల నిధులు మంజూరు చేసింది. పుష్కర ఏర్పాట్ల పనులపై మంత్రులు శ్రీధర్ బాబు,కొండా సురేఖ,దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ అనేక మార్లు జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాలు, వీడియో కాన్ఫరెన్స్ లు ఏర్పాటుచేసి నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసేందుకు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో క్షేత్రంలో ఏర్పాట్ల పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం నిత్య పర్యవేక్షణలో రాత్రింబవళ్ళు ఏర్పాట్ల పనులు చకచకా సాగుతున్నాయి.

### సరస్వతి పుష్కరాలలో రోజుకో పీఠాధిపతి రాక


కాళేశ్వరం క్షేత్రంలో ఈ నెల 21న ప్రారంభమై 12 రోజుల పాటు కొనసాగనున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా వివిధ ప్రాంతాల పీఠాల నుండి రోజుకో పీఠాధిపతి క్షేత్రాన్ని సందర్శించి త్రివేణి సంగమ తీరంలో పుష్కర స్నానాలు ఆచరించనున్నారు.అదే విధంగా కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ఋత్వికుల ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం నిత్యం హోమాది క్రతువులు నిర్వహించనున్నారు.సరస్వతి పుష్కరాల సందర్భంగా పుష్కర స్నానాలు ఆచరించే పీఠాధిపతుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈ నెల 21 న కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి హాజరై సరస్వతీ అంత్య పుష్కరాలను ప్రారంభించి పుష్కర స్నానం ఆచరించనుండగా 22న నాసిక్ పీఠాధిపతి మహా మండలేశ్వర ఆచార్య సంవిదానంద సరస్వతి,24 న శంకరాచార్య మహా స్థానం పీఠాధిపతి శ్రీ అద్వైతానంద భారతి,25న ఆదిలాబాద్ పీఠాధిపతి శ్రీ యోగానందా సరస్వతి స్వామీజీ, 26న హంపీ పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి,27న శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం,బర్దీపూర్ పీఠాధిపతి శ్రీ వైరాగ్య శిఖామణి అవదూత మహారాజ్,28న చింతామణి మఠం, కర్ణాటక పీఠాధిపతి శ్రీ శివానంద భారతి చింతామణి స్వామి,29న విశాఖపట్నంకు చెందిన శారదాపీఠం పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి,31న మెదక్ జిల్లా కొల్చారం పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి పుష్కర స్నానాలు ఆచరించనున్నారు.

### ఆలయంలో నిత్య హోమాలు

ఆలయంలో నిత్యం చేపట్టనున్న హోమాల కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 21న మహాగణపతి హోమం,22న సుబ్రహ్మణ్య షాఢాక్షరి హోమం,23న హయగ్రీవ హోమం,24న నవగ్రహ హోమం,25న మహా మృత్యుంజయ హోమం,26న దుర్గ సూక్త హోమం,27న మహా సుదర్శన హోమం,28న మేద దక్షిణమూర్తి హోమం,29న స్వయంవర పార్వతి హోమం,30న ధన్వంతరి హోమం,31న మహా రుద్ర హోమం,జూన్ 1న లఘు చండీ హోమం, పూర్ణాహుతి నిర్వహించనున్నారు.త్రివేణి సంగమం వద్ద ప్రతి రోజు సాయంత్రం 6:30 నుండి 7:30 వరకు కాశీ పండితుల ఆధ్వర్యంలో నదీ హారతీ,తెప్పోత్సవం నిర్వహించనున్నారు.

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు

- పశువుల అక్రమ రవాణా జరిగితే సమాచారం ఇవ్వాలి
- కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 14(జనంసాక్షి ):** ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని జిల్లా ఎస్పీ నితిక పంత్ అన్నారు. పశువుల రవాణాకు సంబంధించిన నిబంధనలు, చట్టపరమైన అంశాలపై గో రక్షణ కమిటీ తో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గో రక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. పశువుల అక్రమ రవాణాను గమనిస్తే, వెంటనే 8712670505, 8712670557 కు, స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం అందించి సహకరించాలన్నారు. ఇప్పటికే జిల్లా సరిహద్దులో 14 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆవులు, దూడల అక్రమ రవాణా, అమ్మకం లేదా వధకు వ్యతిరేకంగా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా జంతువుల కదలికలను పర్యవేక్షించడానికి అధికారులు మూడు షిఫ్టులలో చెక్‌పాయింట్‌లను ఏర్పాటు చేశామని , ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని అన్నారు. కార్యక్రమం లో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్ పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

- వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల కేంద్రాలు, రైస్ మిల్లుల పరిశీలన
- మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లుకు మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో ప్రత్యేకాధికారులుగా నియామకం
- క్షేత్రస్థాయిలో ఆకస్మిక పర్యటనలు నిర్వహిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు



**మహబూబాబాద్ బ్యూరో, మే 14(జనం సాక్షి):** వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలోని మణికంఠ రైస్ టెండర్స్ (రైస్ మిల్లును) మునిగలవీడు, నెల్లికుదురు గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ తో కలిసి గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, లిఫ్టింగ్ తదితర పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు అవసరమైన లారీలు, హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కాంటా వేసి మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలన్నారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాల పరిశీలనలో పారదర్శకత పాటించాలని సూచించారు. నెల్లికుదురు నిర్వహిస్తున్న మొక్కజొన్న సేకరణ కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. లారీ లోడింగ్ పనులను దగ్గరుండి పరిశీలించారు. మిగిలి ఉన్న మొక్కజొన్నను వెంటనే సేకరించేలా తగిన సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేయాలని, అలాగే సేకరించిన ధాన్యాన్ని కేటాయించిన గోదాములకు తరలించేందుకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచాలని జిల్లా రవాణా శాఖ అధికారి, డి ఎం మార్క్ఫెడ్, సివిల్ సప్లై, సహకార శాఖ, అన్ని విభాగాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని వరి, మొక్కజొన్న నిల్వలో ఎటువంటి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని భద్రపరిచేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు వరి ధాన్యం, మొక్క జొన్న కేంద్రానికి అన్ని విభాగాలకు సంబంధించి ఒక డెడికేషన్ అధికారి నియమించారు. ఇప్పటికే రైస్ మిల్లర్లు, వాహనాల కాంట్రాక్టర్స్, పోలీస్, రెవెన్యూ ,వ్యవసాయ, పౌరసరఫరాల, రవాణా, అన్ని సంబంధిత శాఖలతో సమీక్షలు సమావేశాలు నిర్వహిస్తూ ఎక్కడ లోపాలు, ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ పర్యటనలో మండల ప్రత్యేక అధికారి జి.మరియన్న, డి సి ఓ వెంకటేశ్వర్లు, డి సి ఎస్ ఓ రమేష్, డి ఎం సి ఎస్ నరసింహారావు, తహసీల్దార్, పి ఏ సి ఎస్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు




**ములుగు బ్యూరో,మే14(జనం సాక్షి):** జిల్లాలో అధిక వర్షపాతం వల్ల సంభవించే వరద పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు,జిల్లా ఫారెస్ట్ అధికారి వికాస్ మీనా తో కలిసి వరదల నిర్వహణకు నిర్వహించనున్న టేబుల్ టాప్ ఎక్సర్సైజ్, మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమాలపై కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశపు గదిలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సంభవించే వరద పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టవలసిన ముందస్తు చర్యలు, సహాయక చర్యలు,సమన్వయ విధానాలపై విస్తృతంగా సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు.15 మే 2026 తేదీ శుక్రవారం రోజున నిర్వహించనున్న టేబుల్ టాప్ ఎక్సర్‌సైజ్ మరియు 18 మే 2026 తేదీన సోమవారం రోజున నిర్వహించనున్న మాక్ ఎక్సర్‌సైజ్ కార్యక్రమాలకు వివేకానంద కాలనీ, కృష్ణన్ కాలనీ,పల్సాబ్‌పల్లి,ములుగు ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందని, వరదల సమయంలో చేపట్టవలసిన ఎవాక్యుయేషన్ చర్యలు, సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్స్, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానం, అత్యవసర పరిస్థితుల్లో వివిధ శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీలో రూ.38 లక్షలతో అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ బ్యూరో, మే14 (జనంసాక్షి) :** నిర్మల్ పట్టణంలోని శాంతినగర్ కేజీబీవీ పాఠశాలలో రూ.38 లక్షలతో అదనపు మౌలిక వసతుల నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇందులో పాఠశాల ప్రహరీ గోడ, టాయిలెట్స్ నిర్మాణం చేపట్టనునట్టు తెలిపారు. విద్యారంగబివృద్ధికి అవసరమైన మేర కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ గంగాధర్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ , సుంకరి సాయి, పట్టణ బీజేపీ నాయకులు, కౌన్సిలర్లు గంజి రాజు, శ్రీరామోజీ నరేష్, జింక సూరి, అర్జున్,శాంశంక్, నాయకులు జమాల్ పాల్గొన్నారు.

## సీపీ సుమతిని కలిసిన ఎల్.శ్రీనివాస్



**వరంగల్ ఈస్ట్, మే 14 (జనం సాక్షి) :** మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ బడుగుల సుమతిని తన క్యాంపు కార్యాలయంలో వరంగల్ నగరానికి చెందిన సామాజికవేత్త సుస్మిత గార్డెన్ యజమాని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎల్.శ్రీనివాస్ గురువారం కలిశారు. తన 25 సంవత్సరాల పరిచయంలో భాగంగా కమిషనర్ సుమతి కి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా శ్రీ భద్రకాళి అమ్మవారి ఫోటోను అందజేశారు.

## మోడీ ప్రభుత్వ వైఫల్యమే నీట్ పేపర్ లీకేజీ



**స్టేషన్ ఘన్పూర్, మే 14 ( జనం సాక్షి ) :** మోడీ ప్రభుత్వ వైఫల్యమే నీట్ పేపర్ లీకేజీ అని యూత్ కాంగ్రెస్ జనగామజిల్లా అధ్యక్షుడు క్రాంతి కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీబాబా అన్నారు.యూత్ కాంగ్రెస్ జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీబాబా ఆధ్వర్యం లో నీట్ పేపర్ లీకేజికి నిరసనగా ధర్నాచేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వం కొన్ని లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ను నాశనం చేసిందని అన్నారు.ఒక్క ఎగ్జామ్ సక్రమం గా నిర్వహించలేని ఈ మోడీ ప్రభుత్వం దేశాన్ని ఏం నడపగలదని ఏద్దేవా చేసారు. గతంలో లీకేజీ చేసిన సంస్థ కే మళ్ళీ ఎలా బాధ్యతలు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. వెంటనే ఎన్ టి ఏ ను రద్దు చెసి రాష్ట్రాలవారీగా ఎంసెట్ మాదిరి ఎన్ఈఈటి పరీక్ష కూడా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేసారు.. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్ , శ్రీకాంత్ , సృజన్ , మహేష్ కౌన్సిలర్ సంపత్ రాజ్,యాకూబ్ పాషా తదితరు లు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
15 మే 2026

# దేవాలయాలలో దొంగతనాలు చేసే అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్




**కల్లూరు, మే 14 (జనం సాక్షి) :** దేవాలయాలలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను కల్లూరు ఎస్ ఐ డి హరిత ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి కల్లూరు పోలీస్ స్టేషన్లో ఏసీపి వసుంధర యాదవ్ ,సిఐ ముత్తు లింగయ్య, స్థానిక ఎస్సై డి హరిత తో కలిసి వివరాలను వెల్లడించారు. ఈనెల 13వ తేదీన ఎస్సై డి. హరిత కల్లూరు పట్టణ పరిధిలో ని మధిర రోడ్డు శివారు ప్రాంతంలో సాయంత్రం సమయంలో వాహనాలు తనిఖీ చేపడుతున్నారు. ఎస్సై డి హరితకు అందిన విశ్వాసనీయ సమాచార మేరకు సాయంత్రం సమయంలో , సిబ్బందితో వాహనాల తనిఖీ చేయుచుండగా బోలుసు ఏసుబాబు ఓబులపాలెం గ్రామం మైలవరం మండలం, ఎన్టీఆర్ జిల్లా ఎర్రగుంటపాడు గ్రామం చేవూరి ఆదినారాయణ కోటపాడు గ్రామం చాట్రాయి మండలం, ఎన్టీఆర్ జిల్లా . తుమ్మల మురళి ఎర్రగుంటపాడు గ్రామం వేంసూర్ వారితోపాటు మరొక వ్యక్తి రెండు ద్విచక్ర వాహనాలపై వస్తూ కల్లూరు పోలీసు వారిని చూసిపారిపోవుటకు ప్రయత్నించుచుండగా, పోలీస్ వారు వారిని వెంబడించి పట్టుకొని వారి యొక్క వెలి ముద్రలను ఎం ఎస్ సి డి డివైస్ యందు చెక్ చేయగా, వారిలో ఇద్దరి వేలి ముద్రలు డేటా బేస్ లో మ్యాచ్ అయినాయి అన్నారు.. పోలీస్ డేటా బేస్ ప్రకారం ఇద్దరు గతములో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చారని తెలిసిందనీ అన్నారు వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు రాత్రిపూట మోటార్ సైకిళ్ళ పై తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ సరిహద్దు మండలాల లో తిరుగుతూ దేవాలయాలను రెక్కీ చేసి ఎవరూ లేని సమయంలో వెళ్లి ఆ దేవాలయములోని హుండీలను పగులగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకుపోవడం అలాగే దారి వెంట ఉన్న కిరాణా షాపులను పగలగొట్టి అందులోని సరుకులను , డబ్బులను దొంగలిస్తామని ఒప్పుకున్నారు. గత ఆరు నెలలుగా వీరు కల్లూరు మండలం చెన్నూరు, చిన్న కోరుకొండి, తల్లాడ మండలం లోని వెంకటగిరి మధిర మండలం లోని మల్లారం , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విస్సనపేట ఆంజనేయస్వామి దేవాలయాలలో హుండీలను పగులగొట్టి అందులోని సొత్తు ను, దొంగిలించి తీసుకెళ్లేవారు. అలాగే చెన్నూరు లోని ఒక కిరాణా షాపులో దొంగతనం, పెనుబల్లి లోని పోస్ట్ ఆఫీస్ యందు దొంగతనం చేసినారు. వారి వద్ద నుండి దొంగతనం చేయడానికి ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్ళు , గడ్డపారను స్వాధీనం చేసుకోవడం జరిగింది. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన స్థానిక ఎస్సై దిద్దుకూరి హరిత హెడ్ కానిస్టేబుల్లు నాగేంద్ర బాబు, సత్యనారాయణ, నరసింహారావు ,కల్లూరు పోలీస్ స్టేషన్ సిబ్బందిని కల్లూరు ఏసీపి వసుంధరయాదవ్ అభినందించారు.

## రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్ టౌన్, మే 14 (జనం సాక్షి) :** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వెంట వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ధాన్యం తూకం, తరలింపు, చెల్లింపుల విషయంలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు తెలిపారు.

## చెరువుల ప్రక్షాళనకు 'హైడ్రా'కు వినతి



**మల్కాజిగిరి, మే 14 (జనంసాక్షి) :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని బండచెరువు, సఫిల్‌గూడ చెరువుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని కోరుతూ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ లక్ష్మీకాంత రెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతి పత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరారు.అనంతరం లక్ష్మీకాంత రెడ్డి స్థానిక నాయకులతో కలిసి చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెరువుల్లోకి చేరుతున్న మురుగునీటిని ప్రత్యేక పైపుల ద్వారా మళ్లించి, గుర్రపుడెక్కను పూర్తిగా తొలగించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. చెరువుల్లో పేరుకుపోయిన పూడికను తీయించడం ద్వారా భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడాలని, కేవలం వర్షపు నీరు మాత్రమే నిలిచేలా చెరువులను తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్, మల్కాజిగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ బికె. శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ మరియు మైనార్టీ విభాగాల నాయకులు కాలనీవాసులు పాల్గొని చెరువుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు.

# గొలుసు దొంగగా మారిన ఆర్మీ జవాన్

- క్రికెట్ బెట్టింగ్ చిచ్చు
- నేరేడ్‌మెట్ పోలీసుల అదుపులో నిందితుడు
- మూడు తులాల గొలుసు, ద్విచక్ర వాహనం రికవరీ



**మల్కాజిగిరి, మే 14 (జనంసాక్షి) :** క్రికెట్ బెట్టింగ్‌లకు బానిసలై అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఓ ఆర్మీ జవాన్, సులభంగా డబ్బు సంపాదించాలనే దుర్బుద్ధితో చైన్ స్నాచర్‌గా మారాడు. సినిమా ఫక్కీలో బైక్ నంబర్ ప్లేట్ మార్చి మహిళ మెడలో గొలుసు తెంచుకుపోయిన నిందితుడిని నేరేడ్‌మెట్ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. గురువారం నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్కాజిగిరి ఏసీపీ యాదగిరి రెడ్డి ఈ కేసు వివరాలను వెల్లడించారు. కడప జిల్లా సంబేపల్లె మండలం గోరవండ్లపల్లి గ్రామానికి చెందిన కుర్రపోతుల రెడ్డి శేఖర్ (31) ఆర్మీలో జనరల్ డ్యూటీ జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం అల్వాల్‌లోని త్రిశూల్ లైన్ ఆర్మీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నాడు. క్రికెట్ బెట్టింగ్‌ల వల్ల భారీగా అప్పులు కావడంతో, వాటిని తీర్చే మార్గం లేక చోరీలకు పథకం వేశాడు. పథకం ప్రకారం ఈ నెల 10వ తేదీన తన పల్సర్ బైక్ అసలు నంబర్ ఏపీ 04 డీశ 7477, ఏపీ 04 పీశ 8474 అనే నకిలీ నంబర్ స్టిక్కర్‌ను అంటించాడు. అనంతరం నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో ఒంటరిగా వెళ్తున్న జొన్నగడ్డ యోగేందర్ మణి మేఘల (57) అనే గృహిణిని గమనించి, చిరునామా అడుగుతున్నట్లు నటించి ఆమె మెడలోని మూడు తులాల నల్లపూసల గొలుసును తెంచుకుని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, రంగంలోకి దిగిన పోలీసులు, మల్కాజిగిరి డిసిపి శ్రీధర్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇన్‌స్పెక్టర్ సందీప్ కుమార్, ఎస్సై చంద్రశేఖర్ సిబ్బందితో కలిసి నిందితుడు పారిపోయిన మార్గాల్లోని సుమారు 150 సీసీ కెమెరాలను జల్లెడ పట్టారు. సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడు వాడింది నకిలీ నంబర్ ప్లేట్ అని గుర్తించి, విశ్వాసనీయ సమాచారం మేరకు రెడ్డి శేఖర్‌ను బుధవారం రాత్రి అల్వాల్‌లోని డాల్ఫిన్ వైన్ షాప్ సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. తమదైన శైలిలో విచారణ చేపట్టారు. దొంగిలించిన గొలుసును ముత్తూట్ ఫైనాన్స్ లో కుదువ పెట్టి 2 లక్షల 10 వేలు తీసుకున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడు.నిందితుడి నుంచి బంగారు గొలుసుతో పాటు చోరీకి వాడిన బైక్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించామని ఎసిపి తెలిపారు. మూడు రోజులలో ఈ కేసును ఛేదించడంలో చురుగ్గా వ్యవహరించిన క్రైమ్ సిబ్బందిని అభినందించారు.

## జూన్‌లో వనజీవి రామయ్య స్మారక వనానికి శంకుస్థాపన

- మంత్రి పొంగులేటి హామీ



**ఖమ్మం రూరల్, మే 14 (జనం సాక్షి) :** పర్యావరణ పరిరక్షణే శ్వాసగా, కోటి మొక్కలే ప్రాణంగా జీవించిన పద్మశ్రీ వనజీవి రామయ్య జ్ఞాపకార్థం వచ్చే నెల జూన్ లో స్మారక వనానికి అంకురార్పణ చేయనున్నట్లు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ సత్యనారాయణపురం క్లస్టర్ పరిధిలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామయ్య సతీమణి జానమ్మ మంత్రిని కలిసి తమ గోడు వెళ్లబోసుకోగా ఆయన సానుకూలంగా స్పందించారు. రామయ్య సేవలను స్మరించుకుంటూ జూన్‌లో స్మారక చిహ్నానికి శంకుస్థాపన చేస్తామని, జానమ్మకు ప్రభుత్వ పింఛను అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. స్మారకం కోసం తక్షణమే స్థలాన్ని సేకరించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. 'వృక్షోరక్షితి రక్షిత:' అనే నినాదాన్ని తన జీవితాంతం ఆచరించిన రామయ్య సేవలు చిరస్మరణీయమని, వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మంత్రి పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి 'వన్ డే - వన్ వార్డ్' మంచి వేదిక



**శేరిలింగంపల్లి, మే 14 (జనంసాక్షి) :** 'ప్రతిరోజు ఒక వార్డు కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా వార్డుల వైజ్ గా ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక పరిష్కారం లభిస్తుందని, సిఎంసి చేపట్టిన ఇదొక విప్లవాత్మక కార్యక్రమంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు చందానగర్ డివిజన్ పరిధిలోని పిజెఆర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన 'వన్ డే – వన్ వార్డ్' కార్యక్రమానికి సిఎంసి కమిషనర్ సృజన, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా వార్డు పరిధి వివిధ కాలనీలలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు ఒక వార్డు కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి వార్డులో జిహెచ్ఎంసి అధికారులు పాల్గొని స్థానికంగా నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టిని సారించడంతోపాటు సమస్యల సత్వర పరిష్కారానికి మంచి వేదికగా నిలుస్తుందని కొనియాడారు. పిజెఆర్ స్టేడియంను అన్ని హంగులతో తీర్చిదిద్ది ఏ లోటు రాకుండా చూడాల్సిందిగా, స్టేడియం వద్ద వరద నీటి కాల్వను పునరుద్ధరించాలని, బ్యాడ్మింటన్ కోర్ట్ ను లీకేజీ లు లేకుండా చూడాలని, ప్రజల సౌకర్యార్థం స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేయాలని, ఎందుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అరికపూడి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ శశిరేఖ, నాయకుడు రఘునాథ్ రెడ్డి సిఎంసి అధికారులు, శేరిలింగంపల్లి జోనల్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు, పంట మార్పిడి తప్పనిసరి

- భూసార పరిరక్షణకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి
- రైతులకు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచన



**మునిపల్లి, మే 14 (జనంసాక్షి) :** రైతులు భూసార పరీక్షలు, పంట మార్పిడి పై దృష్టి సారించాలని పీజేటీఏయు ప్రధాన శాస్త్రవేత్త శేఖర్, జహీరాబాద్ కేవీకె శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీవరప్రసాద్, స్నేహలతలు రైతులకు సూచించారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా గురువారం మునిపల్లి మండలంలోని కంకోల్ గ్రామంలో గల రైతు వేదికలో ఏవో అనితా రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీజేటీఏయు ప్రధాన శాస్త్రవేత్త శేఖర్, జహీరాబాద్ కేవీకె శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీవరప్రసాద్, స్నేహలత, శైలజ, ఉత్తం పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. పంటల అధిక దిగుబడులు, నేల ఆరోగ్యం మెరుగుపడేందుకు భూసార పరీక్షలు, పంట మార్పిడి, సేంద్రియ వ్యవసాయం, అవసరమైన మేరకు మాత్రమే రసాయనాల వినియోగం చేయడం ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా ప్రతి రైతు తప్పనిసరిగా మూడు సంవత్సరాలకు ఒకసారి మట్టి పరీక్ష చేయించుకొని భూమిలో ఉన్న పోషక స్థాయిలను తెలుసుకొని, వాటి ఆధారంగా ఎరువుల వినియోగం చేయాలని రైతులకు సూచించారు. భూసార పరీక్షల ద్వారా ఖర్చులు తగ్గడమే కాకుండా పంట దిగుబడులు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా ఒకే పంటను నిరంతరం సాగు చేయకుండా పంట మార్పిడి పద్ధతిని అనుసరించడం ద్వారా చీడపీడల ఉధృతి తగ్గి నేల సారవంతత మెరుగుపడుతుందని తెలిపారు.ముఖ్యంగా సేంద్రియ ఎరువులు, జీవామృతం, గోమూత్ర ఆధారిత ద్రావణాలు వంటి సేంద్రియ పద్ధతులను ప్రోత్సహిస్తూ భూసారాన్ని అభివృద్ధి చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. రసాయన ఎరువులు, పురుగుమందులను అవసరమైన మేరకు మాత్రమే వాడాలని, అధిక వినియోగం వల్ల భూమి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. అందుకు రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి సుస్థిర వ్యవసాయం వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పత్తి, కంది, చెరుకు పంటలకు సంబంధించి పలు సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనితారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిత, స్నేహ, లావణ్య, రైతులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి తోడ్పాటు అందిస్తాం

- డిస్టిక్ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి



**కాప్రా, మే 14 (జనం సాక్షి) :** జర్నలిస్టులో సంక్షేమానికి తోడ్పాటు అందిస్తామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి అన్నారు. హెచ్ బి కాలనీ ఉమా ఆప్టికల్స్ అధినేత నేర్లకంటి శ్రీనివాస్ సమకూర్చిన సన్ గ్లాసెస్ చలువ అద్దాలను గురువారము ఆయన ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జర్నలిస్టులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను వెలికి తీయడంలో జర్నలిస్టులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. జర్నలిస్టుల సంక్షేమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పూర్తి సహకారం అందజేస్తుందన్నారు. కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ అధ్యక్షుడు వడ్లూజు జ్యోతిర్మయ చారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, వాసవి క్లబ్ ప్రతినిధులు పెనుగొండ వెంకటేశ్వర్లు లక్ష్మీ సామ్రాజ్యం, కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పలుగుల పవన్, లక్కిడి బాల్రెడ్డి, కార్యనిర్వహణ కార్యదర్శి గడ్డమీద బాలరాజు గౌడ్, సెక్రటరీ రోజా రాణి, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో జిల్లా కలెక్టర్ సమావేశం




**కామారెడ్డి ప్రతినిధి, మే 14 (జనంసాక్షి) :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో గురువారం రాజంపేట మండలంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజంపేట మండలంలో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ శాలువాలతో సన్మానించి అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో క్లాస్ రూమ్‌ల నిర్మాణ అవసరాన్ని , మారమ్మత్తుల అదనపు తరగతి గదుల నిర్మాణానికి సంబంధించి అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పీఆర్ ఏఈ ను వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ నిధుల నుంచి 50 శాతం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, మిగితా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యా వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడం, పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజు, హెచ్ఎం ఈశ్వర్, సర్పంచ్ శ్రీకాంత్, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్

- గిడ్డంగుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియ పరిశీలన




**నిజామాబాద్ అర్బన్, మే 14 (జనం సాక్షి) :** మోపాల్ మండలం శ్రీరాంనగర్ తండాలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తనిఖీ చేశారు. నిజామాబాద్ రూరల్ మండలం శ్రీనగర్ శివారులోని గోడౌన్ ను సైతం కలెక్టర్ సందర్శించారు. ముందుగా కొనుగోలు కేంద్రంను తనిఖీ చేసి, రైతులకు అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. మొక్కజొన్న పంట నాణ్యత, తేమ శాతంను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్ ద్వారా తూకం సరిగా చేస్తున్నారా లేదా అన్నది గమనించారు. ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు పూర్తయ్యింది, ఇంకా ఎంత పరిమాణంలో పంట సేకరణ జరగవలసి ఉన్నదని తదితర వివరాలు అడిగి తెలుసుకుని, అధికారులకు సూచనలు చేశారు. రైతులు పంట ఉత్పత్తులు కేంద్రానికి తెచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉంటే వెంటనే తూకం వేయించాలన్నారు. సేకరించిన పంటను వెంట వెంటనే గోడౌన్లకు తరలించాలని ఆదేశించారు. అకాల వర్షాలు కురిస్తే ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉన్నందున త్వరితగతిన మొక్కజొన్న నిల్వలను గోడౌన్లకు తరలించి జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. అవసరమైన సంఖ్యలో హమాలీలను సమకూర్చుకుని, మొక్కజొన్న రవాణాలో జాప్యానికి తావులేకుండా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రైతులకు నిర్దిష్ట గడువు లోపు బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ఏ దశలోనూ అసౌకర్యం కలగకుండా చూడటం అధికారుల బాధ్యత అని అన్నారు. అనంతరం శ్రీనగర్ లోని గోడౌన్ ను కలెక్టర్ సందర్శించారు. మొక్కజొన్న నిల్వల ఆన్ లోడింగ్ తీరును, మొక్కజొన్న బస్తాలను భద్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించారు. గోడౌన్ లో పూర్తి సామర్థ్యం మేరకు పంటను నిల్వ చేయాలని, పంటకు ఎలాంటి నష్టం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న స్టాక్‌ను త్వరితగతిన తరలించేందుకు తగినన్ని లారీలు, ఇతర రవాణా వాహనాలను వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పూర్తి పారదర్శకంగా, వేగవంతంగా కొనుగోళ్లను పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రేఖా నాయక్, ఎంపీడీఓ నరేష్, మార్క్ ఫెడ్ సిబ్బంది భాస్కర్ తదితరులు ఉన్నారు.

## విపణి

# లాభాల్లో సూచీలు

**ముంబై:** దేశీయమార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిశాయి కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు, అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో మన సూచీలు లాభాల్లో కదలాడాయి. బ్యాంక్, ఫార్మా, లోహ రంగ స్టాక్స్ రాణించడంతో నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 800 పాయింట్ల వరకు పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 74,947 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఒక దశలో 75,681 గరిష్ఠానికి చేరింది. చివరకు 789 పాయింట్ల లాభంతో 75,398 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 277 పాయింట్లు పెరిగి, 23,689 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.73 వద్ద సెటిల్ అయింది. నిఫ్టీ సూచీలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, సిప్లా, భారతీ ఎయిర్‌టెల్, ఎటర్నల్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ లాభాల్లో కదలాడాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, కోల్ ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీఎసీస్ స్టాక్స్ నష్టపోయాయి. గురువారం ఆసియా మార్కెట్లు జపాన్ నిక్కీ, దక్షిణ కొరియా కొస్పి, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీలు లాభాల్లో ట్రేడయ్యాయి. అలాగే అమెరికా–చైనా మధ్య చర్చలతో సానుకూల ఫలితాలు వస్తాయని మదుపర్లు ఆశిస్తున్నా రు. చమురు ధరలు ఇప్పటికీ భగ్గుమనే అంటున్నా.. వారు ఈ చర్చలపైనే ఆశలు పెట్టుకున్నారు. టెలికాం ఆపరేటర్ భారతీ ఎయిర్‌టెల్ త్రైమాసిక ఫలితాలు లాభాలకు దోహదం చేశాయి.





## హైదరాబాద్ మెట్రో అద్భుతం

### రైలు ప్రయాణించిన ఉబర్ సీఈఓ..

**న్యూఢిల్లీ:** ఉబర్ సీఈఓ దారా ఖోస్రోషాహి ఇటీవల భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఢిల్లీ మెట్రోలో ప్రయాణించారు. ఈ మెట్రో ప్రయాణం అద్భుతంగా ఉందంటూ ఆయన ఓ వీడియోను పంచుకున్నారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ అవుతోంది. మోదీ జాకెట్ ధరించి.. ఒక సాధారణ ప్రయాణికుడిలా ఖోస్రోషాహి మెట్రోలో ప్రయాణించారు. 'లక్షలాది మంది ప్రజలు తమ రోజువారీ విధులకు వెళ్లేందుకు ఈ మెట్రోను ఉపయోగిస్తున్నారు' అని ఆయన అన్నారు. ఉబర్ యాప్ ద్వారా మెట్రో టికెట్ బుక్ చేసుకుని తన ప్రయాణాన్ని పూర్తి చేశారు. అనంతరం ఆయన మాటాడుతూ.. ఈ ప్రయాణం ఎంతో సాఫీగా, సమర్థవంతంగా సాగిందన్నారు. సాధారణ ప్రజలకు ఇది అందుబాటు ధరలో ఉందని, నమ్మదగినదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఉబర్ కేవలం కార్ రైడ్‌లకే పరిమితం కాదన్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటో, బస్సులు, మెట్రో వ్యవస్థలతో సహా అన్ని రవాణా మార్గాలను ఒకే ప్లాట్‌ఫామ్ పైకి తీసుకురావడమే తమ కంపెనీ లక్ష్యమన్నారు. భారత్‌లోని ప్రజా రవాణా వ్యవస్థలతో ఉబర్ తన భాగస్వామ్యాన్ని పెంచుకుంటుందన్నారు. దేశవ్యాప్తంగా తమ యాప్ ద్వారా కోటికి పైగా మెట్రో రైడ్‌లు బుక్ అయ్యాయన్నారు.

## జియో ప్లాట్‌ఫామ్స్ ఎండీగా ఆకాశ్ అంబానీ

ఢిల్లీ: రిలయన్స్‌కు చెందిన డిజిటల్ సేవల సంస్థ జియో ప్లాట్‌ఫామ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆకాశ్ అంబానీ నియమితులయ్యారు. ఏప్రిల్ 9 నుంచి ఈ నియామకం అమల్లోకి వచ్చినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఐదేళ్ల కాలం పాటు ఆయన ఆ పదవిలో కొనసాగుతారని మే 7న సమర్పించిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓకు సన్నద్ధమవుతున్న వేళ ఈ నియామకం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఏడాది మే నెలాఖరున లేదా జూన్‌లో ఐపీఓకు సంబంధించి ముసాయిదా పత్రాలను సెబీకి సమర్పించే అవకాశం ఉంది. జియో ప్లాట్‌ఫామ్ టెలికాం విభాగమైన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ బోర్డులో 2014 అక్టోబర్ నుంచి ఆకాశ్ అంబానీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2022 జూన్‌లో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు.

## మోదీ పిలుపు వేళ.. వర్క్ ఫ్రమ్ హోమ్‌పై హర్షగోయెంకా పోస్ట్



పశ్చిమాసియా సంక్షోభం వేళ ప్రధాని మోదీ ప్రతిపాదించిన పలు పొదుపు చర్యలు పాటించేందుకు ఆర్‌పీజీ గ్రూప్ సిద్ధమైంది. దానిలో భాగంగా ఇప్పటికే ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆ సంస్థ ఛైర్మన్ హర్ష గోయెంకా వెల్లడించారు. "ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు తగ్గట్టుగా మా ఆర్‌పీజీ గ్రూప్ స్పందించింది. ఇతర కార్పొరేట్ సంస్థలు కూడా దానిని పాటిస్తాయని ఆశిస్తున్నాను" అంటూ ఉద్యోగులకు జారీ చేసిన అంతర్గత అడ్వైజరీని గోయెంకా ఎక్స్ వేదికగా షేర్ చేశారు. దేశీయ విమాన ప్రయాణాలను గణనీయంగా తగ్గించుకోవాలి, నగరాల మధ్య రాకపోకలను సాధ్య మైనంత నివారించుకోవాలి. ఇంటినుంచి పనిచేయగల ఉద్యోగులను ఆ దిశగా ప్రోత్సహించాలి. నిత్యం జరిగే అంతర్గత సమీక్షలు, సమావేశాలను సాధ్యమైనంతగా వర్చువల్‌గా నిర్వహించాలి. ఉద్యోగులు కార్ పూలింగ్, ప్రజా రవాణా వైపు మొగ్గు చూపాలి. అలాగే ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాలకు మారాలని గ్రూప్ కంపెనీలకు సూచించారు. అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతలతో అంతర్జాతీయంగా ఇంధన సంక్షోభం నెలకొంది. చమురు ధరలు భగ్గుమంటున్నాయి. మన దిగుమతుల్లో చమురు, బంగారం కొనుగోలుకే అధికభాగం విదేశీ మారక నిల్వలను వినియోగిస్తున్నాం.. వీటిని జాగ్రత్తగా ఖర్చుచేయాల్సిన అవసరముంది. ఇప్పటికే మోదీ సూచనలతో ప్రభుత్వపరంగా జరిగే వ్యయాన్ని కట్టడి చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు, సంస్థలు చర్యలు తీసుకునేందుకు ముందుకు వస్తున్నాయి. తమ సంస్థ ఉద్యోగులు తప్పకుండా వారంలో ఒకరోజు ఇంటినుంచి పనిచేయాలని షాదీ.కామ్ సీఈఓ అనుపమ్ మిత్తల్ ఇప్పటికే ప్రకటించారు.

## అమెరికా దిగ్గజ సంస్థల్లో లేఆఫ్‌లు..!




ప్రముఖ నెట్‌వర్కింగ్ సంస్థ 'సిస్కో'.. మరోవిడత ఉద్యోగ కోతలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో దాదాపు 4,000 మందిని తొలగించాలని యోచిస్తున్నట్లు తెలిపింది ఇది మొత్తం సిబ్బందిలో 5 శాతం కంటే తక్కువని పేర్కొంది. దీర్ఘకాలిక వృద్ధికి సంబంధించిన రంగాల వైపు పెట్టుబడులను మళ్లించే ప్రయత్నంలో భాగంగానే ఈ మార్పులు ఉన్నాయని సీఈవో చక్ రాబిన్స్ వివరించారు. మరోవైపు.. మూడో త్రైమాసికంలో 12 శాతం వృద్ధితో 15.8 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరినట్లు కంపెనీ వెల్లడించింది. మైక్రోసాఫ్ట్ నేతృత్వంలోని లింక్డిన్ వందల సంఖ్యలో ఉద్యోగాలను తొలగించనుంది. మొత్తం ఉద్యోగుల్లో 5 శాతం అంటే దాదాపు 875 మందిని తొలగిస్తున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా సంస్థాగతంగా నిలదొక్కుకునేందుకు పలు మార్పులు అమలుచేశామని ఈ అమెరికా సంస్థ ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. మరోవైపు వాల్‌మార్ట్ 1000 మంది ఉద్యోగులను తొలగించనుంది లేక వేరే విభాగాలకు బదిలీ చేయనుంది. ఈ విషయాన్ని అమెరికాకు చెందిన ప్రముఖ సంస్థ వాల్‌మార్ట్ వెల్లడించింది. గ్లోబల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రొడక్ట్ బృందాలను విలీనం చేయనుంది.

## టాటా మోటార్స్ డివిడెండ్ 200%

**న్యూఢిల్లీ:** వాణిజ్య వాహన దిగ్గజం టాటా మోటార్స్, మార్చి త్రైమాసికంలో రూ.1,793 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2024–25 ఇదే కాల లాభం రూ.1,340 కోట్లతో పోలిస్తే ఇది 33.8% అధికం. మొత్తం ఆదాయం సైతం రూ.21,863 కోట్ల నుంచి రూ.26,098 కోట్లకు పెరిగింది. మొత్తం వ్యయాలు మార్పు లేకుండా రూ.24,134 కోట్లుగా నిలిచాయి. సమీక్షిస్తున్న త్రైమాసికంలో వాహనాల టోకు అమ్మకాలు 1.32 లక్షలకు చేరుకున్నాయి. ఏడాది కిందటి జనవరి–మార్చితో పోలిస్తే ఇవి 25% అధికం. కార్మిక చట్టాల ప్రభావం: పూర్తి ఆర్థిక సంవత్సరాని (2025–26)కి సంస్థ నికర లాభం రూ.3,030 కోట్లుగా నిలిచింది. 2024–25 లాభం రూ.3,195 కోట్లు. కొత్త కార్మిక చట్టాల అమలు, విభజన సంబంధిత వ్యయాల కారణంగా ఈసారి లాభం కాస్త తగ్గింది. టాటా మోటార్స్ కాస్తా టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్, టాటా మోటార్స్(ఇది వాణిజ్య వాహన విభాగం)గా విడిపోయిన సంగతి తెలిసిందే. మొత్తం ఆదాయం మాత్రం రూ.58,217 కోట్ల నుంచి రూ.83,855 కోట్లకు చేరుకుంది. 2025–26లో వాహన టోకు అమ్మకాలు 2024–25తో పోలిస్తే 14% వృద్ధితో 4.28 లక్షలకు చేరుకున్నాయి. మందగమనం కనిపించొచ్చు: వాఘ్ 2025–26లో వాణిజ్య వాహన పరిశ్రమలో స్పష్టమైన మార్పు కనిపించిందని, కొవిడ్ పరిణామాలకు ముందు నాటి గరిష్ఠస్థాయిలను అధిగమించాయని టాటా మోటార్స్ ఎండీ, సీఈఓ గిరీశ్ వాఘ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ అనిశ్చితులున్నా.. ప్రస్తుతం కూడా గిరాకీ సంబంధిత మూలాలు బలంగానే ఉన్నాయని, అయితే స్వల్పకాలంలో కాస్త మందగమనం కనిపించొచ్చన్నారు.

### గుడ్ల ధరలు

హైదరాబాద్ ₹ 5.25 | వరంగల్ ₹ 5.27

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

₹ 1,48,800 (22 క్యారెట్లు) | ₹ 1,62,330 (24 క్యారెట్లు)

### వెండి ధరలు (కేజీ)


హైదరాబాద్

₹ 3,15,000

# మృత్యు హంటా..

### కలవరపెడుతోన్న హంటా.. వ్యాక్సిన్‌కు నిధుల తంటా..



**న్యూఢిల్లీ:** క్రూజ్ నౌక ఎంవీ హ్వాండియస్‌లోని ప్రయాణికులు హంటావైరస్ బారిన పడటంతో ఇటీవల యావత్ ప్రపంచం ఉలిక్కిపడింది. శ్వాసకోశ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ఈ వైరస్ కారణంగా మరణాల రేటు కూడా అధికంగా ఉండటం భయాందోళనలు రేకెత్తించింది. ఈ వైరస్‌కు వ్యాక్సిన్ కూడా లేకపోవడంతో వ్యాప్తిని కట్టడి చేసే చికిత్సపై శాస్త్రవేత్తలు పరిశోధనలు ప్రారంభించారు. అయితే, హంటాకు దశాబ్దం క్రితమే వ్యాక్సిన్ రావాల్సి ఉండగా.. నిధుల కొరతతో నాటి ప్రయత్నాలు ఆగిపోయినట్లు తెలిసింది. ఈ మేరకు వ్యాక్సిన్ ప్రయోగాల్లో భాగమైన చిలీ శాస్త్రవేత్తలు అంతర్జాతీయ మీడియాతో నాటి తమ అనుభవాలను పంచుకున్నారు. చిలీలోని ఓ యూనివర్సిటీలో వైరాలజీ శాస్త్రవేత్త మరియా జోస్ బరియా నేతృత్వంలోని బృందం హంటా వైరస్‌పై ప్రయోగాలు చేపట్టింది. ముఖ్యంగా మనుషుల నుంచి మనుషులకు సోకే ఆండిస్ అనే రకం హంటా వైరస్‌ను ఎదుర్కొనే యాంటీబాడీ సామర్థ్యాలపై ఈ శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపారు. ఈ క్రమంలోనే 2016లో వీరు తమ ప్రయోగాల్లో కీలక ముందడుగు సాధించారు. జంతువులపై ఈ యాంటీబాడీలను పరీక్షించగా అవి సత్ఫలితాలనిచ్చాయి. తర్వాత మనుషులపై ప్రయోగాల కోసం ప్రయత్నాలు చేసినప్పటికీ నిధుల కొరత కారణంగా ముందుకెళ్లలేకపోయామని శాస్త్రవేత్త మరియా జోస్ గుర్తుచేసుకున్నారు. హ్యూమన్ ట్రయల్స్ కోసం దాదాపు 7 మిలియన్ డాలర్లు ఖర్చవుతుందని అంచనా వేసినట్లు ఆమె తెలిపారు. నిధుల కోసం ఎన్నో అంతర్జాతీయ సంస్థలను సంప్రదించామని తెలిపారు. ఈ క్రమంలోనే కొవిడ్ మహమ్మారి వచ్చి తమ ప్రయత్నాలను ఆటంకం కలిగించిందని పేర్కొన్నారు. ఒకవేళ తక్షణమే నిధులు అందినా.. వ్యాక్సిన్‌పై ప్రయోగాలు పూర్తయ్యేందుకు కనీసం 12 నుంచి 24 నెలల సమయం పడుతుందని తెలిపారు. సాధారణంగా ఈ హంటావైరస్‌లో 40 రకాలున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. వాటిని ఓల్డ్ వరల్డ్, న్యూ వరల్డ్‌గా విభజించారు. న్యూ వరల్డ్ వైరస్‌లు ఉత్తర, దక్షిణ అమెరికాల్లో ఎక్కువగా కనిపిస్తుంటాయి. చిలీలో ఏటా 40 నుంచి 60 కేసులు వెలుగుచూస్తున్నాయి. వీటిలో మరణాల రేటు 40శాతంగా ఉంటోంది. ఈ ఏడాది కూడా ఇప్పటికే 39 హంటా వైరస్ కేసులు నమోదు కాగా.. 13 మరణాలు సంభవించాయి. దక్షిణ అర్జెంటీనాలోనూ 42 కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ కారణంగా ఊపిరితిత్తుల్లో నీరు చేరడంతో పాటు కొన్నిసార్లు తీవ్ర పరిణామాలు తలెత్తవచ్చు. ఇటీవల అర్జెంటీనా నుంచి బయల్దేరిన హ్వాండియస్ నౌకలో పలువురు ఈ వైరస్ బారిన పడిన సంగతి తెలిసిందే. వీరిలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ నౌకలో వెలుగు చూసింది ప్రమాదకర ఆండిస్ రకం హంటా వైరస్ అని అధికారులు నిర్ధరించారు. బాధితుడికి చాలా సన్నిహితంగా వచ్చినప్పుడు ఇది వ్యాపిస్తుంది.

## టేస్టీ నిబుల్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా మిలింద్ సోమన్

### పాన్–ఇండియా క్యాన్డ్ ట్యూనాపై దృష్టి సారించి విస్తరణ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** హెచ్‌ఐసి–ఎబిఎఫ్ స్పెషల్ ఫుడ్స్ వారి వినియోగదారుల బ్రాండ్ అయిన 'టేస్టీ నిబుల్స్', మిలింద్ సోమన్‌ను తమ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించింది. ముఖ్యంగా ఆరోగ్యానికి ప్రాధాన్యతనిచ్చే కన్వీనియన్స్ ఫుడ్ విభాగంలో పాన్–ఇండియా వృద్ధిని వేగవంతం చేయడానికి కంపెనీ ప్రణాళికలను వివరిస్తూ ఈ ప్రకటన చేసింది. పాన్–ఇండియా విస్తరణపై దృష్టి సారించిన ఈ బ్రాండ్ వృద్ధి ప్రయాణంలో ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. ఈ విస్తరణలో భాగంగా, తమ ప్రధాన విభాగమైన క్యాన్డ్ ట్యూనాపై వ్యూహాత్మకంగా దృష్టి కేంద్రీకరించింది. టేస్టీ నిబుల్స్‌లో, ఆరోగ్యం, సౌలభ్యం, విశ్వాసం కలిసే చోటనే ఆహార భవిష్యత్తు ఉంటుందని మేము ఎల్లప్పుడూ నమ్ముతాము. మిలింద్ సోమన్ మాతో చేరడంతో, ట్యూనాని రోజువారీ భారతీయ ఆహారంలో ఒక భాగంగా మార్చే దిశగా మేము ఒక ముఖ్యమైన అడుగు వేస్తున్నాము. భారతదేశం ఇంకా చాలా ప్రారంభ దశలో ఉంది. వేదిక లో ట్యూనా వినియోగం, మరియు ఇది బహుమతులు ఒక భారీ అవకాశం కోసం మమ్మల్ని కు "లక్షలాది కుటుంబాలకు స్వచ్ఛమైన, అధిక నాణ్యత గల ప్రోటీన్ ఎంపికను పరిచయం చేస్తున్నాము" అని మేనేజింగ్ డైరెక్టర్ చెరియన్ కురియన్ అన్నారు. దర్శకుడు, రుచికరమైన నిబ్బిల్స్ వద్ద ది కంపెనీ యొక్క బ్రాండ్ రాయబారి ప్రకటన న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమానికి వైస్ ప్రెసిడెంట్ (సేల్స్) సునీల్ పి కృష్ణన్, మనోజ్ కూడా హాజరయ్యారు. టిపి, సీనియర్ మేనేజర్ – కీ ఖాతాలు, వెంట తో పంపిణీదారులు, కీ పరిశ్రమ ఇ–కామర్స్ మరియు క్విక్–కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి వాటాదారులు, ప్రతినిధులు.




## చెక్కెర ఎగుమతులపై కేంద్రం నిషేధం

తీసుకున్నట్లు తెలు స్తోంది. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ పరిధిలోని విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం.. ముడి, తెల్ల, శుద్ధి చేసిన చక్కెరలకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టంచేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు లేదా తదుపరి ఆదేశాలు జారీ అయ్యేవరకు ఈ నిషేధం కొనసాగుతుందని తెలిపింది. అయితే, ఈ ఉత్తర్వులకు ముందే లోడింగ్ ప్రారంభమైనా, చక్కెర నిల్వలను కస్టమ్స్‌కు అప్పగించినా వాటి ఎగుమతులకు అనుమతిస్తామని వెల్లడించింది. కాగా.. ఇప్పటికే కుదిరిన ఒప్పందాల ప్రకారం ఐరోపా, అమెరికాకు ఈ ఎగుమతుల నిషేధం వర్తించదని ప్రభుత్వం పేర్కొంది.

## సుంకం పెంచితే బంగారం కొనడం తగ్గుతుందా?

### గతంలో భిన్న పరిస్థితులు

**న్యూఢిల్లీ:** బంగారంపై సుంకాన్ని రెట్టింపునకు పెంచడం వల్ల, గిరాకీ తగ్గుతుందా? వాణిజ్య లోటు అదుపులోకి వస్తుందా? విదేశీ మారకపు ద్రవ్యాన్ని కొంతమేర కాపాడుకోగలమా.. అనే సందేహాన్ని పరిశ్రమ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. బంగారాన్ని లోహం రూపంలో పలు దేశాల కేంద్రబ్యాంకులు భారీగా నిల్వ ఉంచుకుంటుంటే, మనదేశంలో మాత్రం ప్రజలే అధికంగా ఆభరణాల కోసం కొనుగోలు చేస్తున్నారు. పలు దేశాల్లో ప్రతిఫలం కోసమే ఎక్కువగా బంగారంపై పెట్టుబడులు పెడుతుంటారు. ఇటీవలి సంవత్సరాల్లో ధర బాగా పెరుగుతున్నందున, సంపద వృద్ధి కోసమూ మనదేశంలోనూ బంగారం బిస్కెట్లు, నాణేలు కొనడం అధికమవుతోంది. పసిడి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈటీఎఫ్)ల్లోనూ పెట్టుబడులు పెడుతున్నారు. ఇప్పుడు వీటిపై ప్రభావం ఎలా ఉంటుందో పరిశీలించాలి. గతంతో పోలిస్తే, దేశీయంగా బంగారంపై పెట్టుబడులు పెరుగుతున్నాయని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) ఇటీవలి నివేదికలో పేర్కొంది. ధర బాగా పెరుగుతున్నందునే బంగారం బిస్కెట్లు, నాణేలు, పసిడి ఈటీఎఫ్‌లు, డిజిటల్ గోల్డ్‌పై పెట్టుబడులు పెట్టే వారి సంఖ్య అధికమవుతోంది. అంతర్జాతీయంగా ధర పెరుగుతుంటే, ఇకపై కూడా వీటిపై పెట్టుబడులు కొనసాగుతాయని.. పన్ను భారం పెరిగినా ప్రభావం ఉండదని అంచనా వేస్తున్నారు. అందువల్ల గిరాకీపై పెద్దగా ప్రతికూల ప్రభావం ఉండకపోవచ్చంటున్నారు. ఎగుమతుల కోసం సుంకం లేకుండా తెప్పించే బంగారానికి, కిలోకు రూ.28–30 లక్షల బ్యాంక్ గ్యారెంటీలను సమకూర్చుకోవాల్సి వస్తుందని, ఇది చిన్న సంస్థలకు ఇబ్బంది కరమని జెమ్స్ అండ్ జువెలరీ ఎగుమతుల ప్రోత్సాహక మండలి పేర్కొది. మనదేశం 2019 నుంచి కూడా ఏటా 700–800 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకుంటూనే ఉంది. ఈ సమయంలో పసిడి ధర గణనీయంగా పెరిగినా కూడా, గిరాకీ–కొనుగోళ్లలో మార్పు రాలేదు. తాజా సుంకాల వల్ల పసిడి–వెండి ధరలు గతం కంటే 10% వరకు భారమవుతున్నాయి. అంతర్జాతీయంగా ధర పెరిగితే, ఇది మరింత పెరుగుతుంది. ఈ నేపథ్యంలో, ఆభరణాల గిరాకీపై 10–15% ప్రభావం పడుతుందని వ్యాపార సంఘాలు అంచనా వేస్తున్నాయి. అంటే దేశ చెల్లింపుల భారం 10–15 బిలియన్ డాలర్లు తగ్గొచ్చని భావిస్తున్నారు. పసిడిపై దిగుమతి సుంకం అధికంగా ఉన్నందునే, స్మగ్లింగ్ ఎక్కువగా జరుగుతోందని.. బిల్లు లేకుండా దేశీయంగా వ్యాపారం జరుగుతున్నందున, ఆభరణాల స్వచ్ఛత రీత్యా కొనుగోలుదార్లు మోసపోతున్నారనే భావనతో 2024–25 బడ్జెట్‌లో సుంకాన్ని 15% నుంచి 6 శాతానికి తగ్గించారు. ఇప్పుడు మళ్లీ 6% నుంచి 15 శాతానికి పెంచారు. 'ఇప్పుడు కూడా తక్కువ ధరకు ఆభరణాలు విక్రయిస్తామంటే, బిల్లు లేకుండా కొనుగోలు చేద్దామనుకునేవారు ఉంటారు. మనదేశంలో సహజంగా 22 క్యారెట్ల (916 స్వచ్ఛత) ఆభరణాలనే విక్రయిస్తారు. ఈ స్వచ్ఛత తక్కువగా ఉన్నా, బిల్లు లేకుండా కొన్నప్పుడు, సదరు వ్యాపారులను ప్రశ్నించే అవకాశం వినియోగదారులకు ఉండదు. కానీ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సామాన్యులే ఇలాంటి కొనుగోళ్లకు ముందుకు వస్తుంటారు' అని విశ్లేషిస్తున్నారు.

### స్మగ్లింగ్ ఆపేందుకు నిశిత పరిశీలన

విలువైన లోహాలపై సుంకాల భారం రెట్టింపైనందున, దేశంలోకి దొంగచాటుగా తెచ్చేందుకు (స్మగ్లింగ్) ప్రయత్నించేవారి సంఖ్య పెరగొచ్చని భావిస్తున్నారు. ఇలాంటివి నిరోధించేందుకు రెవెన్యూ ఇంటెలిజెన్స్, కస్టమ్స్ అధికారులు తమ నిఘాను మరింత పెంచనున్నారు. సముద్ర తీరాలున్న మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్, పశ్చిమబెంగాల్‌లో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతుంటాయని అధికారులు చెబుతున్నారు. కేరళ విమానాశ్రయాలోనూ అధికంగానే పసిడి పట్టుబడుతూ ఉంటోంది. పొరుగు దేశాలతో భౌగోళికంగా సరిహద్దులు పంచుకునే అస్సాం, మణిపూర్, మిజోరం ప్రాంతాలపైనా నిఘా అధికం చేస్తున్నారు.

దుబాయ్ నుంచి దిగుమతులు పెరగొచ్చు: జీటీఆర్ఐ

'యూఏఈతో మనదేశానికి ఉన్న ఆర్థిక ఒప్పందాల ఫలితంగా, ఇతర దేశాల కంటే 1% తక్కువ సుంకంతో దుబాయ్ నుంచి బంగారం దిగుమతి చేసుకునే వీలుంది. 2022లో 120 టన్నుల బంగారం దుబాయి నుంచి రాగా, 2027కు ఇది 200 టన్నులకు చేరొచ్చని' పరిశోధనా సంస్థ జీటీఆర్ఐ అంచనా వేస్తోంది. బంగారం ధర బాగా పెరిగినప్పుడు, 1% సుంకం కూడా ప్రభావం చూపుతుందన్నది సంస్థ విశ్లేషణ. 2022 నుంచి పదేళ్ల వ్యవధిలో వెండిపై దిగుమతి సుంకాన్ని 10% నుంచి సున్నాకు చేరుస్తామని యూఏఈతో మనదేశం ఒప్పందం చేసుకోవడం గమనార్హం.

### బంగారంపై భారీగా సుంకం 6% నుంచి 15 శాతానికి..

10 గ్రాముల పసిడి రూ.1,66,250 – కిలో వెండి రూ.2,99,000

విదేశీ మారకపు ద్రవ్యాన్ని జాగ్రత్తగా వాడుకునేందుకు వీలుగా బంగారం కొనడాన్ని ఏడాదిపాటు ఆపేయాలని ప్రధాని మోదీ ప్రజలకు పిలుపు ఇచ్చిన 3 రోజుల్లోనే, విలువైన లోహాలపై దిగుమతి సుంకాలను భారీగా పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటివరకు బంగారం, వెండిపై దిగుమతి సుంకం 6% కాగా, దీన్ని 15 శాతానికి పెంచుతూ ఆదేశాలిచ్చింది. ప్లాటినంపై సుంకం 6.4% నుంచి 15.4 శాతానికి పెరిగింది. ఫలితంగా ఒక్కరోజులోనే మేలిమి (24 క్యారెట్ల) బంగారం 10 గ్రాముల ధర రూ.9,000లకు పైగా పెరిగి రూ.1,66,250కు, కిలో వెండి ధర రూ.21,000లకు పైగా దూసుకెళ్లి రూ.2,99,000కు చేరింది. పసిడిపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం 5% కాగా, ఇప్పుడు 10% అయ్యింది. దీనిపై వ్యవసాయ–మౌలిక వసతులు–అభివృద్ధి సెస్ 1% ఉండగా, 5% చేశారు. ఫలితంగా మొత్తం సుంకం 6% నుంచి 15 శాతానికి పెరిగింది. వస్తు సేవల పన్ను 3%లో మార్పు చేయలేదు. ఇది కూడా కలిపితే దేశీయంగా పసిడి–వెండిపై మొత్తం పన్ను 9.18% నుంచి 18.45 శాతానికి పెరిగింది. అంటే పన్నుభారం రెట్టింపును మించింది. పుత్తడి వినియోగంలో ప్రపంచంలోనే చైనా తరవాత రెండోస్థానంలో మనదేశం ఉంది. దేశీయంగా గనులు లేనందున, గిరాకీకి తగ్గట్లు మొత్తం బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్నాం. ఇందుకోసం భారీగా అమెరికన్ డాలర్లు వెచ్చించాల్సి వస్తోంది.

# ధాన్యం లిఫ్టింగ్‌లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలి

**ధాన్యం కొనుగోలు వేగవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్**



**కౌడిపల్లి మే 14, (జనంసాక్షి) :** కౌడిపల్లి మండలం మమ్మద్ నగర్ గ్రామంలోని శ్రీనివాస ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ఆర్డీవో డిఎం సివిస్ డిఎస్ఓ తాసిల్దార్ తో కలిసి అన్లోడింగ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, లిఫ్టింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కౌడిపల్లి మండలం మమ్మద్ నగర్ గ్రామంలోని శ్రీనివాస ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ఆర్డీవో డిఎం సివిస్ డిఎస్ఓ తాసిల్దార్ తో కలిసి అన్లోడింగ్ ను గోదాములను, సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వలు, లిఫ్టింగ్ పరిస్థితులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 27,314 మంది రైతులు నుండి 1,20,125.080 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు 13099 రైతులకు 150.82 కోట్లు. రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసినట్లు వివరించారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద వేగవంతంగా కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎక్కువకాలం కేంద్రాల వద్ద నిల్వ ఉంచకుండా వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం స్టాక్ పెండింగ్‌లో లేకుండా చూడాలని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 600 లారీలు ద్వారా ధాన్యం రవాణా వేగవంతంగా జరిగేందుకు ఆర్టీఓ శాఖ, రవాణా ఏజెన్సీలకు సూచించారు. కొనుగోలు కేంద్రానికి సమీపంలోనే రైస్ మిల్లులు ఉన్నచో ట్రాక్టర్ల ద్వారా కూడా ధాన్యాన్ని తరలించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా, లిఫ్టింగ్ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్, డిఎం జగదీష్, తాసిల్దార్ కృష్ణ . తదితరులు పాల్గొన్నారు.

# జనగణన నమోదు పారదర్శకంగా జరగాలి

- ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు సమన్వయంతో కార్యక్రమం దిగ్విజయం చేయాలి
- ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి సమాచారం సేకరించాలి : జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్



**శేరిలింగంపల్లి, మే 14 (జనంసాక్షి):** ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న (సెన్సస్-2026) జనగణన నమోదు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు కలిసి చక్కటి సమన్వయంతో కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ సూచించారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం కమిషనర్ నారాయణ్ సెన్సస్-2026పై ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు, ఇతర అధికారులతో కలిపి జోనల్ కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని వివిధ వార్డులలో కొనసాగుతున్న జనగణన నమోదు ప్రక్రియను, కార్యక్రమ పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, 2021లోనే నిర్వహించాల్సిన జనగణన నమోదు కార్యక్రమం కొంత ఆలస్యమైనా ఈసారి పకడ్బందీగా కొనసాగాలని, ఎలాంటి ఉదాసీనతకు తావు లేకుండా కీలక సమాచారాన్ని సమగ్రంగా సేకరించి మొబైల్ ఫోన్ల ద్వారా పొందుపరచాలని సూచించారు. వీలైనంతవరకు జోన్ పరిధి ప్రజలకు జనగణన నమోదు ప్రక్రియ గురించి పూర్తిస్థాయి అవగాహన కల్పించడం ద్వారా ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు ఎలాంటి తాత్సారం లేకుండా వెంటనే సమాచారాన్ని అందించేలా మోటివేట్ చేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. సకాలంలో 'సెన్సస్-2026' పూర్తి చేయడం ద్వారా శేరిలింగంపల్లి జోన్‌కు గౌరవాన్ని ఆపాదించాలని, ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రతి అధికారి నిజాయితీతో కూడిన బాధ్యతను నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆయా వార్డులలోని ప్రతి ఇంటిని సెన్సస్ పరిధిలోకి తేవాలని, తద్వారా భవిష్యత్తులో జరగనున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు వనరుల లబ్ధిని వివరించడం ద్వారా స్వచ్ఛందంగా వారి సమాచారాన్ని అధికారులకు అందించేలా ఆయా కాలనీల అసోసియేషన్లు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు నోడల్ అధికారులు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని, తద్వారా ఎన్యూమరేటర్లకు తగిన సహకారాన్ని అందించడం ద్వారా పనిలో మరింత వేగాన్ని పెంపొందించాలని ఆయా అధికారులకు సూచించారు.

# యువకుడి అనుమానాస్పద మృతి

- పెళ్లికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి
- ఈదులపల్లి నల్ల చెరువులో శవమై కనిపించాడు
- నందిగామ మండల కేంద్రంలో విషాద ఛాయలు
- శోకసశీద్రంలో కుటుంబ సభ్యులు



**నందిగామ మే 14 (జనం సాక్షి) :** పెళ్లికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి మోటార్ సైకిల్ పై వెళ్లిన విజయేందర్ (24) చెరువులో శవమై కనిపించిన సంఘటన నందిగామ మండలం ఈదుల పల్లి నల్ల చెరువులో గురువారం ఆలస్యంగా వెలుగు చూసింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం .నందిగామ మండల కేంద్రానికి చెందిన ఏఎస్ఐ తినేటి లక్ష్మయ్య కుమారుడు విజయేందర్ బుధవారం ఉదయం మామిడిపల్లిలోని తమ బంధువుల వివాహానికి వెళు న్నానని ఇంట్లో చెప్పి మోటార్ సైకిల్ పై వెళ్లినట్లు తెలిపారు. మరుసటి రోజు ఉదయం గురువారం చెరువుగట్టుపై మోటార్ సైకిల్, దుస్తులు, ఫోన్ అగుపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించినట్లు చెప్పారు. మోటార్ సైకిల్ ఫోన్ నెంబర్ ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు నందిగామ గ్రామానికి చెందిన మృతుడు తినేటి విజయేందర్‌గా గుర్తించి కుటుంబ సభ్యుల కు సమాచారం అందించారు. ఈత కోసం వెళ్ళాడా..? లేదా చేపలు పట్టడానికి వెళ్లి మృతి చెంది ఉంటాడా..? అన్ని కోణాల్లో విచారిస్తున్నామని జరుపుతున్నట్లు స్టేషన్ ఇన్స్పెక్టర్ తెలిపారు. నందిగామ యువకుడు మృతి చెందారన్న సమాచారం తెలిసిన నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్,.వార్డ్ సభ్యులు శివగళ్ళ ప్రవీణ్ హుటాహుటిన ఈదులపల్లి గ్రామానికి వెళ్లి నల్లచెరువును సందర్శించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నందిగామ ఏఎస్ఐ గోపాల్ శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ఆస్పత్రికి తరలించారు. ఈ విషాదకర సంఘటనతో మామిడిపల్లి.. ఇటు నందిగామ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

# తెలంగాణ ప్రజలు దొంగల నుండి అప్రమత్తంగా ఉండాలి

- ప్రజా ప్రతినిధులు అభివృద్ధి మార్గంలో ప్రయాణించాలి
- ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



**కరీంనగర్ బ్యూరో, మే 14 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రజలు దొంగల నుండి అప్రమత్తంగా ఉండాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. గురువారం ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు అభివృద్ధి మార్గంలో ప్రయాణిం చాలన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో వారం రోజుల క్రితం జరిగిన నగల దోపిడీ, హైదరాబాదులో రిటైర్డ్ ఐపీఎస్ భార్యను హత్య చేయడం చూస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన వారు లక్షలాది మంది ఇక్కడ పలువృత్తుల్లో ఉండడం వలన అన్ని రాష్ట్రాల్లో ఉన్న దొంగలకు తెలంగాణ విషయాలు తెలుసుకోవడం చాలా సులభం అయిందన్నారు. తెలంగాణలో సులభంగా దొంగతనం చేసి పారిపోవచ్చని ఒక ఆలోచనలతో వారు ఉన్నట్లు అనిపిస్తుందని , తెలంగాణ పోలీసులు వారి డ్యూటీని వారు చేస్తున్నప్పటికీ ప్రజలు ఒక అప్రమత్తమైన సెక్యూరిటీ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తెలంగాణ సమాజాన్ని అప్రమత్తం చేయవలసిన బాధ్యత తెలంగాణ ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. ఈ విషయమై ప్రతిపక్ష బిఆర్ఎస్ నేత కేటీఆర్ కరీంనగర్ లో మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలు పై, ప్రతి స్పందించిన కరీంనగర్ ఎంపీ కేంద్ర హోమ్ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ సంబంధంలేని ఘాటైన విషయాలను మాట్లాడారని, దాన్ని సవాల్ చేస్తూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ కు వచ్చి విమర్శించడం, సవాళ్లు, ప్రతి సవాళ్లు చేయడం దీన్ని రియాక్షన్‌గా బీజేపీ పార్టీ కార్పొరేటర్లు వారి అన్యయులు కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం ఇదంతా వీరు కరీంనగర్ ను ఎటు వైపు తీసుకపోవాలనుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. పక్క జిల్లా వరంగ ల్ నాయకులు ఆరువేల కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అలట్ చేయించుకున్నారు. కరీంనగర్‌కు మరి మీరు ఏం తీసుకువచ్చారని అడిగారు. కరీంనగర్ ను గ్రీన్ సిటీని, అలాగే యువత ఉద్యోగాలు, పరిశ్రమ లు, ప్రభుత్వ విద్యాలయాలను ఎట్ల తీసుకురావాలనే ఆలోచనలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ మీడియా సమావేశంలో సిగిరి శ్రీధర్, ఎడ్ల రామ్ కుమార్, కొంపల్లి రవీందర్, బైరం రాజేందర్‌లు పాల్గొన్నారు




## నీట్ పేపర్ లీకేజీపై నిరసనగా ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దహనం

**కరీంనగర్ టౌన్ మే 14 (జనం సాక్షి) :** ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీకేజీ ఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధా న్ దిష్టిబొమ్మను దహనం చేశారు.నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించా రు. దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారని మండిపడ్డారు. వెంటనే ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, విద్యార్థులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు"

*జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. సత్తు మల్లేష్*

**కరీంనగర్ బ్యూరో, మే 14 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా గ్రంథాలయ దినోత్సవం నేడు (శుక్రవారం రోజు) కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. సత్తు మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు, యువతలో పుస్తక పఠనం పై ఆసక్తి పెంపొందించడం, గ్రంథాలయాలను ప్రజలకు మరింత చేరువ చేయడం, ఆధునిక సౌకర్యాలతో విద్యా వాతావరణాన్ని అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శనలు, పఠన అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు ప్రత్యేక సదస్సులు, డిజిటల్ లైబ్రరీ సేవల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలకు గ్రంథాలయ సేవలను మరింత విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్య పేదల భవిష్యత్తును, రాష్ట్ర భవిష్యత్తును మార్చగల శక్తి అని పేర్కొంటూ ప్రజలు, విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. సత్తు మల్లేష్ కోరారు.

# అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

**ప్రజా పాలనలో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరుతోంది : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**తలకొండపల్లి (ఆమనగల్), మే 14 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ నరేందర్ రెడ్డి, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, మహిళలు సుమారు 100 మంది ఎమ్మెల్యే సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమనగల్ పట్టణంలోని కళ్యాణ్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి ప్రపంచ దేశాలకు ఆదర్శం అవుతోందన్నారు. రాష్ట్రంలో రైతాంగం, అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతోందని, ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం అన్ని వర్గాలకు, ప్రతి ఇంటికి చేరుతోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా ముందుకు దూసుకెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ పత్యా నాయక్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జగన్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీశైలం, నాయకులు గుర్రం కేశవులు, పయ్యావుల రమేష్, మెకానిక్ బాబా, రాజేందర్ నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

# బండి భగీరత్‌ను వెంటనే అరెస్టు చేయాలి

- ఆమనగల్లులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ
- మహిళలకు భద్రత కల్పించలేని ప్రభుత్వం గద్దె దిగాలి
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్




**తలకొండపల్లి(ఆమనగల్)మే14 (జనంసాక్షి):** మైనర్ బాలికను లైంగికంగా వేధింపులకు గురిచేసిన కేసులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్ ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపుమేరకు ఆమనగల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా,ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆమనగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ కౌన్సిలర్ లు ప్రజలు వేలాదిమంది మహిళలతో కలిసి పెద్ద ఎత్తున హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి గుండా నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.మైనర్ బాలికను వేధించిన బండి భగీరత్ ను వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు.సామాన్యులకు ఓ న్యాయం రాజకీయ అండతో పలుకుబడి కలిగిన ప్రజా ప్రతినిధులకు ఓ న్యాయమా అంటూ నినాదాలు చేశారు.బండి సంజయ్ డౌన్ డౌన్,ఆడపిల్లలకు భద్రత కల్పించని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పి కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాపిశెట్టి రాము,ఎనుముల రమేష్,ఎంగలి భాగ్యలక్ష్మి,నాగిళ్ల జగన్,పుల్లారెడ్డి అనూష,వీరయ్య,నాయకులు సయ్యద్ ఖలీల్,సైదులు గౌడ్,అమృతం పాండు,సతీష్,శ్రీను,జంతుక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో 24 గంటల పాటు తాగునీటి సరఫరా బంద్

**జడ్చర్ల, మే 14 (జనంసాక్షి):** జడ్చర్ల పురపాలక పరిధిలో మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ మార్గం మరమ్మతుల కారణం గా శుక్రవారం ఉదయం 8 గంటల నుండి శనివారం ఉదయం 8 గంటల వరకు నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మహబూబ్ నగర్ మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ డి. శ్రీనివాస్ గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. 44వ జాతీయ రహదారి పై వంతెన సమీపంలోని మార్గంలో పైప్‌లైన్ మార్చే పనుల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీనివల్ల మల్లెబోయిన పల్లి శుద్ధి కేంద్రం నుండి నీరు పొందే ప్రాంతా లకు అంతరాయం కలగనుందని, ప్రజలు ముందుగానే నీటిని నిల్వ చేసుకుని సహకరించాలని కోరారు.

## విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి

**బోయిన్ పల్లి మే 14 (జనం సాక్షి) :** మామిడి తోటలో విద్యుత్ వైర్లు తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఓ కౌలు రైతు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన గురువారం కోరెం గ్రామంలో చోటుచేసుకుంది. వేములవాడ రూరల్ సీఐ ఎం. శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన గన్నేబోయిన చంద్రయ్య (49) అనే రైతు, కోరెం గ్రామ శివారులో ఓ మామిడి తోటను కౌలుకు తీసుకున్నాడు. తోటలో అమర్చిన విద్యుత్ వైర్లను తొలగించే క్రమంలో, వైరును చేతికి చుట్టుకుంటూ వెళ్తుండగా మధ్యలో ఉన్న జాయింట్ వద్ద విద్యుత్ ప్రవహించింది. ఈ క్రమంలో చంద్రయ్య ఎడమ చేతి మణికట్టుకు తీవ్రమైన షాక్ తగలడంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయన వద్దకు వెళ్లి పరిశీలిం చగా, అప్పటికే చంద్రయ్య మృతి చెంది ఉన్నాడు. చంద్రయ్య అకాల మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు.

# 'ప్రయాస్'పై అవగాహన సదస్సు




**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ హాలులో 'ప్రయాస్' కార్యక్రమంపై అవగాహన సదస్సు యస్ఓటు జియం కె.చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల భవిష్యనిధి,పెన్షన్ దావాలను తక్షణ పరిష్కారానికి సంబంధించి చురుకైన చర్యలు తీసుకోవడం ద్వారా జీరో పెండెన్సీ సాధించడం ముఖ్య లక్ష్యంగా ఈ సమావేశాన్ని గురువారం నిర్వహించారు.ఈ సమావేశంలో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపీఎఫ్) ప్రతినిధులు భరత్ కుమార్ (ఆర్‌సీ-2), గోవర్ధన్ (ఆర్‌సీ-2) ప్రత్యేక అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 69రివైజ్డ్ పిపిఓ ఆర్డర్స్‌ను పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డికి అందించారు.ఈ సందర్భంగా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపీఎఫ్) ప్రతినిధులు భరత్‌కుమార్ (ఆర్‌జీ-2), గోవర్ధన్ (ఆర్‌సీ-2) మాట్లాడుతూ రిటైర్ అయ్యే కార్మికులకు వారి హక్కులైన పిఎఫ్,పెన్షన్ సొమ్మును ఎటువంటి జాప్యం లేకుండా అందించేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.దరఖాస్తు లోన్స్ కొరకు సరియైన పత్రాలు సమర్పించాలని తెలిపారు.ఈ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని, తద్వారా క్లెయిమ్‌ల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని వారు తెలిపారు.ఈ సంయుక్త కార్యాచరణ ద్వారా సింగరేణి కార్మికులకు మెరుగైన సామాజిక భద్రతా సేవలను అందించడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.సామాజిక భద్రతను పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా, కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపీఎఫ్),పెన్షన్ క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించి,'జీరో పెండెన్సీ' సాధించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ సమావేశంలో పర్సనల్ అధికారులు శ్రావణ్‌కుమార్, హన్మంతరావు,గనుల సంక్షేమ అధికారులు గణేష్, నిహాల్‌సాయి,నాగరాజు, రవీందర్,అకౌంట్స్ ఆఫీసర్ రజిని, సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాలో టిఆర్ఎస్‌ను బలోపేతం చేస్తాం

- రానున్న నెల రోజులపాటు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా నిర్వహిస్తాం.
- తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్.



**కరీంనగర్ బ్యూరో, మే 14 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) జిల్లా ముఖ్య నాయకుల సమావేశం గురువారం రోజు హొటల్ మహతి కాన్ఫరెన్స్ హాల్ లో తెలం గాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ... తెలంగాణ రక్షణ సేన ను కరీంనగర్ జిల్లాలో బలోపేతం చెయ్యాలని త్వరలోనే అన్ని స్థాయిలలో జిల్లా, మండల, గ్రామ కమిటీలను వెయ్యాలని నిర్ణయం చేయడం జరిగిందని, అదేవిధంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ పిలుపు మేరకు మే 20 నుండి జూన్ 20 వరకు జెండా పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లాలో ఉన్న ప్రజా సమస్యల మీద టిఆర్ఎస్ పార్టీ పోరాటం చెయ్యాలని తీర్మానం చెయ్యడం జరిగింది. తెలంగాణలో ఉన్న ప్రజలు సర్వతోముఖ అభివృద్ధి చెందాలని దానికి సరైన వేదిక తెలంగాణ రక్షణ సేన అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ భావజాలాన్ని రాష్ట్ర స్థాయి నుండి గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చెయ్యాలని, కరీంనగర్ జిల్లాలో వచ్చే నెల రోజుల పాటు వాడవాడనా టిఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమంలో పార్టీ శ్రేణులకు ఉత్సవంగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావ సభలో రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ ప్రకటించిన పాంచజన్య సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాలని తద్వారా టీఆర్ఎస్ పార్టీ ప్రతి వర్గానికి చేరువ అవుతుందని, కవితమ్మ నాయకత్వం పట్ల విశ్వాసం కలిసి వచ్చే వారినందరి ని కలుపుకొని ముందుకు పోవాలని రానున్న రోజులలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన పోరాటం చేస్తామని కవితమ్మ నాయకత్వంలో కరీంనగర్ జిల్లాలో ఇప్పుడు ఉన్న రాజకీయ పార్టీల కంటే దీటుగా టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు లింగంపల్లి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అంకం శివరాణి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, చంటి శ్రీనివాస్, బుడిగె పర్శారం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై సమీక్ష

**ర్జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్**

**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి..ఉత్పాదకతను మెరుగుపరిచే లక్ష్యంతో మల్టీ డిపార్ట్‌మెంటల్ టీమ్ (ఎండీటీ) ఆధ్వర్యంలో గురువారం రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయ సెమినార్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భం గా నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు కీలక అంశాలపై చర్చించారు.ఉత్పత్తి లక్ష్యాలు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలు.యంత్రాల పనితీరు హెచ్ఈఎంఎం యూజీఎంఎం యంత్రాల పని గంటలను సమర్థవంతంగా వినియోగించు కోవాలని సూచించారు. ఉత్పాదకత వ్యయం ఏరియా..కంపెనీ స్థాయిలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే మార్గాలపై సమీక్ష చేశారు.సమన్వయం వివిధ విభాగాల మధ్య సమన్వయాన్ని పెంచి, ఉత్పత్తిలో ఎదురయ్యే ఆటంకాలను అధిగమించాలని సూచించారు.జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి అధికారులు..కార్మికులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కె.చంద్రశేఖర్,ఏరియా ఇంజనీర్ రామోహన్‌రావు, ఏజంట్స్, పర్సనల్, ఫైనాన్స్ విభాగాల అధిపతులు, ఐఈడి (ఐఈడీ),క్వాలిటీ కంట్రోల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం, మే 18 నుండి అన్ని గనుల వారీగా కార్మికులతో కూడా ఇటువంటి అవగాహన సమావేశాలు నిర్వహించనున్నట్లు జీఎం తెలిపారు.

# కేంద్ర పథకాల అమలులో సమగ్రత, పారదర్శకత పాటించాలి

- అర్హులందరికీ లబ్ధి చేకూర్చాలి : ఎంపీ డీకే అరుణ
- జిల్లా అధికారులు లక్ష్యసాధనపై దృష్టి సారించాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 14 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులందరికీ ఆయా పథకాల లబ్ది చేకూర్చాలని పాలమూరు ఎంపీ, దిశ కమిటీ చైర్పర్సన్ డీకే అరుణ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) మూడవ సమావేశం ఎంపీ డీకే అరుణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక, మున్సిపల్ చైర్పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా నిధులతో, కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి సుదీర్ఘంగా సమీక్షించారు. మొత్తం 45 ప్రభుత్వ శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ఎంపీ డీకే అరుణ అధికారులతో చర్చించారు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా క్షేత్రస్థాయిలో సక్రమంగా, పారదర్శకంగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీ సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో లోటుపాట్లు ఉంటే సరిచేసుకొని పూర్తి స్థాయిలో అమలు జరిగి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలన్నారు.
జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం మూడు నెలలకు ఒకసారి నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా నిధులతో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించి విజయవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. పథకాలు, కార్యక్రమాల అమలులో లోపాలు ఉంటే సరిచేసుకొని లబ్దిదారులందరికీ లబ్ది చేకూర్చాలన్నారు.
సమావేశంలో గత సమావేశంలో చర్చించిన అంశాలపై ఆయా శాఖలు తీసుకున్న చర్యల నివేదికపై చర్చించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ, గృహ నిర్మాణ, పంచాయతీరాజ్, విద్యా శాఖ, డీడబ్ల్యూఓ, ఎస్సీ అభివృద్ధి, ఆర్డబ్ల్యూఎస్, పౌర సరఫరాల శాఖ, నాబార్డు, మైనింగ్ శాఖ, పశు సంవర్ధక, మత్స్యశాఖ, భూగర్భ జల వనరుల శాఖ, జిల్లా మార్కెటింగ్, చీఫ్ ప్లానింగ్, ఉద్యాన శాఖ, ఇరిగేషన్, కార్మిక శాఖ, నేషనల్ హైవే, ఆర్డబీ, తంతి తపాల, జిల్లా పరిషత్, ఎల్డీఎం, డీఎఫ్ఓ, డీవైఎస్వో, ప్రజా ఆరోగ్య శాఖ, మున్సిపాలిటీలు, మిషన్ భగీరథ, చేనేత జౌళి శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాలపై సుదీర్ఘంగా సమీక్షించారు.
ఈ సమావేశంలో దిశ కమిటీ సభ్యులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎస్ఈలు, డీఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలి : జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే



**రాజన్న సిరిసిల్ల బ్యూరో,మే 14 (జనం సాక్షి) :** ధాన్యం కొనుగోల ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే సూచించారు. గురువారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోళ్ల ప్రక్రియ ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులను కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం కనగర్తి శివారులోని రైస్ మిల్లులను పరిశీలించి ధాన్యం అన్లోడింగ్ ను జాప్యం చేయకుండా వాహనాలను వెంటవెంటనే కేంద్రాలకు పంపాలని మిల్లు యాజమాన్లను ఆదేశించారు.. అనంతరం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను పరిశీలించారు. కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా పెండింగ్లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని విజిబుల్ పోలీసింగ్లో భాగంగా తరచూ గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి వాహనదారులకు హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగంపై, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్ధాలను మైనర్ డ్రైవింగ్ లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిఐ రవీందర్, ఎస్సై ప్రశాంత్ రెడ్డి ,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాలనీ సభ్యుల ఐక్యతతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం

- ప్రభుత్వంపై ఆధారపడకుండా అభివృద్ధి సాధించడం అభినందనీయం
- నిజామాబాద్కు రింగ్ రోడ్డు అవసరం
- అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ అర్బన్, మే 14 (జనంసాక్షి):** ప్రభుత్వంపై ఆధారపడకుండా కాలనీవాసులు ఐక్యతతో కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడం అభినందనీయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఓల్డ్ ఎన్జీవోస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలోని అన్ని డివిజన్లలోకెల్లా అత్యధికంగా వ్యాపారులు, మేధావులు, విద్యావంతులు ఎన్జీవోస్ కాలనీలో ఉన్నారని అన్నారు. అందరి కృషితోనే అద్భుతమైన నిర్మాణం జరిగిందని ప్రశంసించారు.
ప్రభుత్వ సహకారం కూడా ఉండాలని, తన ఎమ్మెల్యే ఫండ్ వచ్చిన తర్వాత తన వంతు సహకారం అందిస్తానని ధన్పాల్ తెలిపారు. తన ట్రస్టు ద్వారా సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే పాత పనులపై అనేకసార్లు మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లానని, త్వరలో సీఎంను కలిసి నగరాభివృద్ధి కోసం లేఖ అందించనున్నట్లు చెప్పారు. ఎలక్షన్ల ముందు రాజకీయం, తర్వాత అందరినీ కలుపుకొని అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారంతో కేంద్ర నిధులు పుష్కలంగా అందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో మూడు జిల్లాలకు రింగ్ రోడ్డు కేటాయించారని, కానీ నిజామాబాద్కు కేటాయించకపోవడం దురదృష్టకరమని వాపోయారు. రాష్ట్రంలో వరంగల్ తర్వాత అతిపెద్ద నగరం నిజామాబాద్ అయినా మంజూరు చేయలేదన్నారు. అలాగే రాష్ట్రంలో ఒక్క రూపాయి కూడా స్పెషల్ ఫండ్ మంజూరు కాని నియోజకవర్గం నిజామా బాద్ ఒక్కటేనని, పక్కనే ఉన్న రూరల్కు అందజేస్తున్నారని, ఇందురుపై వివక్ష చూపుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, నూడా చైర్మన్ కేశ వేణు, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, కార్పొరేటర్లు జ్యోతి, మురళి, నాగోల్ల లక్ష్మీనారాయణ, పరమేశ్వర్, మఠం పవన్, ప్రవీణ్ గౌడ్, అసోసియేషన్ అధ్యక్షుడు పోతనకర్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వాసు, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## తూకం అవకతవకలపై రైతుల రాస్తారోకో

**బెజ్జంకి, మే 14, (జనంసాక్షి):** మండలం లోని రేగులపల్లి గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకేపీ)లో తూకం విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ రైతులు గురు వారం రాస్తారోకో నిర్వహించారు.రైతు కుమ్మరి శ్రావణ్ తన వరి ధాన్యాన్ని తూకం వేయిస్తున్న సమయంలో బస్తాల్లో అధిక బరువు నమోదు చేస్తున్నారని అనుమానం వచ్చి రైతు తిరిగి తూకం వేయించగా ఒక్కో బస్తా 46 నుంచి 47 కిలోల వరకు వచ్చినట్లు గుర్తించారు.నిబంధనల ప్రకారం ఒక్కో బస్తాకు 41 కిలోలు మాత్రమే తూకం వేయాలి.అధికంగా తూకం వేస్తున్నారని రైతు ఆవేదన చెందగా విషయం ఇతర రైతులకు తెలియడంతో పెద్ద సంఖ్యలో రైతులు అక్కడికి చేరుకుని కొనుగోలు కేంద్రం ఎదుట రాజీరావుదరిపై బైఠాయించి రైతులకు న్యాయం చేయాలని నిరసనగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నేడు రైతు అప్రమత్తతతో ఈ అవకతవక బయటపడిందని, ఇంతకుముందు కూడా రైతులు ఇదే విధంగా నష్టపోయి ఉండవచ్చని ఆరోపించారు. తూకం పేరుతో రైతాంగాన్ని నష్టపరిచారని రైతులు మండిపడ్డారు. సమాచా రం అందుకున్న ఎస్సై తోట తిరుపతి ఘటన స్థలానికి చేరుకుని రైతులను నచ్చజెప్పి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు. అనంతరం సంబంధిత అధికారులు ఏపీఎం పరుశరాములు సమక్షంలో మళ్లీ తూకం వేయించగా బస్తాల్లో 41 కిలోలకు మించి బరువు ఉన్నట్లు రైతుల ఆరోపణలు నిజమని తేలింది. ఏపీఎం పరశురాములు కొనుగోలు కేంద్ర నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని, వారిని తొలగిస్తామని తెలిపారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఏపిఎం పరశురాములు, ఎస్సై రైతులకు హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో 100 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.

### జిల్లా డిగ్రీ బాలికల హాస్టల్ భవన నిర్మాణం

# పనుల్లో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిది మే 14 (జనంసాక్షి) :** వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారంలో జిల్లా డిగ్రీ బాలికల హాస్టల్ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.అగ్రహారం డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా డిగ్రీ బాలికల హాస్టల్ భవన నిర్మాణ పనులు కొనసాగుతుండగా, గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఆర్టీసీ డిపో సమీపంలో నిర్మిస్తున్న మినీ స్టేడియం పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులు, గ్రౌండ్, వివిధ ఆటల కోసం నిర్మించిన గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.
వేములవాడ అర్బన్ మండలంలోని చంద్రగిరిలో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కుప్పలు పరిశీలించి ధాన్యం తూకం, తరలింపు తదితర విషయాలపై ఆరా తీశారు.ధాన్యం తరలింపునకు లారీలు సమకూర్చాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆమె వెంట వేములవాడ ఆర్డీఓ కేఎస్ బీ కుమారి, టీజీఈ డబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ,జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చి బాబు,మేనేజర్ నరసింహ, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ జయంత్ కుమార్ పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదులో అఖిలపక్ష పార్టీలు భాగస్వాములు కావాలి

**ఆర్డీఓ కె.ఎస్ బి.కుమారి**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే14 (జనంసాక్షి) :** ఓటర్ల నమోదులో అఖిలపక్ష నాయకులు అన్ని పార్టీలు భాగస్వాములు కావాలని ఆర్డీఓ కె.ఎస్ బి.కుమారి అన్నారు. గురువారం ఆర్డీఓ కార్యాలయంలో అఖిలపక్ష నేతలతో సమావేశాన్ని నిర్వహించి నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ల నమోదు కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల వారు భాగస్వాములు కావాలని,అన్ని రాజకీయ పార్టీల పక్షాన నియోజకవర్గంలో నున్న అన్ని బూతులకు ఒక్కరి చొప్పున ఎజెంటును నియమించుకో వాల న్నారు. ప్రభుత్వ పరంగా కూడా ప్రతి బూతుకు ఒకరు చొప్పున బూతు లెవల్ అధికారు లను నియమించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పరంగా బూతుల వారిగా నియమించిన బిఎల్ఓ లు, వివిధ రాజకీయ పార్టీల పక్షాన నియమించిన బిఎల్ఎల సమన్వయంతో,కొత్త ఓటర్ల నమోదు,ఓటర్ల మార్పులు చేర్పులు బొగస్ ఓటర్లను, చనిపోయిన వారిని ఓటర్ లిస్టు నుండి తొలగించుటకు,డబల్ ఓటర్లు లేకుండా,ఓటర్ల పేర్లు వారి అడ్రస్లు తప్పుగా పడకుండా చూడాలని ఆర్డీవో బిఎల్ఓ లను బిఎల్ఎలను కోరారు.ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీల నేతలు వి.నిత్యానందరావు,పొలాస నరేందర్,పిన్నింటి హన్మాండ్లు,చింతలకోటి రామస్వామి గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ సురేష్, డీఏఓ స్వరూప పాల్గొన్నారు.

## వ్యవసాయంతోపాటు చేపల పెంపకంపై దృష్టి సారిస్తే అధిక ఆదాయం

- చేపల పెంపకంలో వలయాకార జలసాగు విధానంపై ఎల్ఈడీపీ శిక్షణ
- శిక్షణ కార్యక్రమంలో నాబార్డ్ ఏజీఎం ఎస్ జయప్రకాష్ వెల్లడి




**చిగురుమామిడి మే14 (జనంసాక్షి):** సర్క్యూలేటరీ ఆక్వా కల్చర్ సిస్టం ద్వారా స్వశక్తి మహిళలు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన చేపల పెంపకంపై దృష్టి సారించి అధిక ఆదాయాన్ని పొందవచ్చని నాబార్డ్ ఏజీఎం ఎస్ జయప్రకాష్ తెలిపారు.కరీంనగర్ జిల్లాలోని చిగురుమామిడి మండలం సుందరగిరిలో నాబార్డ్ వారి సౌజన్యంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొర్రమీను చేపల పెంపకంలో వలయాకార జలసాగు విధానంపై ఎల్ఈడీపీ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి నాబార్డ్ ఏజీఎం ఎస్. జయప్రకాశ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎల్ఈడీపీ కార్యక్రమం ద్వారా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకొని ఆర్థికంగా ఎదగవచ్చని పేర్కొన్నారు.అనంతరం 10రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఫ్రెష్ వాటర్లో చేపల పెంపకం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ,మార్కెటింగ్, చేపల దాణా తయారీ,చేపలకు వచ్చే వ్యాధులు,వాటి నివారణ చర్యలపై పీసీ ఫార్మర్ నుండి విచ్చేసిన శ్రీ సాయి కృష్ణ మహిళలకు వివరించారు.తక్కువ భూమిలోనే, ఒక గుంట స్థలంలో చేపల పెంపకం ద్వారా ఆరు నెలల వ్యవధిలో రూ.2లక్షల వరకు ఆదాయం పొందవచ్చునని తెలిపారు.అలాగే 5వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంక్ ద్వారా ఆరు నెలల కాలానికి రూ.30 వేల నుండి రూ.40 వేల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు.సుందరగిరి,బొల్లంపల్లి గ్రామాలకు చెందిన మొత్తం 120మంది మహిళలకు ఈ శిక్షణ అందించబడుతుందన్నారు.శిక్షణ అనంతరం క్షేత్ర పర్యటన కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్ మాట్లాడుతూ కొర్రమీను చేపల పెంపకం ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని అన్నారు.మహిళలు ఉత్పత్తి చేసే కొర్రమీను చేపలను పెద్దమ్మతల్లి ఫిషరీస్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా మార్కెటింగ్ చేయడంతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారు చేసి బ్రాండింగ్ మార్కెటింగ్ చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కోఆర్డినేటర్ రాజు పెసరి,మండల సమాఖ్య అధ్యక్షురాలు గందే రజిత, వివోఏలు,స్వశక్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్లో ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీపై సమగ్ర విచారణ జరపాలి

**జిల్లా కలెక్టర్కు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం లేఖ**

**కరీంనగర్ బ్యూరో, మే 14 (జనంసాక్షి) :** కరీంనగర్ పట్టణంలో ఎటువంటి అనుభవం లేకుండా విచ్చలవిడిగా పుట్టుకొ స్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల పై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, డాక్టర్ మేడిపల్లి సత్యం గురు వారం జిల్లా కలెక్టర్ కి లేఖ రాశారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, కరీంనగర్లో చాలా ప్రైవే ట్ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు అత్యంత దయనీయంగా ఉన్నాయని, ధనవంతులు పూర్తిగా వ్యాపార ధోరణితో కుమ్మక్కై ఆసుపత్రులు పెడుతున్నారని, అర్హత లేని డాక్టర్లు, సిబ్బందిని తక్కువ జీతాలకు పెట్టుకుని వారితో శస్త్రచికిత్సలు చేయిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లిఫ్టులు, వీల్చైర్లు, బెడ్లు వంటి అత్యవసర సౌకర్యాలు లేవు, వీటిపై పర్యవేక్షణ అవసరం, సరైన పారిశుద్ధ్యం లేక రోగులు నరకం చూస్తున్నారని, చిన్న జ్వరం వచ్చి చికిత్స కోసం డాక్టర్ ను సంప్రదిస్తే అనవసర పరీక్షలు రాసి లక్షల్లో బిల్లులు దోచు కుంటున్నారని, ఇది ప్రజారోగ్యంతో వ్యాపారం చేయడమే అని ఆరోపించారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వెంటనే జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల పై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని లేఖలో కోరినట్లు తెలిపారు. రేవంత్రెడ్డి ప్రజా ప్రభు త్వంలో పేదలకు నాణ్యమైన వైద్యం అందించ డమే లక్ష్యం అని కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడీని సహించేది లేదని, ప్రజల ప్రాణాల తో ఆటలాడే ఆసుపత్రులపై ఉక్కుపాదం మోపా ల్సిందే అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పష్టం చేశారు.


## ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని వృద్ధురాలు మృతి

**ఉమ్మడి మేడిపల్లి (జనంసాక్షి):** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమారం మండలం దేశాయిపేట గ్రామంలో ఎగుర్ల లక్ష్మీదేవి (82), వృద్ధురాలు, తేదీ 12.05. 2026 రోజున ఉదయం టీ చేసుకోవడానికి అని గ్యాస్ స్టవ్ ఆన్ చేసిన క్రమంలో ప్రమాదవ శాత్తు చీర కొంగుకి మంటలు అంటుకొని తీవ్రంగా గాయపడిన సందర్భంలో చికిత్స పొందుతూ మరణించింది. మృతురాలి చిన్న కొడుకు మల్లయ్య ఇచ్చిన దరఖాస్తు పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

### పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి

# సంపూర్ణ సహకారం అందించాలి

- కలెక్టర్ను కలిసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 2025-26 స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులు మంజూరు చేయాలి



**సంగారెడ్డి, మే 14 (జనంసాక్షి):** పటాన్చెరు నియోజకవర్గం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం సాయంత్రం సంగారెడ్డి లోని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించిన స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా చేపట్టబోయే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వడకపల్లి కోట అభివృద్ధి కోసం హెచ్ఎండీఏ అధికారులతో చర్చించడం జరిగిందని, రెవెన్యూ శాఖ తరపున ఎన్ఓసీ జారీ చేయాలని కోరారు. హెచ్ఎండీఏ నిధులతో కోటను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్ ప్రతీక్ జైన్, ప్రజోపయోగ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఈ సమావేశం ఫలితంగా అభివృద్ధి పనులు వేగం పుంజుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలి

- వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- రైతులకు ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు చేయాలి
- లారీలు, హమాలీలు సిద్ధంగా ఉంచి ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి




**కామారెడ్డి ప్రతినిధి, మే 14 (జనంసాక్షి):** రాజంపేట మండలంలోని రాజంపేట, అరగొండ, ఎల్లారెడ్డిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, లిఫ్టింగ్ తదితర పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు అవసరమైన లారీలు, హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కాంటా వేసి మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలన్నారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాల పరిశీలనలో పారదర్శకత పాటించాలని సూచించారు. అరగొండ పీఏసీఎస్ పరిధిలోని అరగొండ గ్రామంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న సేకరణ కేంద్రాన్ని కూడా సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. మిగిలి ఉన్న మొక్కజొన్నను వెంటనే సేకరించేలా తగిన సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని కేటాయించిన గోదాములకు తరలించేందు కు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచాలని మార్క్ఫెడ్ ఎండీని ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని వరి, మొక్కజొన్న నిల్వలో ఎటువంటి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డీసీవో, డీసీఎస్డబ్ల్యూ, డీఎంఓ, ఎంఎస్డబ్ల్యూ, తహసీల్దార్, ఎంపీవో, ఎంఈవోలు, సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్లు, పీఏసీఎస్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా లయన్స్ విజన్ కేర్ సెంటర్ ప్రారంభం



**సూర్యాపేట (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో పాత హీరో హోండా షోరూం సమీపంలో శ్రీ వెంకటలక్ష్మి హీరో షోరూం ఎండీ రాచర్ల కమలాకర్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట, లయన్స్ కంటి ఆసుపత్రి సూర్యాపేట వారి సౌజన్యంతో రాచర్ల లక్ష్మి కాంతారావు మెమోరియల్ నిర్వహణలో నూతన విజన్ కేర్ సెంటర్ ను బుధవారం రాత్రి ఘనంగా ప్రారంభించారు.విజన్ కేర్ సెంటర్ లో అన్ని రకాల కంటి పరీక్షలు,కంటి అద్దాలు పరీక్షలు తక్కువ ఖర్చుతో సేవలు లభిస్తాయని లయన్ రాచర్ల కమలాకర్ తెలిపారు.విజన్ కేర్ సెంటర్ నందు పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల తరహా వైద్య సేవలు తక్కువ ఖర్చుతో లభిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రేపాల మదన్ మోహన్ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో లయన్స్ క్లబ్ వారి విజ్ఞప్తి మేరకు రాచర్ల కమలాకర్ ఆధ్వర్యంలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో అత్యాధునిక ఐ టెస్టింగ్ మెషిన్ ను ఏర్పాటు చేశారని అన్నారు.ఈ సెంటర్ పేద ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాచర్ల లక్ష్మి కమలాకర్ దంపతులు, గవర్నర్ ఎలెక్ట్ కెవి ప్రసాద్, వైస్ గవర్నర్ కోడె సతీష్ కుమార్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గుడిపూడి వెంకటేశ్వర రావు,మాజీ ఎమ్మెల్యే, లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్, దోసపాటి గోపాల్, సెక్రటరీ ఉప్పల రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి మీలా మహదేవ్, పెద్దిరెడ్డి గణేష్, బండారు రాజా, కక్కిరేణి చంద్రశేఖర్, మిర్యాల సుధాకర్, రాచర్ల వెంకటేశ్వరరావు, రాచకొండ శ్రీనివాస్,సవరాల సత్యనారాయణ, పోలెబోయిన నర్సయ్య యాదవ్, చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మిప్రసాద్, గుండా లక్ష్మయ్య, యామా రామ్మూర్తి, హరి, భోనగిరి భాస్కర్, ఐ హాస్పిటల్ మేనేజర్ మల్లికార్జున్, డాక్టర్ హితేష్, విజన్ టెక్నీషియన్ బంగారు స్వాతి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాచర్ల లక్ష్మి కమలాకర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్, వైస్ గవర్నర్ ఇతర సభ్యుల సమక్షంలో రాచర్ల లక్ష్మి కమలాకర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టుల పరీక్షా ఫలితాలు విడుదల

**హైదరాబాద్ (జనంసాక్షి) :** మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టుల పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తం 1,931 పోస్టుల భర్తీకి ప్రొవిజనల్ జాబితాను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. ఈ పోస్టులకు 24,268 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 20,600 మంది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్‌కు హాజరయ్యారు. హైకోర్టు ఆదేశాల మేరకు కాంట్రాక్ట్/ అవుట్‌సోర్సింగ్ సర్వీస్ వెయిటేజ్‌ను 30 మార్కుల నుంచి 20 మార్కులకు పరిమితం చేశారు. అభ్యర్థుల జదీ మార్కులు, కాంట్రాక్ట్/ ఔట్‌సోర్సింగ్ సేవలకు సంబంధించిన వెయిటేజ్ మార్కులతో కూడిన ప్రొవిజనల్ జాబితాను విడుదల చేశారు. అభ్యర్థులు తమ వివరాలను పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే మే 18 నుంచి మే 22 సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. అభ్యంతరాలు ఒక్కసారి మాత్రమే నమోదు చేసే అవకాశం ఉండటంతో అభ్యర్థులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైన అన్ని పత్రాలను ఒకే పీడీఎఫ్‌గా చేసి అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. మొత్తం పోస్టుల్లో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగంలో 1,666 పోస్టులు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో 265 పోస్టులు ఉన్నాయి. ఈ నియామకాలు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల తుది తీర్పులకు లోబడి ఉంటాయని రిక్రూట్‌మెంట్ బోర్డు స్పష్టం చేసింది.

# బీసీ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

- అత్యదిక మార్కులు సాదించిన వారికి ప్రతిభా పురస్కారాలు అందజేసిన మంత్రులు



**హైదరాబాద్, మే14 (జనంసాక్షి) :** బంజారాహిల్స్ కొమురంభీం భవన్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ గురుకులాలు సంక్షేమ హాస్టళ్లలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరిలు వీటిని అందించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు , బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ బి. వెంకటేశ్వర్లు, రాజ్య సభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి , ఎంజేపి సెక్రటరీ సైదులు, బీసీ కమిషన్ సభ్యులు,బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి మాట్లాడుతూ.. విద్య వినయాన్ని ఇస్తుంది, వినయం వ్యక్తిని గొప్పవాడిని చేస్తుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. విద్య ప్రపంచాన్ని మార్చడమే కాకుండా, బానిసత్వం నుంచి బయటకు తీసుకు వస్తుందని నెల్సన్ మండేలా, మహాత్మా జ్యోతిరావు పూలే లు చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణ రైజింగ్ లో ప్రతి విద్యార్థి భాగం కావాలి. విద్య ఎవరి సొత్తు కాదు, సరస్వతీ దేవికి రంగు, రూపు తేడా ఉండదు. విద్యపై మనం చూపే ఏకాగ్రతే మనల్ని ముందుకు నడిపిస్తుంది. గురుకులాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నాం కనుక 100శాతం ఉత్తీర్ణత సాధించాలి.అన్ని రంగాల్లో బీసీలు ముందుండాలి. 100 సంవత్సరాలుగా చేయని కులగణన ను ప్రజా ప్రభుత్వం చేసింది. విద్యలో ఒత్తిడి ఉండొద్దని 25 వేల మంది టీచర్లకు బదిలీలు, ప్రమోషన్లు ఇచ్చాం అవకాశాన్ని సృష్టించుకున్నవాళ్లే సమర్థులు అవుతారు. రాజకీయాలు అనగానే ఒక ధోరణి ని విడనాడాలి. భవిష్యత్ లో అసెంబ్లీ, పార్లమెంటుకు ఎన్నికై చట్టాలు చేయాలి. రాజకీయ నాయకులు చేసే చట్టాలు దేశ భవిష్యత్తును మారుస్తున్నాయి.

సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగం విప్లవాత్మకంగా మార్పులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు.ప్రజా ప్రభుత్వం విద్యార్థుల కోసం ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి శ్రీహరి వివరించారు.

# ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష షెడ్యూల్

- నేటినుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, మే14 (జనంసాక్షి) :** ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష (సీపీగెట్)కు ఈ నెల 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని 7 విశ్వవిద్యాలయాలతోపాటు జేఎన్‌టీయూహెచ్, కొత్తగూడెం ఎర్త్‌సైన్సెస్ వర్సిటీల్లో పీజీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించనున్న సీపీగెట్ షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, వర్సిటీల వైస్ ఛాన్సలర్లు(వీసీలు), కన్వీనర్ తదితరులు విడుదల చేశారు. తొలిసారి సీపీగెట్‌ను తమ వర్సిటీ నిర్వహిస్తోందని కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈసారి ఇంటర్ విద్యార్హతతో ప్రవేశాలు పొందే ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో సీట్ల భర్తీ సీపీగెట్ ద్వారా ఉండదని, వాటిని దోస్త్‌లో చేర్చినట్లు తెలిపారు. కన్వీనర్ ఆచార్య రాజేందర్ మాట్లాడుతూ మొత్తం 45 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఆలస్య రుసుం లేకుండా జూన్ 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.2 వేల ఆలస్య రుసుంతో 18 వరకు అవకాశం ఉంటుంది. జులై తొలివారంలో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. ఆగస్టు మొదటివారంలో తరగతుల ప్రారంభం. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఆచార్యుల పోస్టుల భర్తీకి మార్గదర్శకాలతో 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వం జీవో జారీచేసినా.. ఇంకా ఏ వర్సిటీ ఎన్ని ఖాళీలను భర్తీ చేసుకోవాలన్నది స్పష్టత ఇవ్వలేదని ప్రతాప్‌రెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తగినంత మంది ఆచార్యులు లేకపోవడం వల్ల పరిశోధన కొంత తగ్గిందన్నారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ నియామకాల్లో కొంత ఆలస్యమైన విషయం వాస్తవమేనని, ప్రభుత్వంతో సంప్రదిస్తున్నామని తెలిపారు.

# ధాన్యం సేకరణలో ఇన్ని ఇబ్బందులా?

- గతంలో లేని సమస్యలు ఇప్పుడే ఎందుకు?
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల



**పెద్దపల్లి, మే 14 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత పాలన వల్ల రాష్ట్రంలోని రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో గతంలో లేని ఇబ్బందులు ఇప్పుడే ఎందుకని ప్రశ్నించారు. పెగడపల్లి మండలం కీచులాటపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో లేని ఇబ్బందులు రేవంత్ పాలనలో ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ యకత్వంలో నీళు ,, 24 గంటల కరెంట్, పంట పెట్టుబడి, ఎరువులు సకాలంలో అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చాక అంతా ఆగిపోయిందని విమర్శిం చారు. ప్రభుత్వం సక్రమంగా, సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం పంట కళ్లాలోనే కుప్పల, తెప్పలుగా పోసి ఉంటున్నాయని, వర్షాల భయంతో రైతులు అరచేతుల్లో ప్రాణం పెట్టుకుని లారీల కోసం ఎదురుచూపు చూస్తున్నారని తెలిపారు. అంతేగాక బస్తాకు 3.2 కేజీ కటింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గ మంత్రి, కలెక్టర్, కాంగ్రెస్ నాయకులకు రైతుల పట్ల పట్టింపు లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాన్ని అవలంభిస్తున్నదని ఆరోపించారు. ఎన్నికల్లో రైతు డిక్లరేషన్ పేరుతో 36 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆయన గుర్తు చేశారు.




# చెన్నై ఎక్స్‌పెస్‌లో సాంకేతిక లోపం

- రెండున్నర గంటలపాటు నిలిపివేత

**నల్లగొండ, మే14 (జనంసాక్షి) :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో చెన్నై ఎక్స్‌ప్రెస్ రెండున్నర గంటలు పాటు నిలిచిపోయింది. ఇంజిన్‌లో విద్యుత్ సమస్య తలెత్తడంతో రైలు ఆగిపోయింది. మరమ్మతుల అనంతరం రైలు 9:50 గంటలకు బయలుదేరి వెళ్లింది. ట్రెయిన్ ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అసలే ఎండాకాలం కావడంతో ట్రైన్‌లో ఫ్యాన్లు, ఎసిలు పనిచేయకపోవడంతో నానాయాతన పడ్డారు.

# హయత్‌నగర్‌లో భారీ అగ్నిప్రమాదం

## ఎలక్ట్రిక్ షాపులో విద్యుద్ఘాతంతో మంటలు



**హైదరాబాద్, మే14 (జనంసాక్షి) :** హయత్ నగర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్ షాపులో మొదలైన మంటలు.. క్షణాల్లోనే పక్కనే ఉన్న పరుపుల షాపుకు విస్తరించి భీభత్సాన్ని సృష్టించాయి. ఎగిసిపడుతున్న మంటలు, దట్టమైన పొగతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ముందుగా జయశ్రీ ఎలక్ట్రానిక్ అండ్ హార్డ్‌వేర్ షాపులో మంటలు చెలరేగాయి. ఆ మంటలు పక్కనే ఉన్న పరుపుల తయారీ షాపుకు వ్యాపించడంతో ప్రమాద తీవ్రత రెట్టింపైంది. పరుపులు, ఇతర ప్లాస్టిక్ వస్తువులు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించి.. ఆ రెండు షాపులు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటల ధాటికి సమీపంలోని మరో రెండు షాపులు కూడా స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో షాపుల బయట నిలిపి ఉంచిన ఒక బైక్ కూడా పూర్తిగా కాలి బూడిదైపోయింది. సమాచారం అందుకున్న వెంటనే హయత్ నగర్ అగ్నిప్రమాద సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేసారు. అయితే, షాపు లోపల పరుపుల నిల్వలు ఉండటంతో.. మంటలు ఆరిపోయినట్టే కనిపిస్తూనే మళ్ళీ మళ్ళీ రాజుకున్నాయి. ఈఘటనలో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ప్రస్తుతం ఫైర్ సిబ్బంది నిరంతరాయంగా శ్రమిస్తూ మంటలు పూర్తిగా ఆరిపోయేలా చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మహారాష్ట్ర సీఎం వినూత్న ప్రయోగం

- రాయల్ ఎన్‌ఫీల్డ్‌పై విధాన సభకు పయనం
- ఇంధన పొదుపు మంత్రం పాటిస్తున్న ముఖ్యమంత్రి





**ముంబై, మే14 (జనంసాక్షి) :** పశ్చిమాసియా సంక్షోభంతో ప్రధాని నరేంద్ర మోదీ పొదుపు మంత్రం పాటిస్తున్న సంగతి తెలిసిందే. పెట్రోల్, గ్యాస్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని ఇటీవల భారతదేశ ప్రజలకు ప్రధాని పిలుపునిచ్చారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాలు మోదీ పిలుపును ఆహ్వానించాయి. ఈ మేరకు ముఖ్యమంత్రులు, మంత్రులు తమ కాన్వాయ్‌ల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఒక అడుగు ముందుకేసి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన కార్ల కాన్వాయ్‌కి బదులుగా ద్విచక్రవాహనాలను ఎంచుకున్నారు. గురువారం మహారాష్ట్ర శాసన మండలికి కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ద్విచక్రవాహనంపై బయలుదేరారు. తన అధికారిక నివాసం నుంచి రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై విధాన భవన్‌కు వెళ్లారు. సీఎంతో పాటు మంత్రి ఆశిష్ షెలార్, భద్రతా సిబ్బంది కూడా ద్విచక్రవాహనాలపై శాసన మండలికి చేరుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఎక్స్ వేదికగా ఫడ్నవీస్ పోస్టు చేశారు. 'ప్రధాని మోదీ పిలుపు మేరకు పొదుపు చర్యల్లో భాగంగా దేశం కోసం ఇది నా వంతు సహకారం. ప్రతి ఒక్కరూ దేశం కోసం తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా' అంటూ ఆయన పోస్టు చేశారు. కాగా, ప్రపంచ మార్కెట్‌లో ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వినియోగాన్ని తగ్గించాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా ఆయన తన కాన్వాయ్‌ని 15 నుంచి కేవలం రెండు కార్లకు తగ్గించారు. తాజా కాన్వాయ్‌లో రేంజ్ రోవర్, టయోటా ఫార్చ్యూనర్ మాత్రమే ఉన్నాయి. ప్రధాని పిలుపుతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రులు కూడా తమ కాన్వాయ్‌ల సంఖ్యను తగ్గించుకున్నారు. మరోవైపు ఢిల్లీ ప్రభుత్వం ఉద్యోగులపై ఆంక్షలు విధించింది. ప్రభుత్వ క్వార్టర్ల నుంచి కార్యాలయాలకు వెళ్లేందుకు మెట్రోస్టేషన్ల మీదుగా ప్రత్యేక షటిల్ బస్సులను వినియోగించాలని తెలిపింది. ప్రజలు కూడా కార్లలో కాకుండా బస్సులు, మెట్రోలో ప్రయాణించాలని విజ్ఞప్తి చేసింది.

# అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసీమల్లో వర్షాలు

## 16 నాటికి అండమాన్‌లోకి నైరుతి ప్రవేశం



**విశాఖపట్నం, మే14 (జనంసాక్షి) :** నైరుతి బంగాళాఖాతం- పశ్చిమ మధ్య బంగాళాఖాతం సమీపంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఇదే ప్రాంతంలో సముద్ర మట్టానికి 5.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల 48 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ, యానాంలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు, గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని తెలిపారు. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, ఈనెల 16 నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులను తాకే అవకాశముందన్నారు. నైరుతి రుతుపవనాలు ఈ నెల 16నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ నికోబార్ దీవుల ప్రాంతంలో ప్రవేశించే అవకాశం ఉన్నదని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారిందని పేర్కొన్నది. గురువారం నుంచి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఈనెల 22 వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపుతాడని హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో నిజామాబాద్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్పూర్‌లో 44.4, కామారెడ్డి జిల్లా బిచ్కుందలో 44.2, సిద్దిపేట జిల్లా కోహెడలో 43.9, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 43.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వివరించింది. వచ్చే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వడగాల్పులు ఎక్కువగా ఉంటా యని 11 గంటల తర్వాత బయటకు వెళ్లే సమయాల్లో తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని సూచించింది. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఈ వారంపాటు జాగ్రత్తగా ఉండాలని కోరింది.

# పొదుపు చర్యలకు దిగిన ఢిల్లీ ప్రభుత్వం

- వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రమ్ హోమ్
- వారానికి ఒకరోజు నో వెహికిల్ డే
- సిఎం రేఖాగుప్తా పలు నిర్ణయాలు ప్రకటన





**న్యూఢిల్లీ, మే14 (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ, ప్రజా రవాణా వినియోగంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కూడా కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన పొదుపు సూత్రాల పిలుపు మేరకు ఢిల్లీ ప్రభుత్వం పలు సంస్కరణాత్మక చర్యలను ప్రకటించింది. ముఖ్యమంత్రి రేఖాగుప్తా ఆధ్వర్యంలో తీసుకున్న ఈ నిర్ణయాలు ప్రభుత్వ ఖర్చులు తగ్గించడం, ఇంధన వినియోగ నియంత్రణ, ప్రజా రవాణా ప్రోత్సాహంపై కేంద్రీకృతమై ఉన్నాయి. ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, ఇంధన వినియోగాన్ని నియంత్రించడం లక్ష్యంగా ఢిల్లీ ప్రభుత్వం ఉద్యోగులకు వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రేపటి నుంచే అమల్లోకి వస్తుందని సీఎం రేఖా గుప్తా ఆదేశాలు జారీ చేశారు. ఈ విధానం వల్ల ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వాహనాల సంఖ్య తగ్గి, కాలుష్య నియంత్రణకు తోడ్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ ఖర్చులు తగ్గించడంలో భాగంగా సీఎం కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను నాలుగుకు పరిమితం చేశారు. ఇందులో రెండు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని నిర్ణయించారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది. పౌరుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందించే లక్ష్యంతో 'నా భారతదేశం ? నా కర్తవ్యం' పేరుతో ప్రత్యేక ఉద్యమాన్ని ఢిల్లీ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగనుంది.ఇంధన పొదుపు, ప్రజా రవాణా వినియోగం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వ ఉద్యోగులు, మంత్రులు, ఉన్నతాధికారులు ప్రతి సోమవారం తప్పనిసరిగా ఢిల్లీ మెట్రోలోనే ప్రయాణించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిని 'మండే మెట్రో' పేరుతో ప్రత్యేక కార్యక్రమంగా అమలు చేయనున్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజారవాణా వినియోగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, ట్రాఫిక్ రద్దీ తగ్గించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది. సామాన్య ప్రజలు కూడా వారంలో కనీసం ఒక రోజైనా 'నో వెహికిల్ డే' పాటించాలని ప్రభుత్వం సూచించింది. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, సైకిళ్లు, మెట్రో, బస్సులు వంటి పర్యావరణహిత రవాణా మార్గాలను వినియోగించాలని కోరింది. ప్రభుత్వ శాఖలు వచ్చే ఆరు నెలల వరకు పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు చేయొద్దని ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైతే ఇప్పటికే ఉన్న వాహనాలనే వినియోగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇది ప్రభుత్వ ఖర్చులను తగ్గించడమే కాకుండా, వనరుల సమర్థ వినియోగానికి దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌ను 10 శాతం పెంచుతూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ చర్య తీసుకున్నట్లు తెలిపింది. ప్రభుత్వ వ్యయ నియంత్రణలో భాగంగా వచ్చే ఏడాది వరకు అన్ని విదేశీ అధికారిక పర్యటనలను పూర్తిగా రద్దు చేశారు. అత్యవసర పరిస్థితులు మినహా విదేశీ ప్రయాణాలకు అనుమతి ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఢిల్లీ ఇప్పటికే వాయు కాలుష్య సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పర్యావరణ పరిరక్షణకు కీలకంగా మారే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వర్క్ ఫ్రం హోమ్, మెట్రో వినియోగం, నో వెహికిల్ డే వంటి చర్యలతో వాహనాల సంఖ్య తగ్గి కాలుష్యం నియంత్రణలోకి వచ్చే అవకాశముందని భావిస్తున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370